www.jagritiweekly.com
సంపుటి : 75 సంచిక : 2 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ కార్తిక శుద్ధ సప్తమి
31 అక్టోబర్-06 నవంబర్ 2022
వెల : ₹15/-






## మార్పు వైపే కశ్మీరం

## తెల్లజాతికి నల్లజాతి ప్రధాని

భారతీయులు స్వాతంత్ర్యానికీ, ఏలుబడికీ ఎప్పటికీ అర్హులు కారని ప్రకటించిన బ్రిటన్ పాలన భారత సంతతికి చెందిన రుషి సూనక్ చేతికి వచ్చింది.

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

Whish you a Happy Diwali

# POLITY PYRAMID

## In Brief





**Suryanarayana Reddy**
Concepted
Virat foundation
President

Union Govt. linked capital city for framing political policies and monitoring


State Govt.'s linked capital cities for framing Political Policies & Monitoring

Districts & Talukas / Mandals and Urban centers level Govt. systems having head quarters and executives for day to day services operations as per policies by the Governments

Villages & Habitations / Rural communities of Bharat as pyramid foundation & Elevation including life / food providing main role players for total pyramid as well as principals of representatives / policy frame members / MLA's & MP's.

- ✯ Organised & Well designed villages can become as a polity pyramid in a reformistic manner, each village will be as a key role player in polity pyramid of bharat for realisation of democracy in letter & spirit through bottom up method approach as a peoples movement. which is a call of 21st century for Re-establishment of "DHARMA" towards - "NEW ERA"
  "DHARMO DHARAYETE PRAJAH"- That which sustains the society is "DHARMA".
- ✯ Rural Community as stake holder of "polity - pyramid" of Bharath towards savoir-faire active & Innovative / Sanathana in letter & spirit, for realization of decentralized agro- industrial village community, ultimately become the backbone of Bharath. A dream of Pandit Deendayalji – Ideologist of "Integral - Humanism".
- ✯ Requested Government of India and all state governments forformulation of political policy - By Virat foundation (Reg no. 408 of 2021).
- ✯ A Federal Method of Social Platform on behalf of the people of Bharath for creation of a people's Movement to resolve the maladies accumlated for decades/Centuries.
- ✯ Rural community will become an organized and empowered community including social transformation / harmony.
- ✯ Realisation of Agro-Industrial villages & communities in letter & spirit, creating employment abundancy at rurban / modernized rural sector with all urban facilities. Hence discouraged exodus to urban centers from villages and lessening the burden as slums on governments.
- ✯ Availability of healthy food produce for one and all. Produced in an organised, scientific and transparent method with village / cluster wise branding and packed with labels without adulterations and exploitations under responsible scientific community supervision and control as corporate consultancy companies.
- ✯ Both of farmers and consumers will be enjoyed in a healthy atmosphere. Rural community as stake holder of "polity - pyramid" of Bharath towards savoir-faire / active & innovative / Sanathana in letter & spirit and as saviour of food production sector and democracy in real terms to emulate other states and the country as a whole - call of 21st century.

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.




**రండి..**
**జాతీయభావాల వేదిక**
**జాగృతి చందాదారులుగా**
**చేరుదాం.. చేర్పిద్దాం!**

**ఏప్రిల్ 1, 2023 తేదీ నుండి జాగృతి వార్షిక, 5 సంవత్సరాల చందా ధర పెరగనున్నది. ఆ లోగా చందా కట్టేవారికి పాత ధరలే వర్తిస్తాయి త్వరపడండి...**

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో పంపుటకు కిందనున్న క్యు.ఆర్. కోడ్‌లను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి.. లేదా లింక్ ద్వారా చందా చెల్లించండి!

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

**Jagriti Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

దేశాన్ని 'మళ్లీ ఏకం చేసేందుకు' భారత్ జోడో యాత్రలో చెమటోడుస్తున్నానని చెప్పుకుంటున్నారు రాహుల్ గాంధీ. నిజమే, ఇంతకు ముందు దేశ ప్రజానీకాన్ని వీలైనప్పుడల్లా విడదీసిన చరిత్ర తన పార్టీదీ, తన ముందు తరం నాయకులదీ అని రాహుల్‌కు అర్థమైనందుకు సంతోషించాలి. ఆ విధంగా జోడో అంటూ యాత్ర చేపట్టడానికి ఆయనకే అన్నివిధాలా అర్హత దఖలు పడింది. సొంత పార్టీ ముఖ్యమంత్రి బలపడితేనే సహించలేక అతడి మీద అసమ్మతి రెచ్చగొట్టిన ఘనత కాంగ్రెస్ అధిష్ఠానం సొంతం. భారత సమాజాన్నే కాదు, విభజన విషయంలో సొంత పార్టీని కూడా వదలని సంస్కృతి వారిది. ఇప్పుడూ అదే విద్య చెల్లుబాటు అవుతుందని రాహుల్ గట్టి నమ్మకంతో ఉండడంలో ఆశ్చర్యం లేదు. వాళ్లే విడగొడతారు. ఇదిగో, ఏకం చేసేవాళ్లం మేమే అంటారు.

కర్ణాటక నుంచి తెలంగాణలోకి యాత్ర ప్రవేశించగానే ఆయన చెప్పిన మాట అదే. భారత్ రెండు వర్గాలుగా చీలిపోయి ఉందట. ఒకరు బాగా డబ్బున్న వర్గం. నిరుద్యోగులు, కర్షకులు, మహిళలు, చిరువ్యాపారులు మొదలైన వారి భారతదేశం రెండో వర్గంలోకి వస్తుందట. ఇలాంటి ఊకదంపుడు విశ్లేషణలు గతంలో విన్నట్టు అనిపిస్తే అది ఎవరి తప్పూ కాదు. 'మతోన్మాద బీజేపీ'ని అధికారానికి దూరంగా ఉంచాలన్న వ్రతం పట్టని క్రితం, కాంగ్రెస్ చంకలోకి ఇంకా చేరని రోజులలో కమ్యూనిస్టులు ఇదే పాట అదేపనిగా పాడుతూ ఉండేవారు. యాత్రతో అలసి సొలసిన రాహుల్ విశ్రమించడానికి చాలా ఖరీదైన వాహనాలే అక్కడ మోహరించి ఉంచారన్న మాట తొలి అడుగులోనే వినిపించింది. కానీ ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 23న బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌లో పనిచేసే కార్మికుల బాగోగులను తెలుసుకుంటూ మంచు కొండల మధ్య రేకుల పైకప్పు ఉన్న చిన్న గదిలో నిద్రించారు. ఉత్తరాఖండ్ యాత్రలో భాగంగా డెహ్రాడూన్‌కు దగ్గరగా ఉన్న ఆ ప్రాంతానికి ప్రధాని వెళ్లారు. అది సముద్ర మట్టానికి 11,300 అడుగుల ఎత్తున ఉంది. కార్మికులకు వండి పెట్టే కిచిడీనే ఆయన తిన్నారు. ఇదంతా ఎందుకూ అంటే, భారతదేశం




***లోపలి పేజీలలో...***



ముఖపత్ర కథనం

**తెల్లజాతికి నల్లజాతి ప్రధాని**

6లో

జాతీయం

**నామమాత్రపు నాయకుడు!**



12లో



ధారావాహిక నవల

**ఆనందమఠం**

- బంకించంద్ర చటర్జీ

20లో

# జాగృతి

## సంపాదకీయం

# కొత్త 'ద్విజాతి' సిద్ధాంతం

రెండు వర్గాలైపోయిందని రాహుల్ సిద్ధాంతీకరించారు. కాబట్టి ఈ దేశాన్ని రెండు రకాల ప్రభుత్వాలు ఏలాయి. ఒకటి పచ్చి అవినీతి ప్రభుత్వాలు. రెండు అవినీతి దరిచేరని ప్రభుత్వాలు. నోట వెండి చెమ్చాతో పుట్టిన వారి ఏలుబడి. బడిపంతులు కుమారుడు, చాయ్‌వాలా ఇంటి నుంచి వచ్చిన సగటు భారతీయుడి ఏలుబడి. సంతుష్టీకరణ మంత్రంతో అధికారం కబళించే వర్గం ఒకటి. సర్వమత సమభావనతో ఏలాలనుకుంటున్నవారు ఇంకొక వర్గం. పార్టీయే అమ్మ, అమ్మే పార్టీ అనుకునే నాయకుడు ఒకవైపు, దేశమాతే అన్నీ అని చెప్పే నాయకుడు ఇంకొక వైపు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా 'వర్గ' విభజన కనిపిస్తుంది. లేదంటే ద్విజాతి సిద్ధాంతం అనొచ్చు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరమే జీపుల కొనుగోలు అక్రమాలకు పాల్పడిన పార్టీకి వారసుడు రాహుల్. ఆ పార్టీ అధికారంలో ఉండగా జరిగిన ఆర్థిక అవకతవకల జాబితా ఇవ్వాలంటే వేల పేజీల గ్రంథం కూడా చాలదు. ఇది ఢిల్లీ వరకే. మళ్లీ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల అవినీతి గురించి పరిచయం చేయాలంటే ఇంకో అన్ని పేజీలు కావలిసిందే. ఏదీ తక్కువ కాదు, అన్నీ కోట్ల రూపాయల దిగమింగుడు వ్యవహారాలే. ఈ సొమ్మంతా ఎక్కడ ఉంది? నేషనల్ హెరాల్డ్ కేసులో పోగేసిన కోట్లన్నీ దిగమింగినా ఇంకా తను పేదలకు ప్రతినిధిని అని రాహుల్ గాంధీ చెప్పుకోవడం చూస్తే ఒకటే అనిపిస్తుంది. ఆయన గొప్ప గుండె ధైర్యం కలిగినవాడు. లేదా ప్రజలంతా వెర్రివాళ్లన్న కచ్చితమైన నమ్మకంతో ఉన్నవాడు. అలాగే నాలుగున్నర దశాబ్దాలు ఈ దేశాన్ని ఏలింది కాబట్టి నిబంధనలు ఏవీ ఆ పార్టీ దరిదాపులకు రావడానికి లేదన్న గట్టి నమ్మకం కూడా ఉంది. కాబట్టే విదేశీ విరాళాల కోసం తీసుకోవలసిన అనుమతులేవీ తీసుకోకపోయినా రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌కు ఆ హక్కును తొలగించినందుకు మండిపడుతోంది పార్టీ. పైగా దేశంలో రూపాయి విలువ పడిపోతున్న సంగతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తమ ఫౌండేషన్‌కు అనుమతులు నిరాకరించారని కూడా ఒక వితండవాదాన్ని రుద్దే ప్రయత్నం జరుగుతోంది. రాజీవ్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ స్వచ్ఛంద సంస్థ గాంధీ కుటుంబీకులదే. కాబట్టి నిబంధనలు ఎందుకు?

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను ఎందుకు ప్రారంభించారో తెలుసు కదా! కానీ ఆయన కలుస్తున్నవాళ్లు, లేదా ఆయనను వచ్చి కలుసుకుంటున్నవాళ్లు ఎవరు? హిందూ దేవుళ్ల కంటే మా దేవుడు సర్వోన్నతుడు అని విద్వేషం తప్ప మరేమీ ఎరుగని పాస్టర్‌నీ, పాకిస్తాన్ జిందాబాద్ అని అరిచిన అమ్మాయినీ తన వెంట నాలుగడుగులు వేయించారాయన. ఇక నిధుల వసూళ్లలో కాంగ్రెస్ కార్యకర్తల లాఘవం తెలియనిదెవరికి? కేరళలో ఒక కూరగాయల దుకాణదారు రెండు వేల రూపాయలు ఇవ్వనందుకు అతడికి దేహశుద్ధి చేశారు. యాత్రలో రాహుల్ ఇంకేం చెబుతున్నారు? రైతుల కష్టాల గురించా? లేదు. విద్యార్థుల సమస్యల గురించా? కాదు. ఇవేమీ కాదు. నోరు విప్పితే చాలు, ఆర్ఎస్ఎస్, బీజేపీల మీద విషం కక్కడమే పని. నిన్నటి దాకా ఈ పని చేయడానికి పీఎఫ్ఐ సాయపడేది. ఇప్పుడు చేయూత లేదు. అందుకే వారి నినాదాన్ని కూడా రాహుల్ తన నినాదంగా తీసుకున్నారు. రాహుల్ నిజంగా భారత్‌ను 'మళ్లీ' ఏకం చేసే పనికి పూనుకోవడం అంటే, తన పూర్వీకులు చేసిన తిక్క చర్యలను సరిదిద్దడమే. ఆ పని మనస్ఫూర్తిగా చేస్తే మంచిదే. ఇదే సందర్భంలో మరొక మాట. నా యాత్రను ఎవ్వరూ ఆపలేరు అని కూడా ఢంకా బజాయించారాయన. యాత్రను అడ్డుకోవడానికి ఎవరు ప్రయత్నిస్తున్నారో, అంత పనిలేని వాళ్లు ఎవరో చెబితే బావుంటుంది. ★





38లో

కథ (తృతీయ బహుమతి)

**పిలుపు**

– గోవిందరాజు చక్రధర్





| | | |
|---|---|---|
| విశిష్ట ద్వాదశి 'క్షీరాబ్ధి' (ప్రత్యేక వ్యాసం) | – | 15 |
| అనుచిత వైఖరితో ప్రజాస్వామ్య హననం (ఆంధ్రప్రదేశ్) | – | 16 |
| శాంతి మంత్రానికే నోబెల్ ఓటు (పురస్కారం) | – | 23 |
| 'విముక్తి'లో గేయాలూ ఆయుధాలే (స్వాతంత్ర్య అమృతోత్సవాలు) | – | 30 |
| పులుల సంరక్షణ కేంద్రంలో భారీ వరాహ ప్రతిమ (శివోహం) | – | 32 |
| విరాట్ విజయం! (క్రీడ) | – | 43 |
| బాలజాగృతి | – | 46 |
| కళాకారుల జీవితాల్లో వెలుగు నింపిన 'కాంతార' (సినిమా) | – | 50 |

# తెల్లజాతికి నల్లజాతి ప్రధాని



ఒకప్పుడు ప్రపంచ రాజకీయాలనూ, భూగోళాన్నీ తన చిటికెన వేలు మీద తిప్పిన దేశం ఇంగ్లండ్. దేశం చాలా చిన్నది. కానీ ప్రపంచ చరిత్రలో పెద్ద స్థానం సంపాదించింది. సముద్ర మహారాజ్ఞి పేరుతో ప్రపంచాన్ని ఏలిన దేశం ఇంగ్లండ్. ఇంగ్లండ్ పార్లమెంట్‌కు 'మదర్ పార్లమెంట్' అన్న బిరుదు ఉంది. భారతదేశాన్ని రెండు శతాబ్దాలు పాలించిన దేశం ఇంగ్లండ్. కానీ చారిత్రక వైచిత్రి ఎంత అనూహ్యంగా ఉంటుందో ఇప్పుడు రుజువైంది. రెండో ప్రపంచయుద్ధం తరువాత ఆ దేశ ప్రధాని పదవి చేపట్టినవారు విన్‌స్టన్ చర్చిల్. భారతీయులు స్వాతంత్ర్యం పొందడానికి అర్హులు కారని 1945 నాటికి కూడా విన్‌స్టన్ చర్చిల్‌కు ఉన్న ప్రగాఢ అభిప్రాయం. చర్చిల్ ఇంత అవమానకరమైన వ్యాఖ్య చేయడం వెనుక ఉన్నది కేవలం జాతి వివక్ష. భారతీయులు స్వాతంత్ర్యానికీ, పాలనకీ ఎప్పటికీ అర్హులు కారని ప్రకటించిన బ్రిటన్ పాలన భారత సంతతికి చెందిన రుషి సూనక్ చేతికి వచ్చింది. రుషి బ్రిటన్ ప్రధానమంత్రి పదవికి ఎంపికయ్యారు. ఇది చారిత్రక వైచిత్రి కాదనడం ఎలా? ఈ పరిణామం చరిత్ర గమనాన్ని మాత్రమే కాకుండా, మానవాళి చింతనను కూడా మలుపు తిప్పగలుగుతుంది. తమ మీద తమకున్న ఆత్మ న్యూనతాభావం నుంచి భారతీయులను ఈ పరిణామం కొంచెమైనా బయటపడవేస్తుంది. ప్రపంచం మీద, శ్వేతజాతిలోను నల్లజాతీయుల మీద ఉన్న అభిప్రాయం మారే ప్రక్రియకు ఇది శ్రీకారం చుడుతుంది కూడా.

డాక్టర్ పార్థసారథి చిరువోలు / జాగృతి డెస్క్

1930 దశకంలో రుషి సూనక్ పూర్వికులు అఖండ భారత్‌లోని ఉమ్మడి పంజాబ్ నుంచి వలస వెళ్లారు. నాలుగు పదులు నిండిన రుషి ఇప్పుడు ఇంగ్లండ్, భారత్, అమెరికాలలో వ్యాపార వ్యవస్థలు నడుపుతున్నారు. రుషి 2014లోనే ఇంగ్లండ్ రాజకీయాలలో ప్రవేశించారు. ఆయన కన్జర్వేటివ్ పార్టీకి చెందినవారు. చిత్రంగా, విన్‌స్టన్ చర్చిల్ కూడా ఆ పార్టీ నాయకుడే. ఆర్థిక వ్యవహారాల నిపుణునిగా రుషి చూపించిన ప్రతిభ ఆయనను ఇంగ్లండ్ ప్రధాని పదవి వరకు తీసుకు వెళ్లింది. ఆయన వయసు 42 సంవత్సరాలు. ఆ పదవిని అధిరోహించిన వారిలో పిన్నవయస్కుడు కూడా. కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థిగా రిచ్‌మండ్, యార్క్‌షైర్ నుంచి పార్లమెంటుకు ఎన్నికైనప్పుడు రుషి భగవద్గీత సాక్షిగా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. బ్రిటిష్ పార్లమెంటులో గీత మీద ప్రమాణం చేసిన తొలి సభ్యుడు రుషి. ఆయనకు గీత అంటే అపారమైన గౌరవం. తన విలాసవంత జీవితం గురించి విమర్శలు వెల్లువెత్తినప్పుడు ఆ గడ్డు స్థితి నుంచి బయటపడడానికి గీతాసారంతోనే తనకు సాధ్య మైందని, ఎన్నో పరిష్కారాలు గీత నుంచే లభించాయని ఆయన చెప్పుకున్నారు. ఆయన బ్రిటన్ 57వ ప్రధాని. ఆ పదవిని అధిరోహించిన తొలి శ్వేతేతర జాతీయుడు. నేటి అగ్రదేశం అమెరికాకు భారతీయ మూలాలు ఉన్న కమలా హ్యారిస్, రెండో ప్రపంచ యుద్ధం వరకు ప్రపంచ ఆధిపత్యం నెరపిన బ్రిటన్‌లో తాజాగా భారతీయ సంతతి రుషి అత్యున్నత పదవులకు ఎంపిక కావడం చరిత్రాత్మకమే. ఇంగ్లండ్ ప్రధాని కార్యాలయం టెన్త్ డౌనింగ్ స్ట్రీట్ ఇక ‘రుషి’పీఠం కానున్నది.

### వెనకడుగు వేయలేదు

నలభయ్ ఐదు రోజులకే పదవి నుంచి వైదొలగిన లిజ్ ట్రస్ మీద రుషి పోటీ చేశారు. ఆయన గెలుపు తథ్యమని అనుకుంటూ ఉండగానే హఠాత్తుగా రాజకీయాలు మలుపు తిరిగాయి. కానీ అంతే అనూహ్యంగా ట్రస్ రాజీనామా చేసి, మళ్లీ ప్రధాని పదవికి ఎన్నిక తెచ్చారు. ఈసారి బ్రిటన్ ప్రధానమంత్రి పదవికి జరిగే పోటీలో తాను ఉన్నానని రుషి సూనక్ కేవలం అక్టోబర్ 23వ తేదీనే ప్రకటించారు. ట్రస్ రాజీనామా తరువాత తాను మళ్లీ ప్రధాని పదవికి జరిగిన ఎన్నికలో పోటీ పడుతు న్నట్టు మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ ప్రకటించారు. ఆయనతో పాటు మాజీ రక్షణమంత్రి పెన్నీ మోర్డాంట్ కూడా బరిలో ఉన్నట్టు ప్రకటించారు. అయితే మొదట బోరిస్ జాన్సన్ పోటీ నుంచి తప్పుకున్నారు. మోర్డాంట్ ఎంపీల మద్దతు కూడగట్టలేక అక్టోబర్ 24న పోటీ నుంచి తప్పుకున్నారు. అక్టోబర్ 22 నాటికి మోర్డాంట్‌కు మద్దతుగా ఉన్న ఎంపీల సంఖ్య 23 అని బీబీసీ వెల్లడించింది. దాదాపు రెండువందల మంది ఎంపీల మద్దతుతో రుషి ఎన్నికయ్యారు. వేగంగా మారిన ఈ పరిస్థితుల నేపథ్యంలో రుషిని ఆ పదవి వరించింది. ఇప్పుడు అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానిగా (1812 తరువాత) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### 2014లో రాజకీయ ప్రవేశం

రిచ్‌మండ్ నియోజవర్గానికి కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థిగా 2014లో ఆయన ఎన్నికయ్యారు. దానితోనే ఆయన రాజకీయ రంగ ప్రవేశం జరిగింది. 2015లో అక్కడ నుంచి ఎంపీగా గెలిచి కామన్స్ సభలో ప్రవేశించారు. 2017లో మరొకసారి గెలిచారు. 2019లో బోరిస్ జాన్సన్ ఖజానా ప్రధాన కార్యదర్శిగా రుషిని నియమించారు. తరువాత సాజిద్ జావెద్ ఖజానా చాన్సలర్ పదవికి రాజీనామా చేయడంతో రుషి ఆ పదవిని చేపట్టారు. కానీ ప్రధాని జాన్సన్ హయాం అపఖ్యాతి పాలైంది. పార్టీగేట్ అనే అవకతవకల వ్యవహారం మొదలుకొని కొన్ని లైంగిక అత్యాచారాల ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.

### ఆర్థిక, రాజకీయ సంక్షోభం

పన్నెండేళ్లుగా అధికారంలో కొనసాగుతున్న కన్జర్వేటివ్ పార్టీ, 2016లో బ్రెగ్జిట్ నుంచి మొదలై, ట్రస్ రాజీనామా వరకూ వరుస సంక్షోభాలతో బాగా దెబ్బతింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్‌ల తర్వాత ఇప్పుడు మూడో వ్యక్తి ప్రధానిగా ఎన్నికయ్యారు. 657 మంది సభ్యులున్న బ్రిటిష్ పార్లమెంట్‌లో కన్జర్వేటివ్ పార్టీ తరఫున 357 మంది సభ్యులున్నారు. కనీసం వంద మంది ఎంపీల మద్దతు ఉన్న వ్యక్తులే పోటీకి అర్హులన్న నిబంధన విధించారు. ఈ సంవత్సరం జూలై నుంచి బ్రిటన్ రాజకీయ సంక్షోభం ముదురు పాకాన పడింది. ప్రధాని బోరిస్ జాన్సన్ ఆ నెల ఏడో తేదీన కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ పదవికి తరువాత చాలామందే పోటీ పడ్డారు. అందులో రుషి పేరు ప్రధానంగా వినిపించింది. జూలై 5 వరకు రుషి ఆర్థిక వ్యవహారాల విభాగం అధిపతి. అదే రోజున ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. ఖజానా చాన్సలర్‌గా పిలిచే ఈ పదవి ఆర్థికమంత్రి పదవే. ఈ పదవిని రుషి ఎంతో సమర్థంగా నిర్వహించారని పేరు తెచ్చుకున్నారు. ప్రపంచమంతా కరోనా కల్లోలంలో మునిగి ఉన్నప్పుడు బ్రిటన్ ఆర్థిక వ్యవహారాలను రుషి ఎంతో చాకచక్యంగా నిర్వహించారన్న ఖ్యాతి ఉంది. 2020లో ఆయన ఆ పదవిని చేపట్టారు. అయితే ప్రధానితో రుషికి విభేదాలు వచ్చాయి. ఇవన్నీ మున్నెన్నడూ ఎరగనంత తీవ్రస్థాయిలో బ్రిటన్ సంక్షోభంలో చిక్కుకుపోయిన ఫలితమే. రాజకీయ అస్థిరత, ఆర్థిక పతనం దేశాన్ని కుంగదీస్తున్నాయి. పెరిగిపోయిన ద్రవ్యోల్బణం భయపెడుతోంది. ఒకదాని వెంట మరొకటిగా చోటుచేసుకున్న



భార్య అక్షతతో

పరిణామాలు ప్రధాని లిజ్ ట్రస్ రాజీనామాకు దారితీశాయి.

అవినీతి ఆరోపణలతో బోరిస్ జాన్సన్ ప్రధాని పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో అధికార కన్జర్వేటివ్ పార్టీలో నాయకత్వ స్థానానికి పోటీ ఏర్పడింది. విదేశాంగ మంత్రిగా పనిచేసిన లిజ్ ట్రస్, ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన భారత సంతతికి చెందిన రుషి సూనక్‌ల మధ్య పోటీలో చివరకు ట్రస్ విజయం సాధించారు. బ్రిటన్‌లో జీవన వ్యయం తగ్గిస్తానని, సంస్కరణల ద్వారా ఆర్థిక రంగానికి స్థిరత్వం తెస్తానని, ఇంధన ధరలపై కట్టుదిట్టమైన చర్యలు చేపడతానన్న హామీలతో, అభివృద్ధి మంత్రంతో ఆమె అధికారంలోకి వచ్చారు. ఇవన్నీ ఆచరణ సాధ్యం కావని ఆర్థికమంత్రిగా అనుభవం ఉన్న రుషి అప్పుడే కొట్టిపారేశారు. ఒకవైపు కరోనా, ఇంకోవైపు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వీటన్నింటి మధ్య దేశ ఆర్థికం అగచాట్లు పడుతోందని, ఇప్పుడు పన్నులు తగ్గించాలనేది సహేతుకమైన నిర్ణయం కాదని అన్నారు. అలా చేయటం ‘విధ్వంసక చర్య’ అవుతుందని కూడా వాదించారు. కార్పొరేషన్ పన్నును 19 నుంచి 25 శాతానికి పెంచుతానని రుషి చెబితే, 19 శాతానికి కట్టుబడతానని హామీ ఇచ్చారు ట్రస్. పెంచిన పన్నును క్రమంగా తగ్గిస్తూ ఈ దశాబ్దం చివరికి 20 శాతం చేస్తానని రుషి ఇచ్చిన హామీ ప్రభావం చూపలేదు.

### ట్రస్ ఎంపిక, రాజీనామా

ట్రస్ విజయం సాధించి సెప్టెంబర్ 5న ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె పదవి చేపట్టిన మూడు రోజులకే రాణి ఎలిజబెత్ కన్నుమూశారు. సెప్టెంబర్ 23న ట్రస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ తీవ్ర ప్రకంపనలు సృష్టించింది.

లక్షలాది సామాన్య కుటుంబాలను దెబ్బకొట్టింది. జీవన వ్యయం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఆమె 4,300 కోట్ల పౌండ్ల మేర పన్నుల్లో కోతలను ప్రతిపాదించారు. ఆ మేరకు ఆదాయ లోటును మార్కెట్లో బాండ్ల ద్వారా పూడ్చుకోవాలని నిర్ణయించారు. దీనివల్ల బ్రిటన్ రుణభారం పెరిగే ప్రమాదం ఉండటంతో పౌండు విలువ పతనం కాసాగింది. మార్కెట్లు కుదేలయ్యాయి. ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఇంధన బిల్లులు ఆకాశాన్ని తాకాయి. కేంద్ర బ్యాంకు రంగంలోకి దిగవలసి వచ్చింది.

సొంత పార్టీ ఎంపీలు బహిరంగంగానే ట్రస్ నాయకత్వాన్ని విమర్శించారు. దాంతో ఐఎంఎఫ్ (ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్) సమావేశంలో ఉన్న ఆర్థికమంత్రి క్వాసీ కార్టెంగ్‌ని వెనక్కి పిలిపించి, పదవి నుంచి తొలగించారు. తనతో నాయకత్వ స్థానానికి పోటీ పడి ఎనిమిదో స్థానంలో ఉన్న జెరిమీ హంట్‌కు ఆ పదవి కట్టబెట్టారు. హంట్ అంతకు ముందు ప్రకటించిన ప్యాకేజీలో మార్పుల, చేర్పులు చేశారు. దాని వల్ల మార్కెట్లు నిలదొక్కుకున్నాయి. ట్రస్ అంతకు ముందు ప్రకటించిన పథకాల నుంచి పూర్తిగా 'యూటర్న్' తీసుకోవలసి రావటంతో విమర్శలు తప్పలేదు. అనంతరం కొద్ది రోజులకే హోం మంత్రి సువెల్లా బ్రావెర్మన్



అమ్మా–నాన్న, అత్తా–మామ, ఇద్దరు కూతుళ్లతో రుషి దంపతులు

రాజీనామా చేయవలసిన పరిస్థితి ఎదురైంది. వలస విధానాలపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావటం, అలాగే ఆమె రూపొందించిన డ్రాఫ్ట్‌ను వ్యక్తిగత మెయిల్ నుంచి పంపించటం వంటి అంశాలు ఇందుకు కారణమయ్యాయి. 'నేను యోధురాలిని. ఆరునూరైనా వైదొలిగేది లేదు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటా. వాగ్దానాలు నెరవేరుస్తా' అని ఆ సందర్భంగా గంభీర వచనాలు పలికిన లిజ్ ట్రస్ కొన్ని గంటలు గడవక ముందే మనసు మార్చుకున్నారు. ఒక వైపు తాము సరైన అభ్యర్థిని ఎంచుకోలేదని 62 శాతం మంది కన్జర్వేటివ్ పార్టీలు అభిప్రాయపడుతున్నట్టు వార్తలు రావటం, మరోవైపు పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీల నేతలు చులకనగా మాట్లాడటం ఆమెను కలత పరిచాయి. 'మా ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన మీ నాయకురాలు బల్లకింద దాక్కున్నారా?' అని ప్రతిపక్ష సభ్యులు విమర్శిస్తే, ప్రధానమంత్రి స్థానంలో ప్రశ్నోత్తరాలను ఎదుర్కోవటానికి సిద్ధపడ్డ మంత్రి నీళ్లు నమిలారు. చివరకు ప్రధాని పదవి చేపట్టిన కేవలం 45 రోజులకే ఆమె రాజీనామా చేయవలసి వచ్చింది. బ్రిటన్ చరిత్రలోనే అతి తక్కువ కాలం పదవిలో ఉన్న వ్యక్తిగా లిజ్ ట్రస్ మిగిలిపోయారు. తన అధికారిక నివాసం 10 డౌనింగ్ స్ట్రీట్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో.. తాను దేనికోసం ఈ పదవిలోకి వచ్చానో దానిని అందించలేకపోయానని నిజాయితీగా చెప్పుకున్నారు. 'దేశంలో తీవ్ర ఆర్థిక అస్థిరత, అంతర్జాతీయంగా క్లిష్ట పరిస్థితులు నెలకొన్న సమయంలో ప్రధానిగా ఎన్నికయ్యా. ఉక్రెయిన్, రష్యా యుద్ధం వల్ల పరిస్థితులు మరింతగా దిగజారాయి. పరిస్థితిని మెరుగుపరచటానికి నా వంతు ప్రయత్నించాను' అని వివరించారు. తక్కువ పన్నులు, నేషనల్ ఇన్సూరెన్సులో కోత వంటి తన అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. ఆమె రాజీనామా చేయగానే మార్కెట్లు మళ్లీ పుంజుకున్నాయి. ఆ రోజు ట్విటర్ ట్రెండింగ్‌లో ఆమె అగ్రభాగాన నిలిచారు.

**రుషి పూర్వీకులు పంజాబీలు**

రుషి పూర్వీకులు పంజాబ్‌లోని గుజ్రన్‌వాలాకు చెందినవారు. వారు మొదట తూర్పు ఆఫ్రికాకు తరువాత 1960లో ఇంగ్లండ్‌కు తరలి వెళ్లారు. రుషి తల్లిదండ్రులు యశ్వీర్, ఉష. యశ్వీర్ కెన్యాలో, ఉష టాంజానియాలో పుట్టారు. యశ్వీర్ వైద్యుడు. ఉష ఔషధ రంగానికి చెందినవారు. రుషి మాత్రం ఇంగ్లండ్‌లోనే సౌతాంప్టన్‌లో 1980లో పుట్టారు. ఆక్స్‌ఫర్డ్‌లోని లింకన్ కాలేజీలో బీఏ, స్టాన్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం నుంచి ఎంబీఏ పట్టాలు తీసుకున్నారు. రుషి ఫ్యాషన్ డిజైనర్ అక్షతను వివాహం చేసుకున్నారు. ఆమె ఇన్ఫోసిస్ అధిపతి, భారత వ్యాపార దిగ్గజం ఎన్ఆర్ నారాయణమూర్తి కుమార్తె. ప్రస్తుతం ఈ జంట 730 మిలియన్ పౌండ్ల ఆదాయంతో బ్రిటన్‌లో సంపన్నుల జాబితాలో 222వ స్థానంలో ఉంది. అమెరికాలో స్టాన్‌ఫర్డ్ బే ఏరియాలో ఉంది. ఫుల్‌బ్రైట్ విద్యార్థివేతనంతో ఆయన అక్కడ ఎంబీఏ చేయడానికి 2006లో వెళ్లారు. అక్షతను కలుసుకున్నది అక్కడే. స్టాన్‌ఫర్డ్‌తోనే తన జీవితం ఎంతో మారిందని, వ్యాపారం ప్రాముఖ్యం ఏమిటో ఆ విద్యా సంస్థే తెలియ చేసిందంటారు రుషి. 2009లో ఆ ఇద్దరు వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు –అనౌష్క, కృష్ణ. తాను హిందూ జీవన విధానంలోనే ఉన్నానని రుషి తరుచు చెప్పుకుంటారు.

**రుషికీ, భారత్‌కీ ఉన్న బంధం గురించి కొన్ని విషయాలు**

ముందే చెప్పుకున్నట్టు రుషి తాతగారు రామదాస్ సూనక్ పంజాబ్ నుంచి మంచి జీవనం కోసం 1935లో తూర్పు ఆఫ్రికాకు వెళ్లారు. నైరోబీలోని ఒక సంస్థలో గుమాస్తా ఉద్యగం కోసం ఆయన వెళ్లారు. కానీ అక్కడ భారతీయులకు ఇబ్బందులు ప్రారంభం కావడంతో గ్రేట్ బ్రిటన్‌కు వలస వచ్చారు. పంజాబ్‌లోని గుజ్రన్‌వాలా ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్నది కాబట్టి, రుషి పాకిస్తాన్‌కు చెందినవాడేనని ఆ దేశం ఇప్పుడు చెప్పుకోవడం మొదలుపెట్టింది. రుషి ఎంపిక పట్ల పంజాబ్‌లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పాకిస్తాన్‌లో కూడా సంతోషం కనిపించింది. తమ ఊరి అల్లుడు బ్రిటన్ ప్రధాని అయినాడని బెంగళూరు కూడా సంబరపడుతోంది. 'ఇదొక చరిత్రాత్మక ఘటన. వలస వెళ్లినవారు కూడా ప్రధాని పదవిని అధిరోహించవచ్చునని ఈ సంఘటన రుజువు చేసింది. ఇది ఇంగ్లండ్ పరిణత ప్రజాస్వామ్యానికి ప్రబల సాక్ష్యమని ఇన్ఫోసిస్ మాజీ ఫైనాన్స్ ఆఫీసర్ వి. బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

**ఆ ఇద్దరు ఎందుకు తప్పుకున్నారు?**

ఇంత సంక్షోభం, ఆ తరువాత వేగంగా జరిగిన పరిణామాలను పరిశీలిస్తే కొన్ని ప్రశ్నలు తప్పనిసరిగా వస్తాయి. బోరిస్ జాన్సన్, పెన్నీ మోర్డాంట్ ఎందుకు ఒకరి తరువాత ఒకరు పోటీ నుంచి విరమించు కున్నారు? ట్రస్‌కు ఎదురైన అనుభవం, 45 రోజులకే పదవీచ్యుతి వంటివి తమకు కాకుండా, రుషికి బదలీ చేయాలనా? ఇంతటి ఆర్థిక సంక్షోభం కొన్ని నెలలలోనే సమసిపోతుందా? రుషిపై ఉన్న నమ్మకం ఏమిటి? ఈ ప్రశ్నలైతే ఉన్నాయి. ఇంతకీ శ్వేతజాతీయుడు, అలాగే పౌరసత్వం చేతనే కాని, జాతి చేత బ్రిటిషర్ కాని రుషిని సామాన్య దేశవాసి ఎలా చూస్తాడు? ఎల్‌బీసీ రేడియో కార్యక్రమంలో మాట్లాడిన ఒక కాలర్ మాటలకు అర్థం ఏమిటి? ఆ కాలర్ పేరు జెర్రీ. ప్రధాని పదవికి రుషి పోటీ పడుతున్నట్టు ప్రకటించగానే ఆ కాలర్ తన అభిప్రాయాన్ని అత్యంత అనాగరికంగా వెల్లడించాడు. అతడి మొదటి మాట, రుషి నికార్సయిన బ్రిటిషర్ కాదు. రెండో మాట రుషిని అతడు అల్ కాయిదా వంటి ఒక సంస్థతో పోల్చి

చెప్పాడు. మేం బోరిస్‌కు ఓటేసి గెలిపించాం. ప్రధానిగా ఆయనే సరైన అభ్యర్థి. రుషి ఇంగ్లండ్‌ను ప్రేమించలేదు. ఆ పని బోరిస్ చేయగలడు అని కూడా ఆ కాలర్ కటువుగా వ్యాఖ్యానించాడు. అక్కడి సాధారణ పౌరులలో కూడా ఇంత జాత్యహంకారం తాండవిస్తున్నది. ఈ కాలర్ కన్జర్వేటివ్ పార్టీ సభ్యుడు కూడా. బోరిస్ వీరాభిమాని అని అర్థమవుతోంది. కానీ ఎల్‌బీసీ రేడియో కార్యక్రమ నిర్వాహకులు చెప్పిన మాట అందరినీ విస్తుపోయేటట్టు చేస్తుంది. అది– ఆ కాలర్ అంతగా ద్వేషిస్తున్న రుషి నిజానికి ఇంగ్లండ్‌లో పుట్టారు. వీరాభిమానం చూపుతున్న బోరిస్ జాన్సన్ అమెరికా (న్యూయార్క్)లో పుట్టాడు. ఇంతకీ రుషి పూర్తి బ్రిటిషర్ కాదు అని ఆ కాలర్ ఎందుకు నిర్ధారణకు వచ్చాడో కూడా బయటపడింది. రుషికి అటు అమెరికాలోను, ఇటు భారత్‌లోను కూడా వ్యాపారాలు ఉన్నాయి. 'పాకిస్తాన్‌కో, సౌదీ అరేబియాకో నేను ప్రధానిని కాగలనని మీరు ఊహించగలరా? బ్రిటన్‌లో 85 శాతం శ్వేత జాతీయులైన ఆంగ్లేయులు ఉన్నారు. వారిని ప్రతిబింబించే వారే ప్రధాని కావడం సరైనది. నేను భారత్‌కు కూడా వెళ్లలేను. ఇక ఆ దేశ ప్రధాని కావడం గురించి అసలే ఆలోచించలేను' అన్నాడతడు. అంటే ఇప్పుడు ఆ కాలర్ వంటి వారందరి బాధ ఒక్కటే. అదే తెల్లతోలు కాకపోవడం, నల్లజాతీయుడు కావడం.

ఇంగ్లండ్–భారత్ సంబంధాలను తాను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని రుషి ఈ ఆగస్ట్‌లో జరిగిన ఒక సమావేశంలో వెల్లడించారు. భారత


బోరిస్ జాన్సన్‌తో...

విద్యార్థులు ఇంగ్లండ్‌లో చదువుకోవడానికీ, బ్రిటిష్ జాతీయులు భారత్‌లో కంపెనీలు ప్రారంభించడానికి మార్గం మరింత సుగమం చేస్తానని తన పార్టీకి చెందిన బ్రిటిష్ ఇండియన్ సభ్యుల సమావేశంలో రుషి చెప్పారు. ఆర్థిక వ్యవస్థపై రుషి ఏ హెచ్చరికలయితే చేశారో, అవన్నీ ఇప్పుడు ప్రత్యక్షంగా కనపడటం, ఆ రంగంలో అపారమైన అనుభవం, వీటికి తోడు ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నా నోరు జారకుండా హుందాగా ప్రవర్తించటం వంటి అంశాలు రుషి సూనక్‌కు సానుకూలం అవుతాయని పరిశీలకులు భావించినట్టే జరిగింది. ట్రస్ రాజీనామాతో బ్రిటన్, భారత్ దేశాల మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్– ఎఫ్‌టీఏ)కు సంబంధించిన సంప్రదింపుల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి వైదొలగటం వల్ల వలసలను నిరోధించటం, అదే సమయంలో విదేశీ వృత్తి నిపుణులను, విద్యార్థులను దేశంలోకి రప్పించటానికి మధ్య సమతులాన్ని సాధించాలని బ్రిటన్‌లోని కన్జర్వేటివ్ పార్టీ భావిస్తోంది. ఈ విషయంలో రాజీ పడకూడదని భారత్ గట్టి పట్టుదలతో ఉంది. వచ్చే ఏడాది దాకా ఈ ఒప్పందం ఖరారయ్యే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ తాత్కాలిక సమస్యలే కావచ్చు. ఏమైనా దాదాపు పుష్కర కాలం నుంచి సంక్షోభాలతో నెట్టుకువస్తున్న ఇంగ్లండ్‌ను గట్టెక్కించడం రుషి ముందు ఉన్న పెద్ద సవాలేనని చెప్పాలి. అయితే అందులో ఆయన విజయం సాధించాలని కోరుకుందాం. ★

# మార్పు వైపే కశ్మీరం

ఆర్టికల్ 370 రద్దు చేస్తే భారతదేశం మండిపోతుందంటూ కాంగ్రెస్, ముస్లిం మతోన్మాద సంస్థలు, కుహనా సెక్యులర్ పార్టీలు నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని బెదిరించిన సంగతి గుర్తుండే ఉంటుంది. కానీ భారతదేశం మండిపోవడం మాట అటుంచి, అసలు ఆ ఆర్టికల్ ద్వారా ప్రత్యేక ప్రతిపత్తి పొందిన జమ్ముకశ్మీర్‌లో మంటలు చల్లారి పోవడం మాత్రం మొదలయింది. కశ్మీరీల పోరాటానికి మద్దతు ఇస్తామంటూ పాకిస్తాన్ చేస్తున్న ప్రకటనల వెనుక ఉన్న దురుద్దేశాన్ని కశ్మీరీలు బాగానే గుర్తిస్తున్నారు. మువ్వన్నెల జెండా స్వేచ్ఛగా ఎగురుతోంది. ఆఖరికి ఈ సర్వ అరిష్టాలకు మూలమైన హురియత్ కాన్ఫరెన్స్ కార్యాలయాన్ని స్థానికులు విధ్వంసం చేయడం వరకు పరిణామాలు జరిగాయి. అయితే ఇప్పటికీ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు రాష్ట్రంలో అమాయకులను చంపుతూనే ఉన్నారు. అడపాదడపా జరుగుతున్న ఈ దుర్ఘటనలు కూడా త్వరలో సమసిపోగలవు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత కూడా జమ్ము కశ్మీర్ పరిస్థితులు క్రమంగా కుదుట పడుతున్నాయి. ప్రశాంత వాతావరణం ఏర్పడుతోంది. గతంతో పోలిస్తే హింసాత్మక ఘటనలు చాలా తగ్గిపోయాయి.



వేర్పాటువాదానికి, ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే సంస్థలు, నాయకులపై నిర్బంధం పెరగడంతో వారి కార్యకలాపాలు తగ్గిపోయాయి. అక్కడి ప్రాంతీయ పార్టీలు మారిన పరిస్థితులను అర్థం చేసుకొని నడచుకుంటున్నాయి. ఇతర రాష్ట్రాల ప్రజలు వృత్తి వ్యాపారాలు నిర్వహించేందుకు అనువైన వాతావరణం ఏర్పడింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయి. పర్యాటక రంగానికి కొత్త ఊపు వచ్చింది. మైనారిటీల గొంతు వినిపిస్తున్నది. పండిట్‌లు తమకు జరిగిన అన్యాయం గురించి వీధులలో ప్రదర్శనలు నిర్వహించ గలుగుతున్నారు.

జమ్ము కశ్మీర్‌లో పరిస్థితులు అదుపులోకి వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్కడి శాసనసభకు ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది.




ఈ దశలో ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకునేందుకు శక్తియుక్తులన్నింటినీ కూడగట్టుకొని దాడులు చేస్తున్నారు. మన భద్రతాదళాలు కూడా పెద్ద ఎత్తున సోదాలు, దాడులు చేపట్టి వారిని సమూలంగా ఏరివేత చర్యలు చేపట్టాయి. అయితే గతంలో ఉగ్రవాదులు హత్యలకు పాల్పడ్డప్పుడు పౌరులు బహిరంగంగా నిరసనలు చేపట్టేందుకు జంకేవారు. మారిన పరిస్థితుల్లో జమ్ముకశ్మీర్‌లోని పౌరసమాజం గట్టిగానే తమ నిరసన గళం వినిపిస్తోంది. ఏకంగా హురియత్ కాన్ఫరెన్స్ కార్యాలయం మీదకే దాడికి దిగారు ప్రజలు. కశ్మీర్‌లో నిజమైన మార్పును సూచిస్తున్నాయీ ఘటనలు.

జమ్ము కశ్మీర్‌లో పరిస్థితులు కుదుట పడటంతో కశ్మీర్ పండితులు తిరిగి తమ స్వస్థలాలకు వస్తున్నారు. ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ అన్నట్లు ఉనికి కోల్పోతున్న ఉగ్రవాదులు ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల కశ్మీర్ హిందూ పండిట్లు, వలస కూలీలు, స్థానికేతరులను లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాద సంస్థలు ఇలా కొత్తరకం హైబ్రీడ్ టెర్రరిజానికి పాల్పడుతున్నాయి.

ఇటీవల షోపియాన్ జిల్లాలోని చౌదరి గుండ్‌లో పురాణ్ క్రిషన్ భట్‌పై ఉగ్రవాదులు దాడి చేసి చంపారు. ఈ ఏడాది మే మాసంలో బద్గామ్ జిల్లాలో చదూరా గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయంలోకి చొరబడ్డ ఇద్దరు ఉగ్రవాదులు అక్కడ విధులు నిర్వహిస్తున్న రాహుల్ భట్‌ను కాల్చి చంపారు. ఆ తరువాత అమ్రీన్ భట్ అనే టీవీ నటిని కూడా కాల్చిచంపారు. గోపాల్‌పొరాలోని ఓ హైస్కూల్‌లోకి చొరబడిన ఉగ్రవాదులు సాంబా ప్రాంతానికి చెందిన ఓ మహిళా టీచర్‌పై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఆమె ఆస్పత్రిలో మరణించారు. స్థానికేతరుడైన బ్యాంకు మేనేజర్‌తో పాటు బిహార్ వలస కూలీలపై కాల్పులు జరిపి ప్రాణాలు తీశారు టెర్రరిస్టులు.

ఆగస్టు 16న షోపియాన్ జిల్లాలో ఓ యాపిల్ తోటలో పనిచేస్తున్న సునీల్ కుమార్ ను ఉగ్రవాదులు కాల్చిచంపారు. ఈ ఘటనలో సునీల్ కుమార్ సోదరుడు పీతాంబర్ కుమార్ గాయపడ్డాడు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంగా 'తిరంగా ర్యాలీ'లో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించినందుకు వీరిద్దరిని లక్ష్యంగా చేసుకున్నట్లు అల్ బదర్ ఉగ్రవాద సంస్థకు చెందిన 'కశ్మీర్ ఫ్రీడమ్ ఫైటర్స్' ప్రకటించింది. గతేడాది అక్టోబర్ నెలలో ఐదు రోజుల్లో ఏడుగురు పౌరులు మరణించారు. ఇందులో ఓ కాశ్మీరీ పండిట్, ఓ సిక్కు, ఇద్దరు వలస హిందువులు ఉన్నారు.

పురాణ్ క్రిషన్ భట్ హత్యకు వ్యతిరేకంగా జమ్ములోని వలస కశ్మీరి పండిట్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ హత్యలను ఆపాలని వారు డిమాండ్ చేశారు. భట్ అంత్యక్రియల సందర్భంగా హిందువులు పెద్ద ఎత్తున పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కశ్మీర్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులను లక్ష్యంగా చేసుకుని చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు గతంలో ఉగ్రవాద ఘటనలు జరిగినప్పుడు విధిలేని పరిస్థితుల్లో మౌనంగా భరిస్తూ వచ్చిన కశ్మీర్ ప్రజలు ఇప్పుడు బలంగా తమ నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. పండిట్‌లను లక్ష్యంగా చేసుకుని హతమార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల కశ్మీర్ లోయ అంతటా వారం రోజుల పాటు నిరసనలు, ప్రదర్శనలు నిర్వహించారు. పండిట్ ఉద్యోగులతో పాటు, సాధారణ ప్రజలు కూడా భారీగా ఈ నిరసనల్లో పాల్గొన్నారు. శ్రీనగర్‌తో పాటు పుల్వామా, షోపియాన్, కుల్గాం, బుద్గాం, బందిపోరా, గందర్‌బల్, బారాముల్లా, కుప్వారా జిల్లాల్లో ర్యాలీలు, క్యాండిల్‌లైట్ మార్చ్‌లు జరిగాయి. హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారిని బహిరంగంగా నడి రోడ్డు మీద ఉరి తీయాలని కోరారు.

పురాణ్ క్రిషన్ భట్ హత్యకు నిరసనగా శ్రీనగర్ రాజ్‌బాగ్‌లో ఉన్న ఆల్ పార్టీ హురియత్ కాన్ఫరెన్స్ ఆఫీసును నిరసనకారులు ముట్టడించారు. త్రివర్ణ పతాకాలతో పాటు "ఆఖర్ కబ్ తక్" అనే బ్యానర్లు పట్టుకొని ఉగ్రవాదానికి, వారికి మద్దుతు ఇస్తున్న శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం హురియత్ కార్యాలయ సైన్ బోర్డును తొలగించేశారు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న హురియత్‌కు ఇది బలమైన హెచ్చరిక అని వారు స్పష్టం చేశారు. ఈ ఘటన తర్వాత హురియత్ కాన్ఫరెన్స్ పురాణ్ భట్ హత్యను ఒక ప్రకటనలో ఖండించింది. గతంలో ఆ సంస్థకు ఇది అలవాటు లేని పని. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం, ఐక్యరాజ్యసమితి కార్యాలయం ఎదుట కూడా నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. జాతీయ పతాకాలను పట్టుకున్న నిరసనకారులు పాకిస్తాన్‌కు, హురియత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాకిస్తాన్, హురియత్‌ల ఆదేశాలతో ఉగ్రవాదులు చేపట్టిన ఇటువంటి హత్యలను కశ్మీర్ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని నిరసనకారులలో ఒకరైన జావీద్ బేగ్ అన్నారు.

జమ్ము కశ్మీర్‌లోని సుమారు 26 పాకిస్తాన్ అనుకూల వేర్పాటు వాద పార్టీలు, ఉగ్రవాద సంస్థలతో కలిసి 1993లో ఆల్ పార్టీ హురియత్ కాన్ఫరెన్స్ ఏర్పడింది. ప్రస్తుతం చాలామంది హురియత్ కాన్ఫరెన్స్ నాయకులు జైలులో ఉన్నారు. దాని ఛైర్మన్ మోల్వి ఉమర్ ఫరూఖ్ సహా కొందరు నాయకులు గృహ నిర్బంధంలో ఉన్నారు, జమ్ము కశ్మీర్‌లో 2018 నుండి హురియత్ ప్రభావం తగ్గుతూ వస్తోంది. ఇప్పుడు బహిరంగంగా ప్రజలు

ఆ సంస్థకు వ్యతిరేకంగా గళం వినిపిస్తున్నారు. కశ్మీర్ సమాజంలో వచ్చిన పెద్ద మార్పునకు ఇది అద్దం పడుతోంది.

2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ము కశ్మీర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, భద్రతా చర్యలతో ఉగ్రవాద కార్యకలాపాలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి.. ప్రత్యేకించి 2014కి ముందు ఉన్న గణాంకాలను పోల్చి చూస్తే, ఇప్పుడు ఎంత మార్పు వచ్చిందో గమనించవచ్చు. గత ఏడేళ్లలో జరిగిన భద్రతా సిబ్బంది, పౌరుల హత్యల సంఖ్య మునుపటితో పోలిస్తే చాలా తక్కువ. ప్రధాని మోదీ చేపట్టినే సర్జికల్ స్ట్రైక్స్, ఇతర నిర్ణయాత్మక చర్యల తర్వాత పెద్ద సంఘటనేమీ జరగలేదు. ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకునేందుకు సాఫ్ట్ టార్గెట్‌లను ఎంచుకుంటున్నారు. దానివల్ల అప్పుడప్పుడు హత్యలు జరుగుతున్నాయి.

ప్రస్తుతం జమ్ము కశ్మీర్‌లో దాదాపు 168 మంది ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అనుమానిస్తుండగా.. వారిలో 75 మందిని ఈ ఏడాది హతమార్చినట్లు పోలీసులు ఓ నివేదికలో పేర్కొన్నారు. ఉగ్రవాదుల ఆగడాలను కట్టించేందుకు మోదీ తీసుకున్న పటిష్ట చర్యల కారణంగానే భద్రతా సిబ్బంది మరణాలు తగ్గుతున్నాయి. మరోవైపు ఉగ్రవాద సంస్థలు కొత్తగా దాదాపు 700 మంది యువకులను రిక్రూట్ చేసుకున్నాయి. ప్రస్తుతం వారిలో 141 మంది క్రియాశీలంగా ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది విదేశీయులేననీ తెలిపింది. జమ్ము, కశ్మీర్‌లో సరిహద్దుల వెంబడి ఉగ్రవాదుల ఉనికి అధికంగా ఉందనీ, ఉగ్రవాద శిబిరాల నుండి చొరబాట్లు కొనసాగుతున్నాయని తెలిపింది.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖనివేదిక ప్రకారం జూలై 5, 2022 తేదీ వరకు జమ్ము కశ్మీర్‌లో మొత్తం 82 మంది విదేశీ ఉగ్రవాదులు, 59 మంది స్థానిక ఉగ్రవాదులు చురుకుగా ఉన్నారు. ఈ ఉగ్రవాదులు ప్రధానంగా లష్కరే తోయిబా, దాని అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్, జైష్-ఎ-మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి సంస్థలకు చెందినవారని వెల్లడైంది. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాల కారణంగా గతంలో ఏడాదికి 1200 మంది ప్రాణాలు కోల్పోగా ఆ సంఖ్య ఇప్పుడు 136కి తగ్గిందని తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు.

ప్రస్తుతం జమ్ముకశ్మీర్ యువత సాటి భారతీయులతో జనజీవన స్రవంతిలో కలిసి ముందుకు సాగాలని కోరుకుంటున్నారు. వారి ఆకాంక్షలు, వారి ప్రతిభకు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. దీంతో అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయి. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల్లో కూడా రాణిస్తున్నారు. గత ఏడాది నీట్ టాపర్‌గా జమ్ముకశ్మీర్ విద్యార్థి నిలిచాడు. సివిల్ సర్వీసెస్‌లో కూడా ఈ రాష్ట్రం నుంచి వరుసగా టాపర్లు వస్తున్నారు.

జమ్ము కశ్మీర్ ముస్లింలు ఎక్కువగా ఉండే రాష్ట్రమని తెలిసిందే. ఇందులో ఎక్కువ శాతం సున్నీ ముస్లింలు. షియాలు ముస్లిం జనాభాలో 10% కన్నా తక్కువే. వీరు తమను తాము "కోషూర్" అని చెప్పుకుంటారు. ఇందులో ఆవులు, మేకలు, గొర్రెలను కాసేవారే ఎక్కువ. వీరిని గుజ్జర్లు, బకరావాలాలు అని కూడా పిలుస్తారు. వీరంతా సరిహద్దుల్లోని కొండ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తారు. బద్గామ్ తదితర జిల్లాల్లో షియాలు 30 శాతానికి మించి ఉన్నారు.

జమ్ము కశ్మీర్‌లోని షియా వర్గం మొదటి నుంచి ఉగ్రవాదానికి కాస్త దూరంగానే ఉంటూ వచ్చింది. పాకిస్తాన్ మద్దతుతో నడుస్తున్న వేర్పాటువాద సంస్థలన్నీ సున్నీల మద్దతుతో నడిచేవే. శ్రీనగర్,




కశ్మీర్‌లోయ కేంద్రంగా నడిచే ప్రాంతీయ రాజకీయ పార్టీలు సున్నీల పెత్తనంలోనే ఉన్నాయి. వీరు షియా వర్గీయుల సంక్షేమంపై మొదటి నుంచీ నిర్లక్ష్యం చూపిస్తూ వచ్చారు. ఎస్టీల కోటాలో అందాల్సిన సంక్షేమ ఫలాలు వీరికి ఏనాడూ అందలేదు.

కశ్మీర్‌లోని షియా వర్గం మొదటి నుంచి భారత్ పట్ల విధేయంగా ఉంటున్నారు. భారత్‌ను తమ మాతృభూమిగా అంగీకరిస్తారు. కార్గిల్‌తో సహా ఇప్పటి వరకూ పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధాల్లో బకరావాలాలు శత్రువుల కదలికలను భారత సైన్యానికి అందించారు. భద్రతా దళాలు కూడా వీరితో స్నేహపూర్వకంగా ఉంటాయి. కానీ ఇక్కడ మొదటి నుంచి సున్నీ, షియాల మధ్య అంతరం ఉంది. గతంలో ఎన్నో ఘర్షణలు జరిగాయి. దీంతో షియాలు పాటించే మొహరం సంతాప ఊరేగింపుపై 1990 నుంచి నిషేధం అమలైంది. ఆర్టికల్ 370 రద్ద తర్వాత తమకు కాస్త స్వేచ్ఛ వచ్చిందని జమ్ము కశ్మీర్‌లోని షియా వర్గం చెప్పుకుంటోంది.

గుజ్జర్లు, బకరావాలాలు, పహారీ సామాజిక వర్గానికి ఎస్టీ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారు కేంద్ర హోంత్రి అమిత్‌షా. ఆర్టికల్ 370 రద్దు చేయడంతో జమ్ముకశ్మీర్‌లోని సమాజంలో అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు అందించేందుకు మార్గం సుగమమైందని తెలిపారు. వీరికి త్వరలో విద్య, ఉద్యోగాల్లో వారికి రిజర్వేషన్లు కల్పిస్తా మన్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి కాగానే ఆయా వర్గాల ప్రజలు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందను న్నారు. కోటా ప్రయోజనాలు పరిశీలించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ ఏర్పాటు చేసిన జస్టిస్ శర్మ కమిషన్ సిఫారసుల మేరకు ఈ కోటా అమలు చేయనున్నట్టు వెల్లడించారు.

"ఎస్టీ కోటాలో గుజ్జర్లు, బకరావాలాలు, పహారీలకు ఎలాంటి తగ్గుదల ఉండదు. ప్రతి ఒక్కరూ తమ వాటాను పొందుతారు. గతంలో రాష్ట్రంగా ఉన్నప్పుడు జమ్ముకశ్మీర్‌ను కేవలం మూడు రాజకీయ కుటుంబాలే పాలించేవి. ఇప్పుడు పంచాయతీలు, కౌన్సిల్‌లకు న్యాయమైన ఎన్నికల ద్వారా ఎన్నికైన 30వేల మంది వ్యక్తుల వద్ద అధికారం ఉంది." అని చెప్పారు అమిత్‌షా. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించలేదని మూడు వారాల క్రితం బారాముల్లా, రాజౌరీల్లో జరిగిన సభల్లో కూడా అమిత్‌షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్తాన్‌తో ఇక చర్చలు జరిపే సమస్యే లేదన్నారు.

"1990 నుంచి జమ్ముకశ్మీర్‌లో 42వేల మంది ప్రాణాలను ఉగ్రవాదం అనే భూతం బలిగొంది. అలాంటిదానితో ఎవరికైనా ఉపయోగం ఉంటుందా? అబ్దుల్లాలు, ముఫ్తీలు, నెహ్రూ కుటుంబం.. భారత దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకుంటూనే ఉంటున్నారు. పైగా కొంతమంది పాకిస్తాన్‌తో చర్చలు జరపాలని మాకు సూచిస్తున్నారు. అసలు పాక్‌తో ఎందుకు మాట్లాడాలి? ఉగ్రవాదాన్ని ఎందుకు సహించాలి? మేం చర్చలు జరపం." అని స్పష్టం చేశారు అమిత్‌షా. ఇంతటి తీవ్రమైన ప్రకటనకు ఆయన ఎంచుకున్న సందర్భం, వేదిక కూడా ముఖ్యమైనవే. పాకిస్తాన్‌లో చర్చలు జరపాలన్న పాచిపాటనే కాంగ్రెస్‌తో పాటు జమ్ముకశ్మీర్ ప్రాంతీయ పార్టీలు ఇప్పటికీ పాడుతున్నాయి. హోంమంత్రి స్పందన వీళ్ల వ్యాఖ్యల మీదనే. పాకిస్తాన్‌తో మాట్లాడటం కంటే జమ్ముకశ్మీర్‌లోని యువతతో మాట్లాడటమే ఉత్తమమని కొద్ది రోజుల క్రితం ఆయన చెప్పారు కూడా. దేశంలోనే కశ్మీర్‌ను శాంతివనంగా తీర్చి దిద్దుతామని అమిత్‌షా చేసిన ప్రకటన అక్కడి వాస్తవ రూపానికి ప్రతిబింబమే. ఇంతకాలంగా కశ్మీరీల మనసులు గెలుచుకోవాలంటూ కాంగ్రెస్, హురియత్ కాన్ఫరెన్స్, స్థానిక కుటుంబ పార్టీలు చెబుతున్న మాటను మోదీ ప్రభుత్వం అమలు చేసింది. అయితే వాళ్ల మనసుల నుంచి పాకిస్తాన్ అనుకూలతను తొలగించి, ఆ తరువాతే గెలుచుకుంటున్నది. ★

# నామమాత్రపు నాయకుడు!

**రెండు దశాబ్దాల తరవాత జరిగిన అంతర్గత ఎన్నికల నాటకాన్ని హస్తం పార్టీ బాగానే రక్తి కట్టించింది. పైకి ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించామని అధినాయకత్వం చెప్పుకున్నప్పటికీ తెరవెనక జరిగిన తంతు గురించి అందరికీ తెలిసిందే. దాని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తల్లీ కుమారులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీల దర్శకత్వంలోనే కథంతా నడిచింది. రాజస్తాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ అభ్యర్థిత్వం తొలుత తెరపైకి రావడం, ఆనక మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్ పేరు చక్కర్లు కొట్టడం, చివరికి మల్లికార్జున ఖర్గే పేరు ఖరారు కావడం వెనక అధినాయకత్వం హస్తం లేదని ఏ కాంగ్రెస్‌వాదీ చెప్పలేడు. ఖర్గే అధిష్టానం అధికారిక అభ్యర్థి కాదని, పోటీ విషయంలో అధినాయకత్వం తటస్థంగా వ్యవహరించిందని తల్లీ కొడుకు ఎంతగా ఊదరగొట్టినప్పటికీ అసలు విషయం అందరికీ తెలిసిందే. అధికారిక అభ్యర్థి కాబట్టే ఖర్గే సునాయాసంగా ఆ పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. అయితే ఖర్గేను స్వతంత్రంగా పని చేయనిస్తారా, లేదా అధినాయకత్వం కనుసన్నల్లోనే ఆయన పనిచేయాల్సి ఉంటుందా? అన్నదే అసలు ప్రశ్న. దీనిపైనే ఖర్గే భవితవ్యం, పార్టీ భవితవ్యం ఆధారపడి ఉంటుంది.**


వందేళ్లకు పైగా చరిత్ర గల హస్తం పార్టీ నాయకత్వం అంతా గాంధీ, నెహ్రూల కుటుంబం కనుసన్నల్లోనే నడిచింది. సుదీర్ఘ చరిత్రలో అప్పుడప్పుడు గాంధీయేతర నాయకులు అధ్యక్ష పగ్గాలు అందుకున్నప్పటికీ వారు స్వతంత్రంగా పనిచేసిన దాఖలాలు లేవు. గాంధీల చేతుల్లో వారు రిమోట్ కంట్రోలర్లుగానే పని చేశారన్నది చేదు నిజం. ఆ పరిస్థితే పార్టీకి పెనుశాపంగా పరిణమించింది. ఇప్పుడు ఖర్గే పరిస్థితి ఎలా ఉంటుందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. వాస్తవానికి ఖర్గే అధ్యక్ష పదవికి అన్ని విధాలా అర్హుడైన నాయకుడు. సుదీర్ఘ అనుభవం ఆయన సొంతం. పూర్తిగా వివాదరహితుడు. కాంగ్రెస్ సిద్ధాంతాలను బాగా వంటబట్టించుకున్న నాయకుడు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో కొంత పట్టున్న కర్ణాటకకు చెందిన ఎస్సీ నేత. ఎస్. నిజలింగప్ప తరవాత కర్ణాటక నుంచి అత్యున్నత పీఠం అందుకున్న నాయకుడు. బాబూ జగ్జీవన్‌రామ్ తరవాత ఏఐసీసీ పగ్గాలు అందుకున్న ఎస్సీ నాయకుడు. హిందీపై గట్టి పట్టున్న వ్యక్తి. ప్రజాదరణతో కేంద్ర, రాష్ట్ర చట్టసభలకు పలుమార్లు ప్రాతినిధ్యం వహించిన నాయకుడు. హస్తం పార్టీ అత్యున్నత పీఠాన్ని అధిష్టించడానికి ఇంతకుమించి అర్హతలు అవసరం లేదు. అయితే తన పనిని తాను స్వేచ్ఛగా చేసుకోవడంపైనే ఖర్గే భవిష్యత్తు, పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అధికారం తమకు వద్దని తల్లీ, కుమారుడు పైకి ఎంతగా చెబుతున్నప్పటికీ, వారి ప్రమేయం లేకుండా ఖర్గే కీలక నిర్ణయాలు తీసుకోగలరా? అన్న ప్రశ్నకు సమాధానం లభించడం కష్టమే. గతానుభవాలు చూసినప్పుడు ఈ అభిప్రాయం కలగక మానదు.

గతంలో పీవీ నరసింహారావు, సీతారాం కేసరి విషయంలో అధిష్ఠానం అనుసరించిన వైఖరి గమనించిన తరవాత ఖర్గేకు ఎంతటి స్వేచ్ఛ లభిస్తుందన్నది ప్రశ్నార్థకమే. పార్టీకి లాభం జరిగితే అది తమ గొప్పని, నష్టం జరిగితే అందుకు బాధ్యత అధ్యక్షుడిదని ప్రకటించి బలిపశువును చేయడం గాంధీ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య. ఇక అంతర్గతంగా పార్టీ ప్రక్షాళనలో ఖర్గేకు ఎంతవరకు సొంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నది కూడా ప్రశ్నార్థకమే. వర్కింగ్ కమిటీ సభ్యుల నియామకం, పార్లమెంటరీ బోర్డుకు సభ్యుల ఎంపిక, వివిధ రాష్ట్రాల పీసీసీ అధ్యక్షుల ఎంపికలో కొత్త అధ్యక్షుడికి ఎంతవరకు ప్రాధాన్యమిస్తారన్నది అనుమానాస్పదమే. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమికి బాధ్యత వహిస్తూ అధ్యక్ష పదవికి రాహుల్ రాజీనామా చేసినప్పటికి పార్టీ రోజువారీ వ్యవహారాల్లో ఆయన ప్రమేయం కొనసాగింది. తల్లి అధ్యక్షురాలుగా ఉన్నప్పటికీ రాహుల్ అంతా తానై వ్యవహరించారు. ఇప్పుడు జోడోయాత్ర చేస్తున్న ఆయన ఎంత కాదనుకున్నా పార్టీలో కీలక నాయకుడిగా ఉంటారు. ఈ యాత్ర వల్ల పార్టీకి ఎంతో కొంత మేలు జరిగితే అది కచ్చితంగా ఆయన ఖాతాలోకే వెళుతుంది. అంతే తప్ప అధ్యక్షుడి ఖాతాలో జమపడదు. 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఎలాంటి అధికారిక పదవి లేనప్పటికి తెరవెనక రాహుల్ పోషించిన పాత్ర అందరికీ గుర్తుండే ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కేబినెట్ నిర్ణయాలను సైతం నిరసించిన దాఖలాలు ఉన్నాయి. ఆధార్ గుర్తింపు కార్డులకు సంబంధించి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగంగా ఆధార్ నంబరును ఆయన చించేసిన విషయం ఇంకా ఎవరూ

పోటీకి ఎంపికైన కార్టూన్



గోపరాజు విశ్వేశ్వరప్రసాద్




మరచిపోలేదు. నాడు రాహుల్ వ్యవహార శైలిపై నోరు మెదపని నాయకత్వం ఇప్పుడు ఖర్గేను తన పని తాను చేసుకోనిస్తుందా?

ప్రజాస్వామ్య పద్ధతికి పట్టం కడుతూ అధ్యక్ష ఎన్నిక నిర్వహించామని అధినాయకత్వం ఎంతగా గొప్పలు చెబుతున్నప్పటికీ, ఆ సందర్భంగా వ్యవహరించిన తీరు విమర్శలకు గురైంది. తొలుత అశోక్ గెహ్లోత్, తరువాత దిగ్విజయ్‌సింగ్, చివరికి ఖర్గే పేర్లను తెరపైకి తీసుకురావడం వెనక అధినాయకత్వం ఎన్నో లెక్కలు, కూడికలు, తీసివేతల కసరత్తు చేసింది. అటు సీఎం, ఇటు ఏఐసీసీ అధ్యక్ష పదవి కావాలని గెహ్లోత్ పట్టుబట్టడంతో ఆయనను తెలివిగా తప్పించారు. తరవాత దిగ్విజయ్ పేరు ప్రకటించినప్పటికి రాజకీయ సమీకరణాల్లో భాగంగా ఖర్గే పేరు ఖరారు చేశారు. ఆయన అన్నింటికీ మించి గాంధీ కుటుంబానికి వీర విధేయుడు, ఎస్సీ నాయకుడు కావడంతో త్రాసు ఆయన వైపు మొగ్గు చూపింది. అంటే తోలుబొమ్మలాట మాదిరిగా ముగ్గురు నాయకులను మార్చారు. అధ్యక్ష పదవికి పోటీ వద్ద శశిథరూర్ విషయంలో పార్టీ అనుసరించిన తీరులో హుందాతనం లోపించింది. అప్రజాస్వామికంగా వ్యవహరించింది. తాము ఎవరి వైపూ లేమని అమాయకత్వం నటిస్తూ ఒక పక్క సోనియా, రాహుల్ గాంధీ ప్రకటనలు చేసినప్పటికీ తమ చర్యల ద్వారా పరోక్షంగా ఖర్గే వైపున్నట్లు సంకేతాలిచ్చారు. అనధికారికంగా రాష్ట్రాల పీసీసీలకు ఈ మేరకు సందేశాలు వెళ్లాయి. ఉదాహరణకు థరూర్ సొంత రాష్ట్రమైన కేరళలో ఆయనను పట్టించుకున్న వారు లేరు. రాజధాని తిరువనంతపురం నుంచి పార్లమెంటుకు ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్నప్పటికీ శశిథరూర్‌ను పలకరించిన వారు లేరు. ఒక్క కేరళలోనే ఈ పరిస్థితి లేదు. దేశవ్యాప్తంగా ఆయనకు ఇదే రకమైన చేదు పరిస్థితి ఎదురైంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరానికి వచ్చిన థరూర్‌కు పార్టీ శ్రేణులు మొహం చాటేశాయి. వేరే పని ఉన్నందువల్ల శశిథరూర్‌ను కలవలేకపోతున్నట్లు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. స్వయంగా అధ్యక్షుడే అలా ప్రకటించిన తరవాత ఏ కార్యకర్త, ఏ నాయకుడు థరూర్‌ను కలిసేందుకు సాహసించగలరు? పోలింగులో పలు అవకతవకలు జరిగాయని థరూర్ వర్గం బహిరంగంగానే ఆరోపించింది. ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, తెలంగాణ, పంజాబ్ శాఖల్లో సజావుగా ఎన్నికలు జరగలేదని పేర్కొంది. ఈ మేరకు పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం ఛైర్మన్ మధుసూదన్ మిస్త్రీకి లేఖ రాసింది. ఎన్నికల్లో పారదర్శకత లోపించిందని థరూర్ ముఖ్య ఎన్నికల ప్రతినిధి సల్మాన్ సోజ్ విమర్శించారు. కీలకమైన యూపీలో పోలైన ఓట్లను చెల్లనివిగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. యూపీ ఎన్నికల్లో బ్యాలెట్ బాక్సులకు సీలు వేయలేదు. పోలింగ్ కేంద్రాల వద్ద అనధికారిక వ్యక్తులు సంచరించారు. వారు పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేశారు. ఓటు వేయడానికి వచ్చిన ప్రతినిధుల ఓట్లను అప్పటికే వేరే వారు వేశారని సౌజ్ పేర్కొన్నారు. మొత్తం ఓట్లలో 1200లకు పైగా ఈ రాష్ట్రంలోనే ఉండటం గమనార్హం. పంజాబ్‌లో బోగస్ ఓట్లు వేసేందుకు అవకాశం కల్పించగా, తెలంగాణలో ప్రతినిధుల జాబితాలో మార్పులు, చేర్పులు చేశారని అన్నారు. తెలంగాణలో ఎన్నిక సందర్భంగా పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ వంటి సీనియర్ నాయకులు నిరసనలకు దిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఆరోపణలకు, ఫిర్యాదులకు ఎలాంటి ఆధారాలు లేవని కేంద్ర ఎన్నికల సంఘం ఛైర్మన్ మధుసూదన్ మిస్త్రీ పేర్కొన్నారు.

ఎన్నికల్లో ఓడినప్పటికీ శశిథరూర్ మంచి ఓట్లే సంపాదించారు. గతంలో అధ్యక్ష పదవికి పోటీచేసిన వారి కన్నా ఎక్కువ ఓట్లే సాధించడం విశేషం. మొత్తం ఓట్లలో ఖర్గేకు 7,897 రాగా, థరూర్‌కు 1,072 లభించడం విశేషం. అంటే దాదాపు 12 శాతం ఓట్లు ఈ కేరళ నేతకు పోలయ్యాయి. 2000 సంవత్సరంలో సోనియాపై పోటీ చేసిన యూపీకి చెందిన జితేంద్ర ప్రసాద్‌కు కేవలం 94 (1.24 శాతం) ఓట్లే లభించడం గమనార్హం. నాడు సోనియాకు 7,448 ఓట్లు (98.76 శాతం) పోలయ్యాయి. 1997లో శరద్ పవార్, సీతారాం కేసరి, రాజేశ్ పైలెట్ మధ్య ముక్కోణపు పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో 6,224 (83.43 శాతం) ఓట్లు సాధించి కేసరి ఘన విజయం సాధించారు. పవార్‌కు 882 (11.82 శాతం), పైలెట్‌కు 354 (4.75 శాతం) ఓట్లు మాత్రమే లభించాయి. ఈ లెక్కన చూస్తే అధిష్ఠానం అండదండలు లేనప్పటికీ శశిథరూర్ గౌరవ ప్రదమైన ఓట్లే సాధించి, పార్టీలో తనకు ఎంతో కొంత ఆదరణ ఉన్నట్లు నిరూపించుకున్నారు.

మంచి మెజార్టీతో ఖర్గే ఎన్నికైనప్పటికీ అధ్యక్ష పదవి ఆయనకు ముళ్ల కిరీటం వంటిదేనని చెప్పవచ్చు. పార్టీ ప్రక్షాళనతో పాటు తక్షణం ఆయన హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలను ఎదుర్కోవలసి ఉంటుంది. అంతర్గత కలహాలు, సరైన నాయకత్వం కొరవడిన నేపథ్యంలో హిమాచల్ ఎన్నికలను ఎదుర్కోవడం అంత తేలిక కాదు. గెలుపు విషయాన్ని పక్కనపెడితే కనీసం గౌరవ ప్రదమైన సీట్లు రాకుంటే ఖర్గేకు తాటాకులు కట్టడానికి పార్టీలో కొన్ని వర్గాలు కాచుకు కూర్చుంటాయి. ఇక డిసెంబర్‌లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఆయనకు అగ్ని పరీక్ష అని చెప్పవచ్చు. ఈ పశ్చిమ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పాతుకుపోయిన కమలదళాన్ని ఎదుర్కోవడం తేలికేమీ కాదు. 2023లో సొంత రాష్ట్రమైన కర్ణాటకతో పాటు మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌లను పక్కన పెడితే సొంత రాష్ట్రమైన కర్ణాటకలో విజయ తీరాలకు చేరకపోతే ఖర్గే పీఠానికి ముప్పు తప్పదు. అందుకు పార్టీ ఆయనను బలిపశువును చేయక మానదు. కాంగ్రెస్ రాజకీయాలను కాచి వడపోసిన మల్లికార్జున ఖర్గే వంటి సుదీర్ఘ నేపథ్యం గల నాయకుడికి ఈ విషయాలు తెలియవని అనుకోలేం.


**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

# రంగస్థల 'కమలం' అబ్బూరి



శ్రవణ, దృశ్య సమ్మిళితం నాటకం. అది వికాస వినోదాలతో పాటు గీత, సంగీత, నృత్యాది కళల సమాహారం. అందుకే 'నాటకం రసాత్మకం కావ్యం' అనేది విస్తృతరూపాన్ని సంతరించుకుంది. తెలుగు నాటక ప్రదర్శనలు నాడు అన్ని ప్రాంతాల వారినీ ఉత్తేజితుల్ని చేశాయి. రంగస్థలాన్ని కళాభిమానులకు మరింత దరిచేర్చి, నిత్యజీవితంలో భాగంగా తీర్చిదిద్దాయి. వీధి, వేదిక, ఆకాశవాణి రూపాల్లోనే కాక పౌరాణిక, సామాజిక, జానపద, పద్యనాటకాల ప్రభావం నాడు అనంతమే. తెరముందు యవనిక, తెరవెనక గగనిక–రెండింటికీ అసాధారణ ప్రజాదరణ. పద్య నాటకానిదైతే నూట పాతికేళ్లకు పైగా చరిత్ర, ఘనత. ఇదంతా మన తెలుగుభాషకే ప్రత్యేకమైనంత విశిష్టత. ప్రదర్శక సంస్థలు, పరిషత్తులు ధగధగలాడిన; నాటకోత్సవాలతో కళలన్నీ వెలుగులీలిన రోజులవి. వాటన్నింటికీ తలమానికంగా, మహిళలే పురుషపాత్రలు ధరించి నటనా కౌశలంతో అందరినీ ఒప్పించి మెప్పించిన సమయ సందర్భాలూ అవే. అదే వరసలో ముందు నిలిచిన అగ్రశ్రేణి కళాకారిణి అబ్బూరి కమలాదేవి. శ్రీకృష్ణునిగా సాత్వికతనే కాదు; దుర్యోధనుడిగా రాజసాన్ని, హరిశ్చంద్రుడిగా భావోద్వేగాన్ని ప్రదర్శించి 'భళీ' అనిపించుకున్న ప్రవీణ. ఆ కారణంగానే అభినయ రారాణిగా వేలాది ప్రేక్షక నీరాజనాలందుకున్నారు. కనకాభిషేకాలు, సువర్ణ ఘంటా కంకణ స్వీకరణలు, ప్రభుత్వ, ఇతర వ్యవస్థల నుంచి అసంఖ్యాక పురస్కృతులు ఆ నట'కమల' వికాసనంలో మూలభాగాలు.

రంగస్థలాన సుదీర్ఘ అనుభవశాలి కమలాదేవి. 27 ఏళ్ల వయసులోనే నాట్యమండలిని స్థాపించి, అనేక సంవత్సరాలపాటు ప్రదర్శనలిస్తూ వచ్చారు. లక్ష్మీకటాక్షం లేకున్నా సరస్వతీ ప్రసన్నత ఉన్న బాలలను చేరదీసి అక్కున చేర్చుకున్న కరుణామయి. ప్రతిభా పాటవాలుంటే సిరిసంపదలు వాటంతట అవే వస్తాయని భరోసా ఇచ్చి, ఎందరెందరో కళాకారుల్ని తయారుచేసి, రంగస్థలికి కానుకగా అందించిన సేవాతత్పరత. అభ్యుదయ భావాలు అంటే ఏమిటి? అవి ఎక్కడ ఉంటాయి? అని ఎవరైనా అడిగితే, అందరి వేళ్లూ ఆమె వైపే చూపిస్తాయి. ఆమెది అతిసాధారణ కుటుంబ నేపథ్యం. రైతు కుటుంబంలో ఎనిమిది మంది తోబుట్టువులు ఆమెకు. ఆ అందరి ప్రేమాదరణ మధ్య పెరిగిన ఆమెకు తండ్రి, సోదరుల్లోని ఒకరు స్ఫూర్తి. గాయకుడైన నాన్న, నటుడైన అన్న వెంట ప్రదర్శనల రిహార్సల్స్‌కు వెళ్లి వస్తూ నాటకాల పట్ల మక్కువ పెంచుకున్నారు. స్వస్థలం కృష్ణా జిల్లా పెడన. అక్కడి నుంచి గుడివాడ చేరి, పద్యగాన విధానాన్ని సంపూర్ణంగా ఆకళింపు చేసుకున్నారు. కొన్నాళ్ల తర్వాత రెండు నాటకాల్లో కీలక పాత్రలు (తులసీదాసు, కృష్ణలీలలు) పోషించారు. అప్పటి ఆమె రూపలావణ్యం, గాత్ర మాధుర్యంతో ఎంతో ప్రాచుర్యం పొందారు. అనంతర పరిస్థితుల్లో మకాం ఏలూరుకు మారింది. అక్కడే తనకంటూ చక్కని నిలకడ ఏర్పడింది.



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

### అచంచల దీక్ష

దేవకి, రాధ, ద్రౌపది, తదితర పాత్రల పరంపర కొనసాగుతుండగానే, కమలాదేవి నటజీవితాన మేలిమలుపు 'శ్రీకృష్ణ తులాభారం'లో కృష్ణ పాత్ర ధారణ. మహిళామణి పురుష పాత్రధరించి కీర్తి గడించడమన్నది ఆనాడు సంచలనమే. ఫలితంగా తన జైత్రయాత్ర సంస్కృతికి మరింత పేరొందిన తెనాలికి చేరుకుంది. ఆ పట్టణంలోని ప్రదర్శనల నిర్వాహక ప్రముఖుడు అబ్బూరి నాగేశ్వరరావుతో వివాహమైంది. కళానైపుణ్యం మరెంతగానో గుబాళించి – కురుక్షేత్రంలో రెండో కృష్ణుడు, బాలనాగమ్మలో కార్యవర్ధి, చింతామణిలో బిల్వ మంగళుడు... ఇలా ఎన్నెన్నో పాత్రలతో తెలుగునాట రికార్డు సృష్టించారామె. పద్యాల ఆలాపనలో తనకు తానే సాటి. పాత్రోచితంగా భాష, భావం, శైలి, వ్యక్తీకరణ, ప్రతిస్పందనలో కూడా అందరికన్నా మిన్నగా రాణించేవారు. స్వరం ఎంతో ప్రస్ఫుటం. సంభాషణల్లో ఏ భావమైనా దృఢంగా పలికేది. ఉదాహరణకు, కృష్ణపాత్రలో 'బావా భీమసేనా!' అంటూ ఆలాపిస్తుంటే ప్రగాఢత వెల్లివిరిసేది. ఏ పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేసి ప్రదర్శించిన నవరస అభివ్యక్తి చిరస్మరణీయం. కమలాదేవి హేమాహేమీల సరసన నటనాభివేశంతో తన నటనా కౌశలాన్ని పరివ్యాపితం చేశారు..

### జైత్రయాత్ర... ఘన పతాక

ఒక్కసారి ఆనాటి వారందరినీ తలపులోనికి తెచ్చుకుందాం. ఎవరికి వారే ఆణిముత్యాలు, నటరత్నాలు. వారంతా ఆమె నటనా వైదుష్యానికి ముగ్ధులై 'మీరు కమలాదేవి కాదు, కమలాకర రావు' అంటుండేవారు. నాటకాలతో జయపతాక ఎగురవేసిన ఆమె చలనచిత్ర రంగంలోను తనదైన బాణీని కనబరిచారు. తెలుగుతో పాటు హిందీ సినిమాల్లోనూ బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారు. నాటకరంగ మహాగ్రంథంలో అబ్బూరి వారికి ప్రత్యేక పుటలు ఎప్పటికీ కేటాయించే ఉంటాయి. కాలవిపరిణామక్రమంలో నాటకాలూ, ఆ సంస్థలూ కనుమరుగైనా, వాటిని ఆనాడు వెలిగించిన కళామూర్తులందరూ సదా భవ్యచరితులే.

### వనితాలోక కిరణం

కమలాదేవి సమాచారం అలనాటి పుస్తకాల్లో మాత్రమే నిక్షిప్తం కావడం కాదు..నేటి పాఠ్య గ్రంథాల్లో చోటు సంపాదించుకోవాలి. ఆ ప్రతిభా వ్యుత్పత్తులు, రంగస్థల కళాకారుల బృందాల స్మృతి పథంలో మిగిలిపోవడం కాదు..తీపి గుర్తులుగా రూపొంది కళామతల్లి కంఠహారంగా వెలుగులీనాలి. పురుషపాత్ర ధారణలో స్త్రీల అఖండ ప్రభకు మారు పేరుగా అబ్బూరి కమలాదేవి చరిత్రకర్త. ★

నవంబర్ 5 విశిష్ట ద్వాదశి 'క్షీరాబ్ధి'

# క్షీరసాగర మథనం ఈ తిథినే..



హరిహర అభేదానికి చిహ్నం కార్తికం. శివకేశవులకు ప్రీతి పాత్రమైన ఈ మాసంలో శుద్ధ ఏకాదశి, ద్వాదశులను అత్యంత పుణ్యతిథులుగా పరిగణించి, భక్తిశ్రద్ధలతో అర్చనాదులు నిర్వహిస్తారు. ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) నాడు' పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్లిన శ్రీ మహావిష్ణువు కార్తిక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటారు. దానినే 'ఉత్థాన' ఏకాదశి అని వ్యవహరిస్తున్నారు. ఇది, యోగసాధకులకు నక్షత్రమండలం నుంచి భగవద్భక్తి తరంగాలు శరీరంలో ప్రవేశించి ఆత్మను మేల్కొపే కాలమని, శ్రీమన్నారాయణుడు యోగనిద్ర నుంచి మేల్కొవడంలోని అంతరార్థం ఇదేనని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఉత్థాన ఏకాదశినాడు పూజాది కాలు నిర్వహించి, ఉపవాసదీక్ష పాటించిన వారు మరునాడు ద్వాదశినాడు విష్ణువును అర్చించి ప్రసాదం స్వీకరిస్తారు.

**క్షీరాబ్ధి ద్వాదశి**

కార్తిక శుద్ధ ద్వాదశిని క్షీరాబ్ధి ద్వాదశి లేదా చిలుక ద్వాదశి అంటారు. దేవదానవులు అమృత సాధన కోసం చేపట్టిన క్షీరసాగర మథనం ఈ రోజునే ముగిసిందని పురాణం చెబుతోంది. సాగర మథనంలో హాలహలం, కామధేనువు, కల్పవృక్షం, ఉచ్ఛైశ్రవం 'ఐరావతం, పుండరీకం, వామనం, కుముదం, అంజనం, పుష్పదంతం, సార్వభౌమం, సుప్రతీకం' అనే అష్టదిగ్గజాలు, కౌస్తుభమణి ఉద్భవించిన తరువాత శ్రీమహాలక్ష్మి అవతరించారు. దేవదానవులు అమృతం కోసం కలహిస్తుండగా శ్రీహరి జగన్మోహినిగా అవతరించి దానిని పంచాడు. అందుకే విష్ణ్వాలయాలలో ఆ రోజున స్వామిని మోహినీ రూపంలో అలంకరించి క్షీరసుగంధ ద్రవ్య మిళితమైన దానిని (అమృతం) ప్రసాదంగా పంచుతారు. శ్రీమహాక్ష్మిని హరి ఈ తిథినాడే పరిణయమాడారు. అప్పటి నుంచి ఏటా ఆ తిథి నాడు లక్ష్మీనారాయణుల కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జగజ్జననికి 'క్షీరాబ్ధి కన్యకకు శ్రీ మహాలక్ష్మికిని నీరజాలాయకును నీరాజనం' అని నీరాజం పట్టారు పదకవితా పితామహుడు అన్నమాచార్య.

పీఠాధిపతులు, పరివ్రాజకులు, యోగులు, మునులు చాతుర్మాస్యదీక్షను ఈ తిథి నాడే విరమిస్తారు కనుక 'యోగీశ్వర ద్వాదశి' అని, అత్యంత పుణ్యప్రదమైనది కావడంతో 'పావన ద్వాదశి' అని, శ్రీ మహావిష్ణువు లక్ష్మీసమేతంగా బృందావనం చేరిన తిథి కాబట్టి 'బృందావన ద్వాదశి' అని వ్యవహరిస్తున్నారు.

ఈ ద్వాదశి పూజలను దేశంలోని వివిధ ప్రాంతాలలో ఒక్కొక్క విధంగా నిర్వహిస్తారు. ఉదాహరణకు, తెలుగునాట ఆ రోజు సాయంవేళ తులసికోటలో కాయలతో కూడిన ఉసిరి కొమ్మను ఉంచి పూజిస్తారు. ఉసిరిని విష్ణు స్వరూపంగా, తులసిమొక్కను లక్ష్మీస్వరూపిణిగా (ఆ భావనతోనే వన భోజనాలను ఉసిరి చెట్టు నీడలో ఆరగిస్తారు) భావించి పూజిస్తారు. ఉసిరి కొమ్మను తులసి మొక్క పక్కన ఉంచి దీపారాధన చేస్తారు. మహారాష్ట్రలో శ్రీకృష్ణ విగ్రహానికి, తులసి మొక్కకు పెళ్లి చేస్తారు. తులసి మొక్క మొదట్లో చెరకు ముక్క ఉంచి, పసుపుతో తడిపిన వస్త్రాలు, గాజులు వంటివి తులసి మొక్కకు కడతారు.

ఈ మాసంలో ప్రత్యేకించి, శుద్ధ ద్వాదశినాడు అంబరీష గాథను పారాయణం చేయాలని పెద్దలు చెబుతారు. దీనికి నేపథ్యాన్ని పరిశీలిస్తే, దుర్వాసముని అంబరీషుడిపై రాక్షసుడిని ప్రయోగించగా అంబరీషుడు విష్ణువును ప్రార్థించడంతో, ఆయన వదిలిన సుదర్శనం ఆ మునిని వెంటాడుతుంది. దాంతో శరణుకోరిన మునితో 'తాను సయితం చక్రాయుధాన్ని ఉపసంహరించలేన'ని హరి చెప్పగా, ముని తరపున అంబరీషుడే ప్రార్థించడంతో సుదర్శనం శాంతిస్తుంది. భగవంతుడి కంటే, ఆయన దివ్యాయుధుల కంటే భక్తి భావనే గొప్పదని చాటే ఈ గాథను ఏకాదశినాడు చోటు చేసుకుంది. ఉపవాసదీక్ష మరునాడు అంబరీష కథను పారాయణం చేయాలని, అలాంటి వారికి ఎలాంటి కష్టాలు కలగవని, విష్ణుసాయుజ్యం కలుగుతుందని దుర్వాసుడు వరమిస్తాడు.


**తిరుమలలో కైశిక ద్వాదశి**

తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి క్షీరాబ్ధి ద్వాదశి నాడు నిర్వహించే ఉత్సవాన్ని 'కైశిక ద్వాదశి ఆస్థాన' ఉత్సవం అంటారు. తిరుమలేశుడు మూలమూర్తిగా, మలయప్పస్వామిగా, భోగ, ఉగ్ర, కొలువు శ్రీనివాసమూర్తులుగా అర్చనలు అందు కుంటున్న సంగతి భక్తకోటికి విదితమే. ఎన్నడూ గర్భాలయం దాటి వెలుపలికి రాని ఉగ్ర శ్రీనివాస మూర్తి ఒక్క కైశిక ద్వాదశి నాడు మాత్రం సూర్యోదయానికి పూర్వమే (ఉదయం 4.30-5.30) గర్భాలయం నుంచి శ్రీదేవిభూదేవి సమేతంగా బయలుదేరి నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. తిరిగి ఆలయానికి చేరిన తరువాత ఆయనకు నైవేద్యం సమర్పించి, కైశిక ద్వాదశి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయంలో స్వామి వారికి సుప్రభాతం, తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

ద్వాదశి నాడు క్షీరాబ్ధి వ్రతాన్ని ఆచరించి, విష్ణుస్వరూపమైన ఉసరిక కొమ్మకు, తులసికి కల్యాణం చేస్తారు.

**'కార్తీకే తులసీపత్రం విష్ణవే యోదదాతి చ**
**గవామయుతదానస్య ఫలమాప్నోతి నిశ్చితమ్'**

(కార్తికంలో తులసితో విష్ణువును అర్చిస్తే, పదివేల ఆవుల దానం చేసిన పుణ్య ఫలం దక్కుతుంది) అని బ్రహ్మపురాణం చెబుతోంది. ★



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్

# అనుచిత వైఖరితో

వైకాపా ప్రభుత్వం అరాచక పాలనకు ప్రజలంతా తీవ్రంగా మండి పడుతున్నారు. అధికారం వచ్చింది లగాయతు ఆ పార్టీ నాయకులు వనరులను దోచుకుంటూ, అవినీతికి పాల్పడుతున్నారని, అదేమని ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ, పోలీసులతో అక్రమ కేసులు పెట్టించి హింసిస్తున్నారని ప్రజలు, రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. స్థానిక, ఉప ఎన్నికల్లో ఇతర పార్టీలు పోటీ చేయకుండా అడ్డుకుని, దొంగ ఓట్లతో గెలుస్తూ ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు అమరావతి రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలను ప్రభుత్వం రెచ్చగొడుతోంది. డ్వాక్రా మహిళలు, కళాశాలలపై ఒత్తిడి తెచ్చి జనాలను తరలించి అప్పటికప్పుడు సమావేశం ఏర్పాటు



చేసింది. కృష్ణా జిల్లాకు చెందిన మాజీ మంత్రి కొడాలి వేంకటేశ్వరరావు ( నాని), రాయలసీమకు చెందిన మంత్రి రోజా, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తదితరులు అమరావతిపై విద్వేషాన్ని వెళ్లగక్కారు. వర్షం, కార్యకర్తలు స్వచ్ఛందంగా రాకపోవడంతో ఈ సభ విజయవంతం కాలేదు. అదే రోజు విశాఖ పర్యటనకు వెళ్లిన పవన్‌కల్యాణ్‌ను ఆంక్షల పేరుతో హోటల్ గదికే పరిమితం చేయడం వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డుకోవడంగా జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అనే ప్రశ్న ఉదయిస్తోంది.

**ప్రాంతీయ విద్వేషాలు**

వైకాపా ప్రభుత్వం వికేంద్రీకరణ అంటూ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో ప్రాంతాలు, ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తోంది. నాడు ప్రతిపక్ష నేత హోదాలో రాజధానిగా అమరావతికి మద్దతిచ్చిన వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ప్రజలు, పార్టీలు ఆరోపిస్తున్నాయి. అమరావతి రాజధానిపై జగన్ మొదటి నుంచి మొండి వైఖరితో ఉన్నారు. అధికార పక్షంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించపోగా మూడు రాజధానుల పేరిట రాష్ట్రంలో ప్రాంతీయ విభేదాల్ని సృష్టిస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న విశాఖ నగరంలో అలజడులు సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మూడు రాజధానులకు మద్దతుగా విశాఖలో నిర్వహించిన గర్జనకు ఏ మాత్రం స్పందన లేదు. అధికార పార్టీ ఏర్పాటు చేసిన జేఏసీలో వైసీపీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆ పార్టీ శ్రేణులే ఉన్నాయి. జగన్ భజన చేసేవారే ఆ సభకు హాజరయ్యారు. సీనియర్ మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, రాజధానిపై చేస్తున్న వ్యాఖ్యలు ఏ మాత్రం సముచితంగా లేవు. అమరావతిని రాజధానిగా ప్రకటించిన సమయంలోనూ, రైతులు భూములిచ్చిన సమయంలోనూ ఎందుకు స్పందించలేదు?

**నాటి ఒప్పు నేడు తప్పా?**

రాష్ట్ర విభజన తరువాత 2014లో అమరావతిని రాష్ట్ర రాజధానిగా అప్పటి ప్రభుత్వం శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టగా, ప్రతిపక్ష వైకాపా దానికి సంపూర్ణ మద్దతును తెలిపింది. రాజధాని నిర్మాణానికి దాదాపు 34 వేల ఎకరాల భూములను ఆ ప్రాంత రైతాంగం త్యాగం చేసింది. ఎలాంటి నష్టపరిహారం ఆశించకుండానే రైతులు తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారు. అత్యంత విలువైన తమ వ్యవసాయ భూములలో కేవలం నాల్గవ వంతు మాత్రమే వారు తీసుకునేందుకు అంగీకరించారు. ప్రపంచంలో ఇలాంటి రైతుల త్యాగం మునుపెన్నడూ జరగలేదు. రాజధాని నిర్మాణానికి 2017 అక్టోబరు 22న ప్రధాని నరేంద్ర



మోదీ భూమి పూజ చేయగా, సుమారు రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చుతో నాటి తెలుగుదేశం ప్రభుత్వం వివిధ నిర్మాణాలను పూర్తి చేసింది. వాటిలో సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ ఉద్యోగుల నివాస భవనాలు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి సౌకర్యాలు, వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. 2019లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడు రాజధానుల బిల్లును ప్రవేశ పెట్టగా, ఆ ప్రకటనను వ్యతిరేకిస్తూ, అమరావతి రైతులు, మహిళలు ఉద్యమాన్ని ప్రారంభించారు.

**వికేంద్రీకరణ అంటే రాజధాని మార్పు కాదు**

అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ రాజధానిని మార్చే ప్రయత్నాలను వైకాపా ప్రభుత్వం ప్రారంభించింది. పారిశ్రామికంగా తప్ప రాజధానుల మార్పిడితో అభివృద్ధి సాధ్యం కాదు. కాని రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల నుంచీ ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. ఈ ప్రభుత్వంలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని, కేంద్ర ప్రభుత్వం నిర్మించే రహదారులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రహదారిని వేయలేదని, కనీసం పాడైన వాటినైనా బాగు చేయించలేదని నిరసన వ్యక్తమవుతోంది.

విశాఖ – చెన్నై పారిశ్రామిక నడవా, శ్రీకాళహస్తి – బెంగళూరు పారిశ్రామిక నడవా, కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్సు, ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక నగరం ఏర్పాటుకు కేంద్రం అనుమతులు మంజూరైన పనుల్లో పురోగతి లేదు. వాటికి కావలసిన స్థలసేకరణ, మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయలేదు. శ్రీకాళహస్తి – నడికుడి, కాకినాడ – నరసాపురం కోనసీమ రైల్వేలైను ఏర్పాటుకు తన వంతు నిధులను కూడా సమకూర్చడం లేదు. పోర్టులు, బోధనాసుపత్రుల నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తేలిగ్గా తీసుకుంటోంది. ప్రధాని ఆవాస్ యోజన కింద పేదల కోసం ఇళ్ల నిర్మాణానికి తన వాటా ఇచ్చేందుకు రాష్ట్రం సుముఖంగా లేదు. అభివృద్ధి కార్యక్రమాలకు రూపాయి కూడా ఖర్చు చేయకుండా రాజధానులను మారుస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు.

**పాదయాత్ర నుంచి దృష్టి మళ్లింపు యత్నం**

రాజధాని రైతులు చేస్తున్న పాదయాత్రలతో వచ్చే ఒత్తిడిని నుంచి దృష్టి మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానులు మళ్లీ తెరపైకి తెచ్చింది. అందులోని సాధ్యాసాధ్యాలు మాత్రం ఆలోచించకుండా, ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొడుతోంది.

# ప్రజాస్వామ్య హననం



తురగా నాగభూషణం

రాజధాని రైతులను ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించ కుండా అడ్డుకుంటామని,అందుకు ఆ ప్రాంత ప్రజలు కూడా ముందుకు రావాలని స్వయంగా రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు, గుడివాడ అమర్నాథ్, బొత్స సత్యనారాయణ రెచ్చగొట్టారు. యాత్ర ప్రారంభం నుంచి అధికారపక్షం నాయకుల అసభ్య మాటలతో అడుగడుగునా అడ్డంకులు. రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ తమ భౌతిక దాడులు చేసినట్లు రైతులు ఆరోపించారు.

**పాదయాత్రకు తాత్కాలిక విరామం**

దాడులు, దౌర్జన్యాలు, ఆంక్షలు, వేధింపులు, అడ్డగింపుల మధ్య అమరావతి–అరసవల్లికి 40రోజుల పాటు కొనసాగిన అమరావతి రైతుల మహా పాదయాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. గుర్తింపు కార్డులు ఉన్న రైతులే పాదయాత్రలో పాల్గొనాలని పోలీసులు పేర్కొనడంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం రూరల్ మండలం చోడవరం బైపాస్ రోడ్డులో రాజధాని రైతులు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసుల వేధింపులు, వైసీపీ శ్రేణుల అరాచకాలు, అనుచిత ప్రవర్తనతో మహిళా రైతులు మానసిక క్షోభకు గురయ్యారంటూ పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటిస్తున్నట్టు అమరావతి జేఏసీ నేతలు ప్రకటించగా, వైకాపా నాయకులు పండుగ చేసుకున్నారు.

ఇవన్నీ ప్రాంతాలు, మనుషుల మధ్య చిచ్చుపెట్టే పనులే. ఏ ప్రభుత్వమైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి ప్రయత్నిస్తుంది. కాని వైకాపా ప్రభుత్వం అందుకు భిన్నంగా కొత్త సమస్యలు సృష్టిస్తోంది. రాజకీయ నిరుద్యోగులు తెచ్చిన వేర్పాటువాద పుణ్యమా అని ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం ప్రారంభమై చివరికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. ఇప్పుడు ఏపీలో కూడా వైకాపా పుణ్యమా అని వేర్పాటువాదం ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర, మధ్యాంధ్ర, రాయలసీమల పేరుతో ఉద్యమాలు ఏర్పడి రాష్ట్రం రావణకాష్ఠంగా మారే ప్రమాదం ఉంది. ఇది రాష్ట్ర విచ్ఛిన్నానికి కారణం కావచ్చు.

**స్వయం కృతం...**

రాజధాని రైతులపై అక్కసుతో వికేంద్రీకరణ అంటున్న ప్రభుత్వం తన గొయ్యి తానే తవ్వు కుంటోంది. ఒక రాజధానినే నిర్మించే శక్తిలేనప్పుడు మూడు రాజధానుల నిర్మాణం ఎలా సాధ్యమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నో హామీల అమలు కాకపోవడంపై వివిధ వర్గాల వారు ఇప్పటికే తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం, సకాలంలో పంటల బీమా చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. పేదలకు 25 లక్షల ఇళ్లు మంజూరైనా వాటిని కట్టే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి లేదు. మరోవంక పూర్తయిన ఇళ్లను అప్పగించడం లేదని లబ్ధిదారులు ఆగ్రహంతో ఉన్నారు.అదుపు తప్పిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు,ఆస్తి పన్నుపెంపు, చెత్తపై పన్ను.. లాంటి వాటితో ఆర్థిక భారంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దాదాపు అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రాంతీయ విద్వేషాలు కూడా సృష్టిస్తోంది. అభివృద్ధి మాట దేవుడెరుగు ఇప్పుడు శాంతిభద్రతలు కూడా కోల్పోయి రాష్ట్రం రావణ కాష్ఠంగా మారుతోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

## జాగృతి నిర్వహించిన స్వర్గీయ ఎం.డి.వై. రామమూర్తి స్మారక

## నవలల పోటీ ఫలితాలు



ఎం.డి.వై.రామమూర్తి
జననం :
1934 మే 1
మరణం :
2018 సెప్టెంబర్ 13

ఈ నవలల పోటీకి మంచి స్పందన వచ్చింది. మా ఆహ్వానం మేరకు పోటీలో పాల్గొన్న రచయితలు, రచయిత్రులకు ముందుగా ధన్యవాదాలు. మేం ప్రకటించినట్టుగానే రెండు నవలలను ప్రథమ, ద్వితీయ బహుమతుల కోసం న్యాయమూర్తులు ఎంపిక చేశారు.

ప్రథమ బహుమతి
**వరాహమిహిర**
రచన: పాలంకి సత్య

ద్వితీయ బహుమతి
**మహాసంకల్పం**
రచన: పి. చంద్రశేఖర ఆజాద్

**విజేతలకు అభినందనలు. ఈ నవలలను జాగృతిలో వీలు వెంబడి ప్రచురిస్తాం.**



# అమితబలశాలి హలధారి

బలరాముడు స్వయం భగవానుడు శ్రీకృష్ణుడికి అగ్రజుడు. శ్రీమహావిష్ణువు శ్వేతతేజస్సు అంశంగా అవతరించాడు. ఆయన ఆయుధం నాగలి. గొప్ప వీరుడు, బలవంతులలోనూ శ్రేష్ఠుడు కనుక బలదేవుడు అన్నారు. 'రామ'శబ్దానికి గల సుందరం అనే అర్థాన్ని బట్టి బలరాముడయ్యాడు.

'నీ సోదరి దేవకి అష్టమ గర్భసంజాతుడి వల్ల నీకు ప్రాణాపాయం ఉంద'న్న ఆకాశవాణి హెచ్చరికతో కంసుడు తన సోదరి దేవకిని, బావ వసుదేవుడిని చెరసాలలో బంధించాడు. దేవకీదేవి ఏడో గర్భం బలరాముడు. శ్రీమహావిష్ణువు తన మాయతో ఆమె గర్భస్థ పిండాన్ని ఆకర్షించి వ్రేపల్లెలోని రోహిణీదేవి గర్భంలో ప్రవేశపెట్టాడు. అలా గర్భమార్పిడి జరగడం వల్ల బలరాముడికి సంకర్షణుడు అనే పేరు వచ్చింది.

బలరాముడు ఆదిశేషుని అవతారం కనుక ఆయనలా సహజసిద్ధంగా కోపిష్ఠిగా కనిపించి నప్పటికీ దయామయుడు. శ్రీకృష్ణునికి అన్నివేళలా తోడుగా ఉన్నవాడు. భారత, భాగవతాలలో శ్రీకృష్ణుడి ప్రస్తావన వచ్చిన కొన్ని సందర్భాలలో బలరాముడిని గురించి కూడా కొన్ని వివరణలు, కథలు కనిపిస్తాయి. వ్రేపల్లెలో ధేనుకాసురుడు, ప్రలంబాసురుడు, మణిగ్రీవుడు తదితర రాక్షసులను సంహరించాడు. ఈయన భార్య పేరు రేవతీదేవి. నాగలి, రోకలి ఆయన ప్రధాన ఆయుధాలు. ఆయన జెండాపై తాటిచెట్టు గుర్తు ఉంటుంది. బలరాముడు ఎప్పుడూ నీలం రంగు వస్త్రాలనే ధరిస్తుంటాడు.

తమ్ముడు శ్రీకృష్ణుడిలాగే పాండవులంటే కొంత ఆదరాభిమానాలు ఉన్నా కౌరవులలో దుర్యోధనుడంటే చాలా ఇష్టమని భారత కథా ఘట్టాల వల్ల తెలుస్తుంది. తీర్థయాత్రలో భాగంగా అర్జునుడు యతి వేషంలో తన పట్టణానికే వచ్చి తన తమ్ముడు కృష్ణుడి సహకారంతో ప్రియసోదరి సుభద్రను పరిణయమాడడాన్ని సహించలేకపోయాడు.

**గదాయుద్ధ ప్రవీణుడు**

గదాయుద్ధంలో బలరాముడు గొప్ప ప్రావీణ్యాన్ని సంపాదించాడు. భీముడు, దుర్యోధనుడు ఇద్దరూ ఈయన దగ్గర గదాయుద్ధ విద్యను నేర్చుకున్నారు. విశేషించి పాండవులు వనవాసానికి వెళ్ళినప్పుడు భీముడిని జయించాలన్న లక్ష్యంతో దుర్యోధనుడు ఈయన దగ్గర గదాయుద్ధంలో మెళకువలు నేర్చుకున్నాడు. అయితే దుర్యోధనాదులంటే అభిమానం ఉన్నప్పటికీ కురుక్షేత్ర యుద్ధ సమయంలో వారికి మద్దతుని ఇవ్వలేకపోయాడు. ఇరుపక్షాలు తనకు సమానమేనంటూ ఏ పక్షానికి ఎలాంటి సహాయం చేయకుండా తటస్థ వైఖరి అవలంబించి యుద్ధ సమయంలో

❋ తాత్వికత ❋

# అత్యాశ



అతనొక రాజు. తన రాజ్యం సరిహద్దులను విస్తరించుకుంటూ పోవాలన్నది అతని ఆశ. అందులో భాగంగా అతను మొదటి ఘట్టంగా పొరుగు దేశంపై యుద్ధానికి తలపడాలనుకున్నాడు. ఆ క్రమంలో తను తన సైనిక బలగాన్ని పెంచుకుంటూపోయాడు. సరే..యుద్ధం ఎప్పుడు మొదలుపెట్టాలా? అని ఆలోచిస్తూ గుర్రమెక్కి నగర సంచారానికి బయలుదేరాడు.

దారిలో ఓ చోట ఓ చెట్టుకింద ఒక సాధువు భిక్షాపాత్రతో కనిపించాడు. దిగిన రాజు ఆ సాధువు ఎదుట నిల్చుని, 'స్వామీ! నేను ఈ దేశపు రాజుని. ఇంకొన్ని రోజుల్లో ఇరుగు పొరుగు రాజ్యాలు నా ఏలుబడిలోకి రాబోతున్నాయి' అన్నాడు.

'అలాగా?' అన్నాడు సాధువు చాలా మామూలుగా.

'అవును, నా దేశంలో ఎవరూ ఇలా భిక్షపాత్రతో కనిపించకూడదు' అన్నాడు రాజు.

'అలాగైతే...' అని చెప్పబోతున్న సాధువును అడ్డుకుని, 'మీకు ఏం కావాలో కోరుకోండి. ఇస్తాను' అన్నాడు రాజు..

సాధువు ఓ నవ్వు నవ్వాడు.



తీర్థయాత్రలకు వెళ్లాడు. నలభయ్ రెండు రోజుల తరువాత భీమదుర్యోధనుల గదాయుద్ధం నాటికి తిరిగి వచ్చాడు. ఆ యుద్ధంలో భీముడు దుర్యోధనుడి తొడలు విరగగొట్టడం గదాయుద్ధ నీతికాదని నిరసన, ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. అయితే మైత్రేయ మహర్షి శాపంతో పాటు ద్రౌపదీ వస్త్రాపహరణ సమయంలో భీమ ప్రతిజ్ఞ ఫలితమే ఇదని శ్రీ కృష్ణుడు గుర్తుచేసి సర్దిచెప్పడంతో కొద్దిగా బాధపడుతూనే వెళ్లాడు.

కురుక్షేత్ర సంగ్రామం తరువాత కొద్ది కాలానికే మహర్షుల శాపం వలన యదువంశం నాశనమైంది.

ఒకనాడు బలరాముడు, శ్రీకృష్ణుడు అరణ్యానికి వెళ్లారు. బలరాముడు ఓ చెట్టుకింద కూర్చొని ధ్యానంలో నిమగ్నమైనప్పుడు ఆయన నోటినుంచి ఒక తెల్లటి సర్పం బయటకు వచ్చి పడమటి సముద్రంలో లీనమైంది.

ధర్మరక్షణ, దుష్టశిక్షణలో శ్రీకృష్ణభగవానునికి తోడుగా ఉండి తన కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించి స్వామి సేవక సంబంధాన్ని నిర్వచించినవాడు బలరాముడు.

**పంతానికి పెట్టింది పేరు**

ముక్కుసూటి మనస్తత్వం గల బలరాముడికి మాటపట్టింపు, పట్టుదల ఎక్కువని పురాణాలనుబట్టి తెలుస్తుంది. దుర్యోధనుడి పుత్రిక వివాహ విషయంలో దుర్యోధనాదులతో జరిగిన వాగ్వాదానికి ఆగ్రహించి తన హలాయుధంతో హస్తినాపురాన్ని పెకిలించి యమునలో కలిపేందుకు యత్నించగా, భయభ్రాంతులైన కౌరవులు పాదాక్రాంతులు కావడంతో శాంతించాడట. దీనికి నిదర్శనంగా ఢిల్లీ నగరం దక్షిణం వైపునకు వంగి ఉంటుందని చెబుతారు. జల విహారానికి నిరాకరించిన యమునపై ఆగ్రహించి నాగలితో యమునను లాగగా వ్రేపల్లె, మధుర, బృందావనం ప్రాంతాలలో నది మూడు పాయలుగా చీలిందని, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా నాగావళి నది ఆవిర్భావానికి ఆయనే కారణమని, ఆ నదీతీరంలో పంచలింగాలను ప్రతిష్ఠించాడని పురాన కథనం. ★



'ఎందుకు నవ్వుతున్నార'ని అడిగాడు రాజు.

'నీవల్ల కాలేనిదంతా ఇస్తానని ప్రమాణం చేయకు' అన్నాడు సాధువు.

ఆ మాట రాజుకి అవమానంగా అనిపించి 'మీరు నాతోపాటు నా ఆస్థానానికి రండి...' అని సాధువును బలవంతంగా గుర్రమెక్కించుకుని తీసుకు వెళ్లాడు.

'ఇప్పుడు చెప్పండి మీకేం కావాలి' అన్నాడు రాజు.

సాధువు తన భిక్షాపాత్రను చూపుతూ 'దీని నిండా బంగారు నాణాలు కావాలి' అన్నాడు.

'ఇంతేనా! ఎవరక్కడ.. బంగారు నాణాలను తీసుకురండి...' అని ఆజ్ఞాపించాడు రాజు.

ఓ నౌకరు ఓ పళ్లెం నిండా బంగారు నాణాలు తీసుకురాగా, రాజు వాటిని సాధువు భిక్షపాత్రలో కుమ్మరించాడు. పోస్తున్న కొద్దీ నాణాలు లోపలకు పోతూనే ఉన్నాయి. అలా దాదాపు పది పన్నెండు పళ్లాల నాణాలు కుమ్మరించిన రాజు విస్తుపోయాడు. ఆయన గర్వం తలవంచింది. సాధువు పాదాలపై పడి క్షమాపణను వేడుకున్నాడు.

అనంతరం సాధువు 'రాజా! ఈ భిక్ష పాత్రను నువ్వే కాదు, ఇంకెవరూ నింపలేరు. ఇది సాధారణమైన భిక్షా పాత్ర కాదు' అన్నాడు.

'మరి...' ఆశ్చర్యపోయాడు రాజు.

'ఇది... అత్యాశతో బతికి చనిపోయిన ఓ మనిషి పుర్రె ఇది' సమాధానమిచ్చాడు సాధువు. ఇలా ఓ కథ వాడుకలో ఉంది. ★



# ఆనందమఠ్ 7

"కోతీ! ఎవరైతే నీకేం?"

"పిల్లను నాకు ఇచ్చివేయి."

"ఏం చేస్తావు?"

"పాలుపడతాను. ఆడిస్తాను. అన్నీ చేస్తాను" ఇలా చెప్పుతూ చెప్పుతూ నిమీ (ఆ యువతి పేరు) కన్నీళ్లు ఒత్తుకుంది. ముఖంమీదికి నవ్వు తెచ్చుకుంది.

"నీవు పిల్లను తీసుకు ఏం చేస్తావు? నీకే ముందు ముందు పిల్లలు కలుగుతారుకదా!"

"పుడితే పుడతారు. నాకుమాత్రం ఈ పిల్లను ఇచ్చివేయి. కావాలంటే, తరువాత తీసుకు పోదువు గానిలే!"

"సరే, నీ దగ్గరే వుంచుకో పిల్లను. ఈ పిల్లతో సతమతమయిపో! నేను అప్పుడప్పుడు వచ్చి చూచి పోతూ వుంటాను. ఈ పిల్ల కాయస్తుల అమ్మాయి. నేనిక వెడుతున్నాను."

"అన్నా! ఏమన్నా తినవూ? సమయం అయింది గదా! భోజనం చేసి వెడుదువుగాని."

''అయితే త్వరగా వడ్డించు'' అన్నాడు జీవానందుడు.

నిమీ చక చక విస్తరివేసి భోజనం వడ్డించింది. విస్తట్లో పదార్థాలన్నీ చూచి జీవానందుడు "దేశ మంతటా కరువుందిగాని, మీ గ్రామంలో లేదు" అన్నాడు.

"ఇక్కడా ఉంది. కాని మేం ఇద్దరమే కనుక జాగ్రత్తగా పొదుపుగా ఉండగలుగుతున్నాం."

"మీ ఆయన ఎక్కడ?"

"రెండు మూడు సేర్ల బియ్యం సంచిలో పోసుకుని వెళ్లారు ఎవరికో ఇవ్వాలని."

జీవానందుడు తృప్తిగా భోజనం చేశాడు. ముందు నిమాయామణి తన వంతు భోజనం అన్నకు వడ్డించింది. తరువాత భర్త వంతు కూడా వడ్డించింది. ఇంక అన్నం అయిపోయింది. పనసపండు ముందు ఉంచింది. దానిని గూడా పుచ్చుకున్నాడు జీవానందుడు. తరువాత ఇంకేం కావాలని అడిగింది నిమాయి. ఇప్పటికి చాలు, అంటూ జీవానందుడు మంచినీళ్లు త్రాగాడు.

"అన్నా! ఒకమాట చెబుతాను, వింటావా?" అంది నిమాయిమణి, అనునయంగా.

"ఏమిటది?"

"నీవు వింటానంటే చెపుతాను."

"వింటానన్నానుగా. చెప్పు, వేధించక."

''ఒకమారు వదినను పిలుచుకువస్తాను. సముదాయించి వెళ్లు."

జీవానందుడు నిమాయిని కొట్టటానికా అన్నట్టు చేయి పైకి ఎత్తాడు. "ఇదిగో ఆ పాపాయిని ఇట్లా ఇవ్వు. ఛీ! పాపిష్టిదానా!" చాలా కోపం తెచ్చుకున్నాడు జీవానందుడు. "ఇంకోసారి ఇలాంటి కూత కూశావా, నీ ఇంట్లో ఎంగిలి కూడా పడను. నీ వరస చూస్తు న్నాను కదా! ఎప్పుడు నీవు నాతో ఏది మాట్లాడ కూడదో అదే మాట్లాడతావు. తేగూడని ప్రస్తావనే తెస్తావు. నీవు కోతివి. నీతో ఏమీ మాట్లాడగూడదు. అటువంటి మాటలు నాముందు తీసుకు రావద్దని ఇదివరకే చెప్పానా లేదా?"

"మంచిది. నేను పాపిష్టిదానినే అనుకో అన్నా! నేను వదినను పిలుచుకు వస్తాను."

"పిలుచుకురా, నేను వెళ్లిపోతున్నాను" ఈ మాట అని ద్వారం చెంతకు పరుగుతీశాడు జీవానందుడు.

నిమాయీ కూడా పరుగునవచ్చి అతడికి అడ్డంగా నిలువబడింది. "నను చంపి బయటకు వెళ్లు, అన్నా! నేడు వదినను పలుకరించకుండా నీవు ఇక్కడి నుండి వెళ్లిపోవటానికి వీలు లేదు" అంది కోపకంఠంతో. మళ్లీ ఆమే అన్నది. "నేను దుష్టురాలినే కావచ్చు. ఆ సంగతులన్నీ అలా ఉంచు. మీ ఆవిడను పిలుచుకువస్తాను. ఇక్కడ నిన్నొకసారి చూసు కుంటుంది. మళ్లీ నువ్వు ఆశ్రమానికి వెళ్లే ముందు ఆమెను ఒక్కసారి చూడాలని నా కోరిక."

"లేదు, నేను వెళ్లాలి. నేను వెళ్లిపోవాలి." అని మరొక ముందడుగు వేశాడు జీవానందుడు. నిమి ఇక ఆలస్యం చేయకుండా తలుపు దగ్గరకు వెళ్లి తలుపు గడియపెట్టి దానికి అనుకుని జీవానందునికి అభిముఖంగా నిలిచింది. నిష్ఠూరంగా ఇలా అన్నది. "నీవు బయటకు వెళ్లాలంటే నన్ను చంపి కదలాలి. నీ భార్యను నువ్వు ఒక్కసారి చూసిన తరువాతే బయటకు అడుగు పెట్టగలవు!"

"మనుష్యులను చంపివేయడం నాకేం పెద్ద విషయం కాదు. దేశ విరోధులను చాలామందిని నేను చంపేశాను తెలుసా?"

నిమాయి కోపం మరింత అయింది. "అంటే నేను భయపడి పోతాననుకున్నావా? నేనూ నీ తండ్రికి కుమార్తెనే, నేనేం తక్కువ తిన్నాననుకుంటున్నావా? మనుష్యులను చంపివేయడం నీవో ఘనకార్యంలా భావిస్తునావు కాబోలు. నన్నూ చంపి నీ కీర్తిని పెంచుకో. ఓహో, ఓహో ఏమి పరాక్రమం! ప్రతాప మంటే నీదేనయ్యా!" కసురుతూ అంది.

జీవానందుడు నవ్వు ముఖంతో "సరే, ఆ అమ్మాయిని పిలువు. కాని ఇటువంటి మాట ఇకముందు ఎప్పుడైనా అన్నావో!...జాగ్రత్త!" అన్నాడు.

నిమీ దగ్గరలోనే వున్న మరొక పాకలోనికి వెళ్లింది. ''వదినా! తొందరగా రావాలి!'' అని అరిచింది.

"ఏమిటా తొందర? అన్నగారు నిన్ను కొట్టారా? దెబ్బలకు నూనె రాయమంటావా?" అంది ఆ



పాకలోని యువతి. ఆమె చిరిగి పేలికలైపోయిన చీర కట్టుకుంది. జుట్టు విరియబోసుకుని ఉంది. “అవును. ఇంట్లో నూనె ఉందా?” .

నిమీ నూనెసీసా తీసుకొని, చేతులలో నూనె వేసుకొని వదినగారి కేశాలకు రాసింది. ఆమె నివ్వెరపోయి “నీకేమైనా పిచ్చి పట్టిందా ఏమిటి?” అంది.

“త్వరగా బయలుదేరు.” ఏమిటో చూద్దామని ఆ యువతి కూడా బయటకు వచ్చింది. “అన్న వచ్చాడు. నిన్ను పిలిచాడు” అని చెప్పింది నిమీ నింపాదిగా.

“వారు పిలిస్తే ఈ అలంకారాలన్నీ ఎందుకు? ఇలాగే వస్తాను”. ఆమె ఆఖరుకు చిరుగుల చీర కూడా మార్చుకోలేదు. ఇద్దరూ కుటీరం నుండి వెలికి వచ్చారు. నిమాయి ఆమెను తీసుకొని ఇంటి గుమ్మం వద్దకు వచ్చింది. వదినను లోనికి నెట్టి తలుపులు బిగించి తాను బయటనే ఉండిపోయింది.

ఆ యువతి వయసు సుమారు పాతిక సంవత్స రాలు ఉంటుంది. కాని చూడటానికి నిమాయికంటే ఎక్కువ వయసున్నట్లుగా అనిపించదు. ఆమె నడవలో నుంచి గడప దాటి చినిగి వెలసిపోయి మాసిపోయి ఉన్న ఆ చీరతో ఆ ఇంట్లో అడుగు పెట్టేసరికి అక్కడంతా కాంతిమంతమైంది. ఆమె ఇంటిలోనికి వెళ్లి భర్త కోసం చూచింది. అక్కడ నుంచి పెరట్లోకి వెళ్లింది. అతడు అక్కడొక గున్నమామిడి చెట్టును ఆనుకుని ఉన్నాడు. గుండె పగిలిపోతుందేమో నన్నంతగా దుఃఖిస్తున్నాడు. ఆమె స్థిమితంగా, నిరుద్వేగంగా అతడి దగ్గరకు వెళ్లింది. భర్త చేతులను తన చేతులలోనికి తీసుకుంది. జీవానందుడు ఏడుస్తున్నాడు. సుందరి కళ్లనీళ్లు పెట్టుకోవడం లేదు. జీవానందుని చేతులు పట్టుకొని “చీ, ఎందుకలా ఏడుస్తారు? నాకోసం ఇలా దుఃఖపడుతున్నారా? నాకోసం మీరేం విచారపడకండి. మీరు నన్ను ఇక్కడ వుంచి వెళ్లారు. నేనిక్కడ చాల సుఖంగా ఉన్నాను” అంది.

‘‘శాంతీ! ఏమిటీ వాలకం? ఏమిటి ఈ కట్టుబట్టలు? ఈ మలిన వస్త్రాలలో నిన్ను నేను చూడగలనా?”

“ఇవన్నీ నేను పట్టించుకోను. మీ ధనమంతా ఎంతో భద్రంగా దాచి ఉంచాను.”

“ఇప్పుడు ధనం నేనేం చేసుకుంటాను?”

కానీ మీరు ఎప్పుడు తిరిగి వస్తారా, ఎప్పుడు నన్ను పరిగ్రహిస్తారా అని తపస్సు చేస్తున్నాను. నాకు అంతకంటె ఇంకేం తెలియదు. ఉద్యమం ముగిసిన తరువాత మళ్లీ వచ్చి నన్ను స్వీకరిస్తారా?”

“అలాగే చేస్తాను శాంతీ! ఇలాంటి సందేహం ఎందుకు వచ్చింది? నా ప్రాణానికి ప్రాణం నీవే! నేనేం నిన్ను వదలి వేశాననుకుంటున్నావా?”



“అలా అనుకోవడం లేదు. మీ వ్రతం పూర్తి అవడంతోనే నన్ను ఆదరిస్తారనుకుంటున్నాను. ఇప్పుడు అనవసరంగా మీకు వ్రతభంగం అయింది.”

“వ్రత భంగానికి ప్రాయశ్చిత్తం



బంకించంద్ర చటర్జీ

కూడా ఉంది. దానికి నేనేం విచారించను. ధర్మము, అర్థము, కామము, మోక్షము, ఈ ప్రపంచము, వ్రతము, హెూమము, యజ్ఞ యాగాదులు ఇవన్నీ ఒక ఎత్తు. నీవు ఒక్కదానివీ ఒక ఎత్తు. ఈ రెంటిలో ఏది ఎక్కువ బరువో నేను తేల్చుకోలేకుండా ఉన్నాను. దేశాన్ని చూద్దామా! అది అశాంతితో నిండి ఉంది. నేను దేశానికి ఏం చేయగలను? ఒక ఎకరం నేల దున్నుకుంటూ నీతోపాటు హాయిగా ఉండగలను. నీతోనే స్వర్గసుఖాలు అనుభవించగలను. నీవంటి గృహలక్ష్మి దొరికి కూడా నేను సుఖం అనుభవించ లేకపోతున్నాను. నాకోసం దేశంలో ఏడ్చేవారు ఎవరున్నారు? నీ వంటిమీది గుడ్డను చూస్తూ ఉంటే, దేశంలోని దరిద్రం అంతా ఇక్కడే తాండవిస్తున్న ట్లుంది. కాని నాకు దేశం కంటే నీవే గొప్పదానివి. నేనిక తిరిగి వెళ్లను. పద, ఇంటికి వెడదాం.”



శాంతి కొంతసేపటివరకు ఏమీ మాట్లాడలేక పోయింది. తరువాత ఇలా అంది: "ఛీ! మీరు వీరులు. వీరపత్ని అనిపించుకోవడం కంటే నాకు ఈ ప్రపంచంలో కావలసింది ఏమీ లేదు. అధమమైన స్త్రీ కోసం మీరు ధర్మపరిత్యాగం చేస్తారా? మీరు మీ వీరధర్మాన్ని పరిత్యజించకండి. నాకు ఒక్కమాట చెప్పండి. ఈ వ్రతభంగానికి ప్రాయశ్చిత్తం ఏమిటి?"

జీవానందుడు "ప్రాయశ్చిత్తమా? దానము, ఉపవాసము, పన్నెండు పైసలు" అన్నాడు.

"ప్రాయశ్చిత్తం ఏమిటో నాకు తెలుసు. ఒక అపరాధానికి ఏమి ప్రాయశ్చిత్తమో, పదింటికీ అదే. వంద అపరాధాలకూ అదే!" జీవానందుడు విస్మితుడై, వివశుడై "ఇదంతా ఏమిటి?" అన్నాడు. "నాకు ఒక భిక్ష పెట్టండి. తిరిగి నన్ను కలుసుకోకుండా మటుకు మీరు ప్రాయశ్చిత్తం చేసుకోవద్దు."

"ఈ విషయంలో నీవు నిశ్చింతగా ఉండు. నిన్ను చూడకుండా నేను మరణించను. నాకిప్పుడు చనిపోవలసిన అవసరం కూడా లేదు. ఇక నేనిక్కడ ఉండడం భావ్యం కాదు. ఇంకొకరోజు వచ్చి నిన్ను కలుసుకుంటాను. నీవు ఈ వేష భాషలు తొలగించు. నా పూర్వీకుల ఇంటికి వెళ్లి ఉండు. అక్కడే నీకు సుఖంగా ఉంటుంది" అన్నాడు.

"ఇప్పుడు మీరు ఎక్కడికి వెడతారు?"

"మఠంలో బ్రహ్మచారి కోసం వెదుకుతూ వెళ్లాలి. ఆయన నగరానికి వెళ్లారు. వారు ఎందుకోసం వెళ్లారో తెలియదు. ఎక్కడికైనాసరే వెళ్లి వారిని వెదికి కలుసుకోవాలి!"

**17**

భవానందుడు మఠంలో కూర్చుండి హరి సంకీర్తనంలో మునిగిపోయాడు. జ్ఞానానందుడనే ఒక తపస్వి సంతానుడు ఆయన దగ్గరకు వచ్చాడు. "గోస్వామీ! ఏమైనా సమాచారం దొరికిందా?" అన్నాడు భవానందుడు.

జ్ఞానానందుడు "కొద్దిగా గందరగోళం అయినట్లు కనిపిస్తోంది. ఏదో విపత్తు ఎదుర్కొనవలసిన పరిస్థితి కనిపిస్తున్నది. నిన్న జరిగిన సంఘటనతో బ్రిటిషు సైనికులు, సర్కారు వారు ఉన్మాద స్థితికి చేరుకున్నారు. కావిగుడ్డలు ధరించి సన్యాసిలా ఉన్నవాడినల్లా సిపాయిలు బంధించి తీసుకువెళ్లారు. సంతానులందరూ కాషాయ వస్త్ర ధారణకు స్వస్తి చెప్పారు. ఒక్క సత్యానందులవారు మాత్రం కాషాయ వస్త్రాలు ధరించి నగరంవైపు వెళ్లారు" అన్నాడు.

ఆయనను బంధించగల ఇంగ్లిషు వాడెవడూ పుట్టలేదు. ధర్మేంద్రుడు ఆయన జాడను బట్టి వెళ్లాడని నాకు తెలుసు. నేనూ బయలుదేరుతున్నాను. నీవు ఆశ్రమాన్ని కనిపెట్టుకుని అప్రమత్తంగా ఉండాలి"

ఈ మాటలు విని భవానందుడు లోపలి గదిలోనికి వెళ్లి వేషధారణ మార్చుకుని వచ్చాడు. మొగలుజాతి యువకునిలా తయారయి వచ్చాడు. చివరల వదులు పైజామా, మిర్జాయ్ ధరించాడు. తలపాగ చుట్టుకున్నాడు. గుర్రాన్ని ఎన్నుకుని దానిమీద పట్టణంవైపు వెళ్లాడు.

అతడికి దారిలో అనేక అవరోధాలు కలిగాయి. నది ఒడ్డున అతడికి ఒక దృశ్యం అగుపించింది. కాదంబినీచ్యుతమైన విద్యుల్లతలాగా వెలిగిపోతూ ఒక స్త్రీ పడి ఉంది. ఆమెలో జీవకళ ఏ మాత్రం మిగిలి నట్లు లేదు. ఆమె సరసన విషపు మాత్రల డబ్బా పడి ఉంది. భవానందుడు విస్మిత్తుడై చూచాడు. జీవానందునివలెనే భవానందుడు కూడా మహేం ద్రుని భార్యాసుతలను చూచి ఉండలేదు. జీవానందు

జ్ఞానానందుడు "కొద్దిగా గందరగోళం అయినట్లు కనిపిస్తోంది. ఏదో విపత్తు ఎదుర్కొనవలసిన పరిస్థితి కనిపిస్తున్నది. నిన్న జరిగిన సంఘటనతో బ్రిటిషు సైనికులు, సర్కారు వారు ఉన్మాద స్థితికి చేరుకున్నారు. కావిగుడ్డలు ధరించి సన్యాసిలా ఉన్నవాడినల్లా సిపాయిలు బంధించి తీసుకువెళ్లారు. సంతానులందరూ కాషాయ వస్త్ర ధారణకు స్వస్తి చెప్పారు. ఒక్క సత్యానందులవారు మాత్రం కాషాయ వస్త్రాలు ధరించి నగరంవైపు వెళ్లారు" అన్నాడు.

నకు వలె ఇతడికి వీరు ఫలానావారు అయి ఉంటారనే అనుమానం కూడా కలుగలేదు. బ్రహ్మచారి బందీ అయి ముసల్మానుల వెనుక వెళ్లడం అతడు చూచి ఉండలేదుగదా! భవానందుడు స్పృహ లేకుండా పడి ఉన్న ఆమె పక్కన కూర్చుని అనేకరకాలుగా పరీక్ష చేశాడు. 'ఇంకా చనిపోలేదు. బతికించడానికి ఇంకా అవకాశముంది అనుకుని అరణ్యంలోనికి వెళ్లాడు. ఒక చెట్టు ఆకులు కోసుకువచ్చాడు. ఆకుల పసరు తీశాడు. ఈ పసరు ఆమె నోటిలో పోశాడు. ముందు ఏమీ ఫలించినట్లు కనిపించలేదు. అలాగే ప్రయత్నం చేస్తూ నిదానంగా వేచి ఉన్నాడు. భవానందుడు. క్రమక్రమంగా ఆమెకు శ్వాస ఆడసాగింది. భవానందుడు సంతోషించి ఆమెను గుర్రం మీద వేసుకుని నగరంవైపు ప్రయాణమై వెళ్లాడు.

**18**

సంధ్యా సమయానికి ముందుగానే సంతాన సంప్రదాయం ప్రకారం అందరికీ తెలిసిపోయింది మహేంద్రునితో సహా సత్యానందస్వామిని కూడా కారాగారంలో ఉంచారన్న సంగతి. ఈ కబురు తెలిసిన తర్వాత సంతాన సంప్రదాయానికి చెందిన వారందరూ ఒకరొకరు, ఇద్దరిద్దరు, పదుగురు, వందలుగా అరణ్యంలోని మఠం దగ్గరకు వచ్చి చేరుకున్నారు. వారందరూ ఆయుధాలు ధరించి ఉన్నారు. వారి నేత్రాలలో అగ్ని రగులుతూంది. వారు చాలావరకు సమావేశం అయిన మీదట స్వామి జ్ఞానానందుడు ఇలా ప్రసంగించాడు: "అనేక దినాల నుండి మనం నవాబుల ఇళ్లు దోచి సముద్రంలో కలిపి వేయాలనే సంకల్పంలో ఉన్నాం. ఇప్పుడా తరుణం ఆసన్నమైంది. మన గురువుగారు, పరమ గురువు, అనంతజ్ఞానమయుడు, సదా శుద్ధాచారి, మన ముక్తి మార్గదర్శకుడు ఇప్పుడు నవాబుల వలలో చిక్కుకుని చెరలో బందీ అయి ఉన్నారు. మన ఖడ్గాలు ఏం చేస్తున్నాయి? వాటి వాడి అంతా ఏమైంది?" చేతులు జాపుతూ ఆయన ఇలా అన్నాడు. "మన భుజాలలో బలం ఏమైంది? మన గుండె ధైర్యం ఏమైంది? సోదరులారా! అందరూ కలిసి ఒకమారు సంకీర్తనం చేయండి."

"మురారే మధుకైటభారే!"

మరుక్షణమే అరణ్యమంతా ఈ సంకీర్తనంతో నిండిపోయింది.

"హరే మురారే మదుకైటభారే!"

'సహస్ర కంఠాల నాదానికి ఆకాశం కంపి స్తున్నట్లుగా ఉంది. వసుంధర గజగజలాడుతూంది. సంతాన బలగం బయలుదేరింది. హరినామ సంకీర్తనం చేస్తూనే వారు నగరం వైపు నడిచారు. అకస్మాత్తుగా ఇంతమంది కదిలి రావడం చూచి నగరవాసులందరూ దిగ్భ్రమ చెందసాగారు. నగర రక్షకులు నిశ్చేష్టులైనారు.

సంతానులు ముందుగా రాజ కారాగారానికి వెళ్లి తలుపులు బద్దలుకొట్టారు. కాపలావారిని చంపి వేశారు. సత్యానంద, మహేంద్రులను విముక్తులను చేసి భుజాలమీద ఎక్కించుకుని నాట్యం చేస్తూ తమ ఆనందాన్ని ప్రకటించసాగారు. హరికీర్తనం దృశ్య రూపంలో అద్భుతంగా రూపుకట్టింది. నగర అధికా రులు సంతానుల ఉపద్రవం గురించి విని ఒక దళం సిపాయిలను పంపారు. సిపాయిల వద్ద తుపాకులు మాత్రమే కాదు, ఒక మర ఫిరంగి కూడా ఉంది. ఈ సంగతి తెలుసుకున్న సంతానగణం యుద్ధానికి తలపడింది. కాని లాఠీలు, కత్తులవల్ల ఎంత ప్రయోజనం ఉంటుంది? తుపాకుల ముందు వారు పరాజితులై పరుగుతీయవలసి వచ్చింది.

**(సశేషం)**

# శాంతి మంత్రానికే నోబెల్ ఓటు

2022 సంవత్సరానికి ఆరు రంగాలు... సాహిత్యం, శాంతి, రసాయన, భౌతిక, వైద్య, ఆర్థిక శాస్త్రాలలో నోబెల్ పురస్కారాలను ప్రకటించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే ఈ బహుమతులను ఈ ఏడాది డిసెంబర్ 10న ప్రదానం చేస్తారు. ఈ బహుమతుల ప్రకటన అక్టోబర్ 3వ తేదీన ప్రారంభమై 10వ తేదీ వరకు కొనసాగింది.

**సాహిత్యం**

ఫ్రాన్స్‌కు చెందిన కవయిత్రి అనీ ఎర్నాకు సాహిత్యంలో నోబెల్ పురస్కారం లభించింది. అయితే ఈ రంగంలో బహుమతిని అందుకున్న అతి పిన్న వయస్కుడు రుడ్‌యార్డ్ కిప్లింగ్ (41). 1907లో ఈ బహుమతికి ఎంపికయ్యారు. అదేవిధంగా ఈ బహుమతి గెలుచుకున్న అతి పెద్ద వయస్కుడు డోరిస్ లెస్సింగ్ (88). 2007లో ఈయనకు నోబెల్ బహుమతి లభించింది. సాహిత్యంలో ఇప్పటి వరకు 15సార్లు ఈ బహుమతిని గెలుచుకొని ఫ్రాన్స్ అగ్రస్థానంలో నిలవగా, 12 నోబెల్ బహుమతులతో అమెరికా రెండవ స్థానంలో, గ్రేట్ బ్రిటన్ 8 బహుమతులతో తర్వాతి స్థానాన్ని ఆక్రమించిది. 1901లో సాహిత్యంలో మొట్టమొదటి నోబెల్ బహుమతి గెలుచుకున్నది సుల్లే ప్రుథోమే. ఈయన ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ వ్యాసకర్త.

**శాంతి బహుమతి**

మానవహక్కుల పరిరక్షణకు కొనసాగిస్తున్న పోరాటాలకు గుర్తింపుగా బెలారస్‌కు చెందిన మానవ హక్కుల ఉద్యమకారుడు అలెస్ బియాల్‌యాస్కీ (60), రష్యా మానవహక్కుల సంస్థ 'మెమోరియల్', ఉక్రెయిన్ సంస్థ 'సెంటర్ ఫర్ సివిల్ లిబర్టీస్'లకు సంయుక్తగా 2022 నోబెల్ శాంతి బహుమతి లభించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రెండు దేశాలకు చెందిన సంస్థలు ఈ బహుమతికి ఎంపిక కావడం విశేషం. వీరు సైనికచర్యలను నిరసిస్తూ మానవీయ విలువలు, న్యాయసూత్రాల రక్షణ కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారని, నార్వే నోబెల్ కమిటీ ఛైర్మన్ బెరిట్ రీస్ ఆండర్సన్ ప్రశంసిస్తూ, ప్రస్తుతం జైల్లో ఉన్న అలెస్ బియాన్ యాస్కీని విడుదల చేయాలని బెలారస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలెస్ బియన్‌యాస్కీ 1962 సెప్టెంబర్ 25వ తేదీన రష్యాలోని వెర్టిసిల్లాలో జన్మించినప్పటికీ తర్వాతి కాలంలో కుటుంబం బెలారస్‌కు వలస వెళ్లింది. విద్యాభ్యాసం తర్వాత కొంతకాలం ఉపాధ్యాయుడిగా, సైన్యంలో డ్రైవర్‌గా పనిచేశారు. 1980వ దశకం నుంచి ఆయన మానవహక్కుల ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. 1996లో వియన్నా హ్యూమన్ రైట్స్ సెంటర్‌ను స్థాపించారు. 2013లో హవెల్స్ ఫర్ హ్యూమన్ రైట్స్ అవార్డు, 2020లో నోబెల్ బహుమతికి ప్రత్యామ్నాయంగా భావించే 'రైట్ లైవ్లీహుడ్' అవార్డును గెలుచుకున్నారు. పన్నులు ఎగవేశారన్న ఆరోపణపై బెలారస్ పోలీసులు జులై 14, 2021న నిర్బంధించారు. అప్పటినుంచి ఆయన జైల్లోనే ఉన్నారు.




అలెస్ బియాల్‌యాస్కీ (బెలారస్), 'సెంటర్ ఫర్ సివిల్ లిబర్టీస్' (రష్యా మానవహక్కుల సంస్థ 'మెమోరియల్', ఉక్రెయిన్ సంస్థ)

ఉక్రెయిన్‌లోని కొందరు శాంతికాముకులు 2007లో 'సెంటర్ ఫర్ సివిల్ లిబర్టీస్' సంస్థను స్థాపించారు. మానవహక్కుల రక్షణ, ప్రజాస్వామ్య ఉద్యమాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ సంస్థ ఏర్పాటైంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఈసంస్థ క్రియాశీలకంగా పనిచేస్తోంది.


మెమోరియల్ సంస్థ 1989 జనవరి 28న అప్పటి సోవియట్ యూనియన్ చివరి దశలో ఉన్న సమయంలో ఏర్పాటైంది. ప్రధానంగా ఇది న్యాయ సేవా సంస్థ. కమ్యూనిస్టు పాలకుల అణచివేత కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలిచింది. దీని ప్రధాన కార్యాలయం రష్యా రాజధాని మాస్కోలో ఉంది. యాన్ రచిన్స్కీ ఈ బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 5న రష్యా ఈ సంస్థను మూసివేసింది. అయినప్పటికీ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతుండటం విశేషం.

**రసాయన శాస్త్రం**

అమెరికా శాస్త్రవేత్తలు కరోలిన్ బెర్టోజీ, బ్యారీ షార్ప్‌లెస్‌తో పాటు డెన్మార్క్‌కు చెందిన మోర్టన్ మెల్డల్‌లకు సంయుక్తంగా ఈ ఏడాది నోబెల్ బహుమతి లభించింది. క్లిక్ కెమిస్ట్రీ, బయో ఆర్థోగోనల్ కెమిస్ట్రీ అభివృద్ధి కోసం వీరు చేసిన కృషికి ఈ బహుమతికి ఎంపిక చేసినట్టు నోబెల్ కమిటీ వెల్లడించింది. కాగా షార్ప్‌లెస్, నోబెల్ బహుమతిని అందుకోవడం ఇది రెండోసారి. 2001లో ఆయన రసాయన శాస్త్రంలో ఈ బహుమతిని గెలుచుకున్నారు. బిల్డింగ్ బ్లాక్‌లుగా ఉండే అణువులు వేగంగా సమర్థవంతంగా అతుక్కుపోయే విధానాన్ని క్లిక్ కెమిస్ట్రీ అంటారు. ఈవిధమైన క్రియాశీల రసాయన శాస్త్రానికి బ్యారీ షార్ప్‌లెస్, మోర్టన్ మెల్డర్‌లు గట్టి పునాది వేశారు. కరోలిన్ బెర్టోజీ ఈ క్లిక్ కెమిస్ట్రీని జీవుల్లో ఉపయోగించడం ప్రారంభించి, ఈ క్రియాశీలక రసాయన శాస్త్రాన్ని మరో కోణంలోకి తీసుకెళ్లారు.

**భౌతికశాస్త్రం**

అలెయిన్ ఆస్పెక్ట్, జాన్ ఎఫ్. క్లౌజర్, ఆంటోన్ జెయిలింగర్‌లు ఈ సారి నోబెల్ బహుమతిని సంయుక్తంగా గెలుచుకున్నారు. చిక్కబడ్డ ఫోటాన్‌లు




**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

బెల్ అసమానతలను ఉల్లంఘించడం, క్వాంటమ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌కు సంబంధించి వీరికి ఈ పురస్కారం దక్కింది. వీరి కనుగొన్న 'క్వాంటమ్ టెక్నాలజీ' కొత్త శకానికి పునాది వేసిందని రాయల్ స్వీడిష్ అకాడమీ పేర్కొంది. అలెయిన్ ఆస్పెక్ట్ ఫ్రాన్స్‌కు చెందిన భౌతిక శాస్త్రవేత్త కాగా, జాన్ ఎఫ్.కౌజర్ అమెరికాకు చెందినవారు. ఇక ఆంటోన్ జెయిలింగర్ ఆస్ట్రియాకు చెందిన క్వాంటమ్ భౌతిక శాస్త్రవేత్త. ఈ ముగ్గురి పరిశోధనా ఫలితాలు కొత్త సాంకేతికకు చక్కటి బాట వేశాయని నోబెల్ కమిటీ ప్రకటించింది. 1901 నుంచి ఇప్పటివరకు భౌతిక శాస్త్రంలో 115 బహుమతులు ఇచ్చారు. అయితే ఇందులో మహిళలు నలుగురు మాత్రమే! వీరు వరుసగా మేడమ్ క్యూరీ (1903), మారియా జియోపెర్ట్ మయర్ (1963), డొన్నా స్ట్రిక్ ల్యాండ్ (2018), ఆండ్రియా గెజ్ (2020). వీరిలో మేడమ్ క్యూరీ రెండు సార్లు నోబెల్ బహుమతులు అందుకున్న తొలి మహిళ కూడా. ఈమె భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రాల్లో ఈ బహుమతిని అందుకున్నారు.

## వైద్యశాస్త్రం

ఏనాడో అంతరించిపోయిన 'నియాండర్తల్' జాతి జన్యుక్రమాన్ని నమోదు చేయడంతోపాటు ఇప్పటివరకు అసలు గుర్తించని ప్రస్తుత మానవాళికి మరో బంధువు డెనిసోవన్ జాతిని గుర్తించినందుకు ప్రొఫెసర్ స్వాంటే పాబొ ఈ ఏడాది వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. 70వేల ఏళ్ల క్రితం ఆఫ్రికాలో ప్రారంభమైన హోమోసెపియన్ల పరిణామంలో నియాడెర్తల్, డెనిసోవన్ జాతుల జన్యువులు చేరాయని, ఈ చేరిక ప్రభావం ఈ నాటికీ మనపై ఉన్నదని స్వాంటే పాబొ గుర్తించారు. వైరస్, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవుల వల్ల కలిగే వ్యాధులకు రోగనిరోధక వ్యవస్థ స్పందించే తీరు మనలో చేరిన నియాడెర్తల్, డెనిసోవన్ జాతుల జన్యువులపై ఆధారపడి ఉన్నదని పాబో పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ఈయన పరిశోధనల కారణంగా 'పాలియో జీనోమిక్స్' అనే కొత్త శాస్త్ర విభాగం ఉనికిలోకి వచ్చింది. హోమో సెపియన్లు, ఇతర మానవ జాతులను (హోమి యన్లు) వేరుచేసే జన్యువులను గుర్తించడం ఈ శాస్త్రం ఉద్దేశం. 1990లో జర్మనీలోని మ్యూనిచ్‌లో యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ పురాతన డీఎన్ఏపై పరిశోధనలు జరిపిన పాబో, తర్వాత అత్యధిక సంఖ్యలో వుండే మైటో కాండ్రియాలపై పరిశోధనలు సాగించారు. ఎందుకంటే మైటో కాండ్రియన్‌లలో డీఎన్ఏలు అధికం. కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని దాదాపు అసాధ్యమనుకున్న నియాండెర్తెల్ జన్యుక్రమ నమోదును 2010లో పూర్తిచేశారు. ఆ విధంగా ఆయన నియాండెర్తెల్, డెనిసోవన్స్ జన్యువులను ఆధునిక మానవుడి జన్యువులతో సరిపోల్చి చూసి, రెండింటికి మధ్య తేడాలను వివరించే సరికొత్త సాంకేతికతను అభివృద్ధి చేశారని నోబెల్ కమిటీ ప్రశంసించింది. స్వాంటే పాబో తండ్రి సూనే బెర్గ్ స్ట్రామ్ 1982లో వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందడం గమనార్హం. పాబో జర్మనీలోని యూనివర్సిటీ ఆఫ్ మ్యూనిక్‌లో మ్యాక్స్ ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎవల్యూషనరీ ఆంత్రోపాలజీలో పరిశోధనలు చేశారు.



భౌతికశాస్త్రం: జాన్ ఎఫ్.కౌజర్ (అమెరికా), ఆంటోన్ జెయిలింగర్ (ఆస్ట్రియా), అలెయిన్ ఆస్పెక్ట్ (ఫ్రాన్స్)

## ఆర్థికశాస్త్రం

ఆర్థికశాస్త్రంలో నోబెల్ బహుమతి ఈ ఏడాది ముగ్గురు ప్రముఖ ఆర్థిక వేత్తలను వరించింది. వీరు బెన్ ఎస్. బెర్నాన్‌కె, డబ్ల్యు, డగ్లస్ డైమండ్, ఫిలిప్ హెచ్.డైబ్‌విగ్. వీరు ముగ్గురూ అమెరికాకు చెందినవారే కావడం గమనార్హం. బ్యాకింగ్, ఆర్థిక రంగాల్లో పరిశోధనలకుగాను వీరికి ఈ బహుమతి లభించింది. బెన్ ఎస్. బెర్నాన్‌కె, అమెరికాలోని వాషింగ్టన్ డి.సి.కి చెందిన బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూషన్‌లో పనిచేస్తున్నారు. డగ్లస్ డబ్ల్యు. డైమండ్, అమెరికాలోని చికాగో యూనివర్సిటీలో, ఫిలిప్ హెచ్.డైబ్‌విగ్ అమెరికాకు చెందిన వాషింగ్టన్ యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం సమయంలో ఆర్థిక వ్యవస్థలో బ్యాంకులు నిర్వహించాల్సిన పాత్రపై అందరిలో గొప్ప అవగాహన కలిగించారు. బ్యాంకులు కుప్పకూలిపోకుండా ఉండేందుకు వీరి పరిశోధనలు ఎంతగానో ఉపకరించాయి. దీనికి సంబంధించిన పరిశోధనలకు ఈ ముగ్గురు ఆర్థికవేత్తలు అవసరమైన పునాదిని 1980ల్లోనే వేశారు. ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కోవడం, మార్కెట్లను ఏవిధంగా నియంత్రించాలనే అంశంపై వీరు చేసిన విశ్లేషణలు ఆయా సమయాల్లో ఎంతగానో ఉపకరించాయి.



ఆర్థికశాస్త్రం : డబ్ల్యు డగ్లస్ డైమండ్, బెన్ ఎస్. బెర్నాన్‌కె ఫిలిప్ హెచ్.డైబ్‌విగ్. (అమెరికా)

ఆర్థిక వ్యవస్థ పనిచేయాలంటే సేవింగ్స్‌ను పెట్టుబడులకు మరలించాలి. అయితే ఇక్కడ ఎదురయ్యే ప్రధాన సవాళ్లు ఏమిటంటే... పొదుపరులు అనుకోని పెట్టుబడులు పెట్టాల్సి వచ్చినప్పుడు తమ సొమ్మును తీసుకోవాలనుకుంటారు. అదే రుణగ్రహీతలు తాము తీసుకున్న రుణాలను, గడువు తీరకముందే చెల్లించడానికి ఇష్టపడరు. అందుకు తమపై వత్తిడి తీసుకురావడానికి అంగీకరించరు. అప్పుడు బ్యాంకులు ఇబ్బందుల్లో పడతాయి. దీనినుంచి బయటపడాలంటే బ్యాంకులు ఎక్కువ మంది నుంచి పొదుపులను అంగీకరించడం ద్వారా పొదుపరులు అవసరమైనప్పుడు తమ సొమ్మును తీసుకునేందుకు వీలు కల్పించాలి. ఇదే సమయంలో రుణగ్రహీతలకు దీర్ఘకాలిక రుణాలను ఇవ్వాలి. ఈ రెండు విధానాల ద్వారా బ్యాంకులు మధ్యవర్తులుగా వ్యవహరించి దివాలా సమస్య నుంచి బయపడవచ్చునని ఫిలిప్ హెచ్.డైబ్‌విగ్, డబ్ల్యు, డగ్లస్ డైమండ్‌లు సిద్ధాంతీకరించారు. అయితే ఈ రెండు కార్యకలాపాలు సమాంతరంగా కొనసాగుతున్నప్పుడు మాత్రమే బ్యాంకింగ్ వ్యవస్థ పనిచేయగలదు. ఏవైనా పుకార్లు వ్యాపించినప్పుడు, పొదుపర్లు ఒకేసారి భయంతో పెద్దమొత్తంలో తమ ధనాన్ని బ్యాంకుల నుంచి ఉపసంహరించుకుంటే బ్యాంకుల దివాలా తప్పదు. అటువంటి క్లిష్ట పరిస్థితిలో ప్రభుత్వం, డిపాజిట్ ఇన్సూరెన్స్, బ్యాంకులకు రుణాలు ఇవ్వడం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థను కాపాడవచ్చునన్నది వీరి సిద్ధాంతం.

ఇక బెన్ బెర్నాన్‌కే 1930 నాటి గొప్ప సంక్షోభాన్ని విశ్లేషిస్తూ, సంక్షోభం తీవ్రస్థాయిలో చాలాకాలం పాటు కొనసాగినప్పుడు, బ్యాంకింగ్ వ్యవస్థ పనిచేయడం ఎంతటి కీలక అంశమో చక్కగా వివరించారు. బ్యాంకులు కుప్పకూలిపోతే, రుణగ్రహీతల సమాచారం కూడా అందుబాటులో

ఉండదు. దీన్ని తిరిగి తయారుచేయడం చాలా శ్రమతో కూడిన పని. దీర్ఘకాలం పట్టవచ్చు. అంతేకాదు సమాజంలో పొదుపుచేసే శక్తి కూడా దారుణంగా పడిపోతుందని విశ్లేషించారు. ఈ ముగ్గురు ఆర్థిక వేత్తల విశ్లేషణ బ్యాంకులు సంక్షోభ సమయాల్లో బయటపడేందుకు ఎంతగానో ఉపకరించినందున నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్టు కమిటీ వెల్లడించింది. ఆర్థికరంగంలో ఇప్పటివరకు నోబెల్ బహుమతి అందుకున్నవారిలో పిన్న వయస్కులు ఇస్తెర్ డుఫ్లో (46). ఈయన 2019లో ఈ బహుమతిని అందుకున్నారు.

**నోబెల్ బహుమతుల నేపథ్యం**

మానవాళికి అత్యంత ప్రయోజనం చేకూర్చే పరిశోధనలు చేసిన వారికి ఏటా నోబెల్ బహుమతులను ప్రకటిస్తారు. 1895లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్, ఈ బహుమతులను మొత్తం ఐదు విభాగాల్లో ప్రకటించారు. తర్వాత కూడా ఆయన అభిమతం మేరకు, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఫిజియాలజీ లేదా మెడిసిన్ (వైద్యం), సాహిత్యం, శాంతి అనే విభాగాల్లో నోబెల్ బహుమతులను ప్రకటిస్తూ వచ్చారు. అయితే తర్వాతి కాలంలో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం ఆర్థిక రంగంలో కూడా ఈ బహుమతిని ఇవ్వడం మొదలు పెట్టడంతో ప్రస్తుతం మొత్తం ఆరు విభాగాల్లో నోబెల్ బహుమతులను అందజేస్తున్నారు. ఈ బహుమతులను ఆరు సంస్థలు అందజేస్తాయి.

- సాహిత్యం – స్విడిష్ అకాడమీ
- రసాయనశాస్త్రం– రాయల్ స్విడిష్ అకాడమీ ఆఫ్ సైన్స్
- శాంతి బహుమతి– నార్వేజియన్ నోబెల్ కమిటీ
- ఫిజియాలజీ లేదా మెడిసిన్ (వైద్యం)– కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్
- భౌతికశాస్త్రం– రాయల్ స్విడిష్ అకాడమీ ఆఫ్ సైన్స్
- ఆర్థికశాస్త్రం–స్విరింజెస్ రిక్స్‌బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ స్విడన్



వైద్యం: ప్రొఫెసర్ స్వాంటే పాబొ (జర్మనీ)

**పతకాలు, కొన్ని నిజాలు**

ఇప్పటివరకు మూడుసార్లు నోబెల్ శాంతి బహుమతిని ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సంస్థ 1917, 1944, 1963 సంవత్సరాల్లో గెలుచుకుంది. అదేవిధంగా 1901లో మొట్టమొదటి శాంతి బహుమతిని అందుకున్నది ఐసీఆర్‌సీ వ్యవస్థాపకుడు హెన్రీ డాంట్. ఎవరితో షేర్ చేసుకోకుండా రెండుసార్లు నోబెల్ బహుమతులు గెలుచుకున్న మేధావి లినస్ పౌలింగ్. ఆయన 1954లో రసాయనశాస్త్రంలో, 1963లో శాంతి బహుమతిని గెలుచుకున్నారు. 1974 నుంచి మరణానంతరం నోబెల్ బహుమతులు ఇవ్వడం నిలిపేశారు. అయితే బహుమతి ప్రకటించిన తర్వాత మరణం సంభవిస్తే అందుకు మినహాయింపు ఉన్నది. 1974కు ముందు మరణించిన తర్వాత నోబెల్ బహుమతిని కేవలం ఇద్దరికి మాత్రమే ప్రదానం చేశారు.

వారు డాగ్ హమ్మర్‌స్కజోల్డ్ (నోబెల్ శాంతి బహుమతి–1961), ఎరిక్ యాగ్జెల్ కార్ల్‌ఫెల్డ్ (సాహిత్యంలో నోబెల్ బహుమతి–1931). నోబెల్ బహుమతి ప్రకటించిన తర్వాత మరణించింది రాల్ఫ్ స్టెయిన్‌మాన్. 2011లో ఈయనకు వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటించడానికి మూడురోజుల ముందు మరణించారు. ఈవిషయం నోబెల్ కమిటీకి తెలియకపోవడంతో ఆయనకు బహుమతి ప్రకటించింది. తర్వాత ఆయన మరణం విషయం తెలిసినప్పటికీ, నిబంధనల మేరకు ఆయన బహుమతిని రద్దు చేయలేదు.

**నోబెల్ పతకాలు**

నోబెల్ బహుమతి ప్రదానం సందర్భంగా విజేతలకు నోబెల్ ప్రైజ్ డిప్లొమా, నోబెల్ ప్రైజ్ మెడల్, బహుమతి మొత్తానికి సంబంధించిన డాక్యుమెంట్ అందజేస్తారు. నోబెల్ ప్రైజ్ డిప్లొమాను స్విడిష్, నార్వేజియన్ కేలిగ్రాఫర్లు, ఆర్టిస్టులు అత్యంత నైపుణ్యంతో తయారు చేస్తారు.

నోబెల్ ప్రైజ్ పతకాలను కూడా చేత్తోనే జాగ్రత్తగా 18 క్యారెట్ల రీసైకిల్ బంగారంతో రూపొందిస్తారు. భౌతిక, రసాయన, వైద్యశాస్త్రాలు, సాహిత్యం రంగాల వారికి ఇచ్చే పతకాలు ఒకే మాదిరిగా ఆల్‌ఫ్రెడ్ నోబెల్ చిత్రం (1833–1896)తో ఉంటాయి. శాంతి, ఆర్థిక రంగాలకు ఇచ్చే పతకాలపై ఉండే ఆల్ ఫ్రెడ్ నోబెల్ చిత్తరువు డిజైన్ కొంచెం భిన్నంగా ఉంటుంది.


రసాయనిక శాస్త్రం : కరోలిన్ బెర్టోజీ, మోర్టన్ మెల్డల్ (డెన్మార్క్), బ్యారీ షార్ప్‌లెస్ (అమెరికా)

నోబెల్ బహుమతి విజేతలు 10,00,000 స్విడిష్ క్రోనా మొత్తాన్ని (9లక్షల డాలర్లు అంటే రూ.7.35కోట్లు) బహుమానంగా అందుకుంటారు. మొట్టమొదటి నోబెల్ బహుమాన ఉత్సవం 1901లో జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు 615 సార్లు ఈ బహుమానాన్ని ప్రకటించగా, 989 మంది వ్యక్తులు, సంస్థలు వీటిని గెలుచుకున్నారు. అయితే వీరిలో కొందరు రెండుసార్లు ఈ బహుమతిని అందుకోవడం వల్ల వ్యక్తుల సంఖ్య 954 సంస్థల సంఖ్య 27గా ఉంది.

**ఉత్సవాలు**

1901, డిసెంబర్ 10వ తేదీన మొట్టమొదటి సారి నోబెల్ బహుమతులను స్టాక్ హోమ్, క్రిస్టియానియా (ప్రస్తుతం ఓస్లో)లో ప్రదానం చేశారు. 1901–25 మధ్యకాలంలో నోబెల్ బహుమతులను స్టాక్‌హోమ్‌లోని రాయల్ అకాడమీ ఆఫ్ మ్యూజిక్‌లో అందజేశారు. 1926నుంచి కొన్ని మినహాయింపులతో స్టాక్‌హోమ్‌లోని సంగీత కచేరీ హాలులో ఇవ్వడం మొదలుపెట్టారు. 1971లో ఫిలడెల్ఫియా చర్చిలో, 1972లో ఆల్‌వస్‌జోలోని సెయింట్ ఎరిక్ ఇంటర్నేషనల్ ఫెయిర్ (ప్రస్తుతం దీన్ని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ ఫెయిర్స్ అని వ్యవహరిస్తున్నారు)లో, 1975లో సెయింట్ ఎరిక్స్ ఇంటర్నే షనల్ ఫెయిర్‌లో, 1991లో స్టాక్‌హోమ్ గ్లోబల్ ఎరినాలో ఈ బహుమతులను అందజేశారు. స్విడన్ రాజు ఈ బహుమతులను అందజేస్తారు.

**శాంతి బహుమతులు**

1901–04 మధ్యకాలంలో నోబెల్ శాంతి బహుమతిపై నిర్ణయాన్ని డిసెంబర్ 10వ తేదీన స్టోర్టింగ్‌లో జరిగిన సమావేశంలో ప్రకటించిన తర్వాత విజేతకు లిఖితపూర్వకంగా తెలిపేవారు. 1905–46 వరకు నోబెల్ శాంతి బహుమతిని నోబెల్ ఇన్‌స్టిట్యూట్ భవనంలో, 1947–89 మధ్య కాలంలో యూనివర్సిటీ ఆఫ్ ఓస్లో ఆడిటోరియంలో ప్రదానం చేసేవారు. 1990 నుంచి ఓస్లో సిటీహాల్‌లో ఇస్తున్నారు. ఈ శాంతి బహుమతుల ప్రదానం సందర్భంగా నార్వే రాజు సమక్షంలో నోబెల్ కమిటీ ఛైర్మన్ ఈ బహుమతిని విజేతలకు అందజేస్తారు. ★



# సమష్టి ఆత్మకథకు అందలం

2022 సంవత్సరానికి నోబెల్ సాహిత్య పురస్కారం అందుకున్న అనీ థెరిసా బ్లాన్షే ఎర్నా రచనలన్నీ సామాజిక సంఘటనలతో, పరిణామాలతో పెనవేసుకుని సాగే ఆత్మకథలే. చారిత్రక, వ్యక్తిగత అనుభవాల సమాహారాలే. రెండవ ప్రపంచ యుద్ధానంతర దేశ వాతావరణం నుంచి 1968 నాటి యువతరపు భావ విప్లవం వరకు ఫ్రాన్స్‌లో తాను చూసిన అనుభవాలనే అనీ కథావస్తువులుగా మలుచుకున్నారు. వీటికి ఎక్కువగా ఆమె పుట్టిన లిల్లెబోనీ అనే గ్రామం నేపథ్యంగా కనిపిస్తూ ఉంటుంది. ఇది ఫ్రాన్స్‌లోని నార్మండిలో ఉంది. ఆరు దశాబ్దాల ఆమె సాహిత్య ప్రస్థానమంతా ఈ బాటలోనే సాగింది. ఆ చిన్న పట్టణంలో ఆమె తల్లిదండ్రులు ఒక కిరాణా దుకాణం, ఫలహారశాలను నడిపేవారు. అనీ బాల్యం మధురమైనది కాదు.

1960లో అనీ సంపాదన కోసం ఒక సమ్మర్ క్యాంప్‌లో పనిచేయడానికి లండన్ వెళ్లారు. అందరికీ జీవితం ఉంటుంది. దానిలో అనేక అనుభవాలు ఉంటాయి. వాటిని పసిగడితేనే కలం కదులుతుంది. లండన్‌లో తాను గడిపిన జీవితం సాహిత్య వస్తువుకు ఉపయోగపడేదే. ఏదో ఒక ఉద్యోగం చేసుకుని బతకడానికి వచ్చిన విదేశీయుల కోసం అప్పుడు అక్కడ ఒక విధానం ఉంది. విదేశీయులు ఒక ఇంటిలో ఆశ్రయం పొంది, ఆ కుటుంబ పోషణలో భాగం పంచుకుంటూ ఉంటారు. ఇలా గడిపిన జీవితమే ఆమె 2016లో రాసిన మెమాయిరె డె ఫిల్లే (ఒక అమ్మాయి కథ) అనే రచనకు వస్తువైంది. ఆ ఇంట్లో పడిన కష్టాలు, వేళ కాని వేళలో భోజనం, తొలి పురుష సాంగత్యం వంటివన్నీ అందులో ఉన్నాయి. తరువాత స్వదేశానికి వచ్చి సాహిత్యంలో మాస్టర్ డిగ్రీ తీసుకుంది. వర్గం, భాష, వివక్షల కోణాల నుంచి జీవితాన్ని ఆమె నిశితంగా పరిశీలించిన ఫలితం ఆమె రచనల నిండా పరుచుకుని ఉంటుందని విమర్శకులు చెబుతారు.

తనకు ఎదురైన అనుభవాలు, అందు లోను వ్యక్తిగత అనుభవాలు, కుంగదీసిన అనుభవాలు, మరీ ముఖ్యంగా అపవాదులను ఎదుర్కొన్న క్షణాలను తరచి చూసుకుంటూ, గడచిన కొన్ని దశాబ్దాలుగా అత్యంత పారదర్శకంగా అక్షరబద్ధం చేస్తున్నారు అని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్యానించింది. ఫ్రెంచ్ సంస్కృతిలో, సమాజంలో ఆ అనుభవాల ప్రాసంగికత ఎలాంటిదో, అవి ఎక్కడివో గుర్తించి చెబుతూ ఆమె వివరిస్తారు. అంతేకాదు, ప్రపంచ వ్యాప్త మహిళా ఉద్యమాలతో సమాంతరంగా సాగిన ఆ అనుభవాలను వివరిస్తూ ఉంటారు. సంప్రదాయ కేథలిక్ విలువల నుంచి సెక్యులరిజం దిశగా సాగిన ఫ్రాన్స్ సమాజ ప్రస్థానంలో జరిగిన నిశితమైన మార్పును అనీ రచనలు పట్టిస్తాయి. ఈ క్రమంలో లభించిన లైంగిక స్వేచ్ఛను కూడా వివరిస్తారామె. 1940లో అనీ శ్రమజీవులైన కేథలిక్ తల్లిదండ్రులకు జన్మించింది. 1997లో ఆమె స్వీయ చరిత్ర 'షేమ్'

---

'మతాలు, దేశాలు, స్త్రీపురుషుల మధ్య సరిహద్దులు ఎలాంటి దుష్ప్రభావాన్ని చూపుతున్నాయో అత్యవసరంగా గుర్తించవలసి ఉంది' అని వ్యాఖ్యానించింది బుకర్ పురస్కార న్యాయనిర్ణేతల సంఘం. 2022 సంవత్సరానికి ఈ సంఘం 'టోంబ్ ఆఫ్ శాండ్' నవలకు ఆ పురస్కారం ప్రకటిస్తూ వ్యక్తం చేసిన అభిప్రాయమిది. ఆ నవల ఇతివృత్తం ఇదే తాత్వికతను స్పృశిస్తూ సాగుతుంది. ప్రముఖ హిందీ రచయిత్రి గీతాంజలిశ్రీ 2018లో ఈ నవల రాశారు. నిరుడు ఇంగ్లిష్‌లోకి అనూదితమైంది. ప్రపంచంలోని వైవిధ్యం, సమ్మిళితతత్వం దృష్టి కోణాల నుంచి చూస్తే బుకర్ తీసుకున్న నిర్ణయంలో ఎంతో విజ్ఞత ఉందని చాలామంది భావిస్తున్నారు. ఈ నవల ఆ రెండు అంశాలను చర్చించింది. భారతీయ భాషలలో వెలువడిన నవలకు అత్యున్నత బుకర్ పురస్కారం దక్కడం ఇదే తొలిసారి.

భారత్ మీద విభజన ప్రభావం ఇప్పటికీ తీవ్రంగానే ఉంది. కొందరి మనసుల మీద కూడా అది ఉంది. దాని నుంచి బయటపడడం అంత సులభం కూడా కాదు. అలా అని ఇది భారత విభజన ఇతివృత్తంగా సాగే నవల కాదు. అంతకు మించి ఆ విషాద ఘట్టంలోని పరిణామాలను ఒక స్త్రీ కోణం నుంచి పరిశీలించిన నవల.

గీతాంజలిశ్రీ ఐదవ నవల 'రెత్ సమాధి'. హిందీలో వెలువడిన ఈ నవలను డైసీ రాక్వెల్ (అమెరికా) 'టోంబ్ ఆఫ్ శాండ్' పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. ఇందులో ప్రధాన పాత్రను 'అమ్మ' పేరుతో చిత్రించారు రచయిత. ఈ కల్పిత పాత్ర అసలు పేరు చంద్ర–చంద్రప్రభ. వయసు 80 ఏళ్లు. భర్త మరణంతో తీవ్ర నిరాశా నిస్పృహలో కూరుకుపోయిన మహిళ. ఒక రకమైన సమాధి స్థితిలోకి జారిపోయింది. ఈ స్థితిని రచయిత్రి తనదైన విశిష్టశైలిలో చిత్రించారు. అసలు మహిళ తనకు తానే ఒక గాథ అంటారు గీతాంజలి. ఆమె ఆ దు:ఖం నుంచి బయటపడేవరకు ఆ పాత్ర వీపు భాగం నుంచే వర్ణన కనిపిస్తుంది. గోడ వైపు తిరిగి మాట్లాడుతూ

వెలువడింది. ఆమె రచనలన్నీ స్త్రీలతో జరిగిన సంభాషణలే. లేదా ఆమెను సానుభూతితో, ఇష్టంతో చూసినవారితో జరిపిన మాటామంతీ వంటివే. తనకు ఇష్టం లేకుండా నార్మండిలో తనకు గర్భస్రావం చేయించడం తనను ఎంత బాధించిందో, కుటుంబ జీవితంతో ఎంత అసంతృప్తి ఉండేదో కూడా ఆమె తన రచనలలో ఇచ్చారు. గర్భస్రావం చట్టబద్ధం కాకముందు, ఆమె దానిని ఏ తీరును ఎదుర్కొన్నారో చెప్పారు. ప్రఖ్యాత ఫ్రెంచ్ రచయిత్రి సైమన్ డీ బోవార్ ఆమె అభిమాన రచయిత్రి. స్వేచ్ఛాజీవితానికి సంబంధించి సైమన్ అభిప్రాయాలు అనీ రచనలలో కూడా ప్రతిబింబిస్తాయి. వివాహ, వివాహేతర సంబంధాలు, గర్భస్రావాలు వంటి అంశాలపై ఆమె వెలిబుచ్చిన అభిప్రాయాలు ఎంతో ఉదార స్వభావానికి పేరెన్నిక గన్న ఫ్రెంచ్ సమాజాన్ని కూడా కలవరపెట్టాయి. వీటిని గురించి తాను చెప్పడం వెనుక ఉద్దేశం సామాజిక అసమానతలను బయటపెట్టేందుకేనని అనీ చెప్పుకున్నారు. 1968లో ఫ్రాన్స్‌ను కదిలించిన సామాజిక తిరుగుబాటు కూడా ఆమెను కదిలించింది. ఆమె జ్ఞాపకాలు కేవలం రచనల కోసం ప్రోది చేసుకున్నట్టు కనిపించవు. అవన్నీ వ్యక్తిగతమే కాదు, విశ్వజనీనమైనవి. అంతేకాదు, రాజకీయ కోణం ఉన్నవి కూడా. జ్ఞాపకాలన్నింటిని సృజనాత్మక సాహిత్య ప్రక్రియలో భాగంగా చూడరు. కానీ అనీ తన జీవితానుభవాలను స్మృతులుగా చిత్రించకుండా సృజనాత్మక సాహిత్య రూపంలోకి తెచ్చారు. గెటింగ్ లాస్ట్, ఎక్స్‌టీరియర్స్, సింపుల్ పేషన్, ఏ మ్యాన్స్ ప్లేస్, ఏ గర్ల్స్ స్టోరీ, ఐ రిమెయిన్ ఇన్ డార్క్‌నెస్, హ్యాపెనింగ్, ది ఇయర్స్ వంటి అనీ రచనలు ప్రసిద్ధిగాంచాయి. అన్నీ సాహిత్య ప్రక్రియలో చెప్పిన జీవితానుభవాలే.

అనీ 1974లోనే సాహిత్య యాత్రను ఆరంభించారు. అప్పుడు రాసినదే లెస్ ఆర్మయిరీస్ వైడెస్ నవల. ఇది కూడా స్వీయ జీవితానుభవంతో రాసినదే. ఆమె చాలా ఆలస్యంగా రచనా వ్యాసంగాన్ని చేపట్టారు. నిజానికి కళాశాలలో చదువుతూ ఉండగానే ఆమె ఒక పుస్తకం రాశారు. దానిని ఒక ప్రచురణ కర్త నిరాకరించాడు. రచయిత్రి అత్యాశ కారణంగా తిరస్కరిస్తున్నట్టు ఆ ప్రచురణ కర్త చెప్పాడు. తరువాత తనకు ముప్పయ్ ఏళ్లు వచ్చే వరకు అనీ తిరిగి రచనల వైపు మళ్ల లేదు. క్లీన్డ్ ఔట్ పేరుతో ఇంగ్లిష్‌లోకి వచ్చిన ఈ నవల తన భర్తకు తెలియకుండా రహస్యంగా రాయవలసి వచ్చింది. ఎందుకంటే ఆమె రచనలను భర్త హేళన చేసేవాడు. భర్త కూడా ఆమె పీహెచ్‌డీ సిద్ధాంత వ్యాసం రాస్తున్నదనే అనుకున్నాడు. ఈ నవలనే గిల్‌మార్డ్ అనే ప్రముఖ ప్రచురణ సంస్థ ప్రచురించింది. తన రచనలను చిన్నచూపు చూసే భర్తతో, ఆ కాపురంతో తనకు సరిపడదని తేల్చుకునే సందర్భం ఆమెకు 1981లో ఎదురైంది. ఆ సంవత్సరం రాసిన 'ఎ ఫ్రోజెన్ ఉమన్' నవల అందుకు కారణం. అందులో కథా వస్తువు కూడా అదే. తరువాత ఆమె మళ్లీ పెళ్లి చేసుకోలేదు. మళ్లీ 1984లో లా ప్లైసీ అనే నవల రాశారు. అంటే ఒక మగాడి స్థానం. ఫ్రాన్స్‌లో ఒక చిన్నపట్టణంలో తన తండ్రితో ఆమెకు ఎదురైన అనుభవాలు, జ్ఞాపకాలను ఆమె ఇందులో వర్ణించారు. అనీ తండ్రి క్రూరంగా ప్రవర్తించేవాడు. తనకు 12 ఏళ్ల వయసులో తన తల్లిని తండ్రి చంపడానికి ప్రయత్నించిన ఉదంతాన్ని చూసి ఆమె కదలిపోయింది.ఆ జూన్‌లో, ఆదివారం మధ్యాహ్నం చంపాలని చూశాడని తన ఆత్మకథ షేమ్‌లో ప్రస్తావించారు.

షేమ్ అనే ఆమె ఆత్మకథ తొలి భాగాలన్నీ అనీ ప్రాథమిక పాఠశాల అనుభవాలే. ఆమె కేథలిక్‌లు నడిపే పాఠశాలలో చదువుకుంది. అక్కడ విద్యార్థులంతా మధ్య తరగతి లేదా శ్రామికవర్గ కుటుంబాల నుంచి వచ్చినవారే. కొంతకాలం అమ్మానాన్నలతో ఉన్న తరువాత వారికి దూరంగా వెళ్లిన ఘట్టాలను



కూడా రచయిత్రి చిత్రించారు. తన కౌమారం, తూర్పు యూరప్‌కు చెందిన ఒక యువకునితో జరిపిన ప్రేమాయణం, తన గర్భస్రావం, తల్లి మరణం, తనకు బ్రెస్ట్ కేన్సర్ వంటి అన్ని అంశాలతో అనుభూతులను మేళవించి ఆమె రచనలు చేశారు. వీటిని విస్పష్టంగా, నిర్భీకతతో అక్షరబద్ధం చేయడమే ఆమె రచనల విశిష్టత అని నోబెల్ పురస్కార న్యాయ నిర్ణేతలు వ్యాఖ్యానించారు.

ఆమె రచనలలో పదును కూడా చాలా ఎక్కువని విమర్శకులు అంటారు. 1992లో ఆమె రాసిన 'సింపుల్ పేషన్' నవల ఆమె కీర్తిని మరింత పెంచింది. ఒక విదేశీ దౌత్యవేత్తతో తన బంధాన్ని అనీ ఇందులో వర్ణించారు. తనకు ఎదురైన అనుభవాలను అనీ మళ్లీ మళ్లీ పరిశీలిస్తూ ఉంటారు. అలాగే సాహిత్యం గురించి ప్రస్తుతం చలామణి అవుతున్న నిర్వచనాలను అంగీకరించని విప్లవ సాహిత్యవేత్త అనీ. వ్యక్తిగత అనుభవంలో అంతర్గతంగా ఉండే సమష్టి అనుభవపు జాడను అక్షరబద్ధం చేయడంలోనే అనీ ప్రతిభ అంతా ఉందని చాలామంది రచయితలు చెబుతారు. అది కూడా మహిళలు, శ్రామికవర్గ జీవుల అనుభవాలనే ఆమె ఇతివృత్తాలుగా తీసుకుంటారు. అందుకే ఆమె ఆత్మకథలనీ సమష్టి ఆత్మకథలుగా కూడా చూడవచ్చునని అంటారు. ★

బుకర్ విజేత

## 'టోంబ్ ఆఫ్ శాండ్'

# సరిహద్దుల మీద సమరం



ఉంటుంది. అందులో నుంచి బయటపడడానికి ఆమె చేసిన ప్రయత్నమే కథా గమనంలో కీలకంగా కనిపిస్తుంది. కానీ ఈ క్రమంలో ఆమె తీసుకున్న నిర్ణయం కుటుంబాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తుంది. ఎందుకంటే ఒకరోజు భారతదేశం నుంచి ఆమె పాకిస్తాన్ వెళుతుంది. అందుకు కారణం లేకపోలేదు. బాల్యంలో తాను చూసిన వాటిలో ప్రగాఢమైన ముద్ర వేసినది భారత్–పాక్ విభజన విషాదమే. దాని నుంచి బయటపడలేని ఒక పరిస్థితే ఆమెను అక్కడికి ప్రయాణం కట్టించింది. ఆ విషాదం నుంచి వచ్చిన అనుభూతులను తల్లిగా, కూతురుగా, స్త్రీవాదాన్ని నమ్మిన వనితగా పునర్ మూల్యాంకన చేసుకోవాలని

కోరుకుంటుంది.

పాకిస్తాన్ వెళ్లాలని అలా అలవోకగా ఎలా నిర్ణయించుకున్నారామె! ఆమె ఇద్దరు సంతానంలో ఒకరు పాకిస్తాన్‌లోనే జర్నలిస్ట్‌గా పనిచేస్తున్నారు. కొడుకు పెద్దవాడు. 'పెద్ద' (బడే) పేరుతో అతడిని పిలుస్తుంటారు. పదేళ్ల తరువాత పుట్టిన కూతురిని 'అమ్మాయి' (బేటీ) అని పిలుస్తుంటారు. ఈమె పాకిస్తాన్‌లో జర్నలిస్టు. రచయిత/రచయిత్రి సర్వసాక్షి పాత్ర వహిస్తూ వెలువరించే శైలిలో ఉండే సౌలభ్యాన్ని ఈ నవలలో గీతాంజలి ప్రతిభావంతంగా ఉపయోగించుకున్నారని అనిపిస్తుంది. మనుషులతో పాటు జీవం లేని వస్తువులు కూడా ఇందులో పాత్రలే. గోడలు, తలుపులు, నడకలో సాయపడే ఊతకర్రలు ఇతివృత్తాన్ని వివరించడంలో తమవంతు పాత్రను నిర్వర్తిస్తూ ఉంటాయి. ఇవి కాక, రోసీ బువా పాత్ర మరొకటి. తాను ఎంతో అభ్యుదయ భావాలు కలిగిన దానినని భావించే కుమార్తె కూడా రోసీతో తన తల్లి బంధం గురించి భృకుటి ముడి వేస్తుంది. ఎందుకంటే రోసీ ఒక హిజ్రా.

గీతాంజలి పదబంధం ఈ నవలకు ఒక ప్రత్యేకత తెచ్చిందని విమర్శకులు చెబుతున్నారు. ఏ వర్ణన అయినా జీవితం దగ్గరకు తీసుకువచ్చే ఆమె ప్రతిభను బుకర్ కమిటీ కూడా ప్రశంసించింది. మహిళలకే పరిమితమైన క్షోభను, అది వారి మీద రచయిత్రి చూపుతున్న ప్రభావాన్ని ప్రపంచానికి కూడా అవగతమయ్యేటట్టు చేయడానికి ప్రయత్నించారు. 21వ శతాబ్దంలో తల్లులు, కూతుళ్ల గుణదోషాల గురించి రెచ్చగొట్టే తీరులో ఆమె విమర్శించింది. మానవాళిలో ఒక గందరగోళం ఉన్నదని, దాని గురించి తాను రాయగలనని ఆమె రెండు దశాబ్దాల క్రితం ఒక సందర్భంలో అన్నారు. ఇప్పుడు ఆ గందరగోళం మనుషులలో ఆంతరంగికంగానే కాదు, బాహ్య పరిస్థితులలో కూడా మరింత ముదిరింది. దాని ఫలితమే సరిహద్దులు మరిన్ని పెరుగుతున్నాయి. మరిన్ని విభజనలు కనిపిస్తున్నాయి. లెక్కలేనన్ని సమూహాలుగా విడిపోవడం కూడా అందుకే. ఇవన్నీ పాస్‌పోర్టులు, వీసాలు, వివాహ ధ్రువపత్రాల పేరుతో ఉంటున్నాయి. ఈ సరిహద్దులు, విభజనల మీదే గీతాంజలి ఆక్రోశమంతా. వ్యక్తిగత బంధాలకు ఇవి నిర్మిస్తున్న అడ్డుగోడల గురించే ఆమె ఆవేదన. ఇందులోని సాధ్యాసాధ్యాలు ఎలా ఉన్నా, అలాంటి అడ్డుగోడలు, తెరలు లేని ప్రపంచం ఒకనాడు ఉన్నదన్న వాస్తవాన్నయినా ఈ నవల ద్వారా తెలుసుకోవచ్చునన్న అభిప్రాయం ఉంది. అంతా సహృదయులే ఉన్న లోకాన్ని రచయిత్రి ఆకాంక్షించారు. ఆ విధంగా ఎల్లలు అవసరం లేని లోకాన్ని కోరుకున్నారు. ఈ నవలలోని పాత్రలన్నీ మంచి మనసులతోనే ఉండేటట్టు చిత్రించారామె. ఇందులోని అమ్మ పాత్ర కూడా అందుకు తగ్గట్టే ఆదర్శవంతమైనది. సిద్ధాంతాలు అస్తిత్వ రాజకీయాలు కాకుండా; కేవలం అనుభూతులు శాసించిన గతపు ఘడియలలో ఆమె జీవించింది. ఇప్పుడు 'విముక్తి' పొందిన 'స్త్రీవాద' కుమార్తె వెంట పాకిస్తాన్ వెళుతుంది. చిత్రంగా ఈ విముక్తి పొందిన స్త్రీవాది, పాకిస్తాన్‌లో ఉన్న తన కంటే, శత్రుదేశమైన భారత్‌లో ఉన్న తన తల్లి ఎంతటి స్వేచ్ఛను అనుభవించిందో తెలుసుకుంటుంది. విలువైనది ఏదైనా అది సరిహద్దులను అధిగమించి తీరుతుంది అంటారు రచయిత్రి. బహుశా అవి మానవీయ అనుభూతులే కావచ్చు. ఆ అనుభూతులకు వేదిక అయిన నేలకే ఆమె సరిహద్దులు దాటి వెళుతుంది. ఇంతకీ సరిహద్దు అంటే ఒక అస్తిత్వం చుట్టూ కట్టిన గోడ అంటారు రచయిత్రి. అలాగే సరిహద్దు అంటే చావుపుట్టుకలకి వారధి అని నిర్వచిస్తుంది. వాటిని వేరు చేయలేవని ఆమె భావం.

– జాగృతి డెస్క్



అనువాదకురాలితో గీతాంజలిశ్రీ



**ప్రతిపక్ష శాసనసభ్యుడు రాజీనామా చేస్తే, అధికారపక్షం ఆనందించాలి. దీనికి భిన్నంగా తెలంగాణలో అధికారంలో ఉన్న తెరాస భయంతో క్రోధంతో గంగ వెర్రులెత్తిపోతున్నది. ఈ పరిణామాల వెనుక కారణాలను పరిశీలించాలి. 'ఉప ఎన్నికతో రాష్ట్రంలోని ప్రధాన పక్షాలన్నింటికీ తమ సత్తా చాటిచెప్పే అవకాశం వచ్చింది. ప్రజలు కోరుకున్నవారిని గెలిపించుకొంటారు. గెలుపొందిన వారు అభినందనలందుకొంటారు. ఓడినవారు మరో అవకాశం కోసం సిద్ధపడతారు. పైగా ఈ ఉప ఎన్నిక ఫలితం రాష్ట్ర ప్రభుత్వ మనుగడ మీద ఎలాంటి ప్రభావాన్నీ చూపబోవటంలేదు' అని అనుకోవలసి ఉండగా కొందరు దీనికి భిన్నంగా ఆలోచించటమే మునుగోడు ఉప ఎన్నికకు ప్రాధాన్యాన్ని తెచ్చిపెట్టింది.**

# మునుగోడుతో

ప్రజాస్వామ్య పంథాలో ఆలోచించి, నిబ్బరంగా వ్యవహరించవలసిన తీరు నుండి ప్రక్కకు జరిగి స్పందించినవారిలో మొదట చెప్పుకోవలసిన వారు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు. 119 మంది సభ్యులున్న శాసనసభలో 100కు పైగా తమ పార్టీవారే ఉన్నారు. అయినా ఆ ఎన్నికలో గెలిచి తీరవలసిందేననీ, ఇందుకు ఎంత దూరం వెళ్లడానికైనా వెనుకాడరాదనీ ఆయన అనుకోవటమే గాక, రకరకాల బాధ్యతలలో ఉన్నవారికి తదనుగుణ మైన నిర్దేశాలు జారీ చేస్తున్నారు. ఈ ఉప ఎన్నిక తెరాస పార్టీకి 'ఇజ్జత్ కా సవాల్'గా తయారైంది.

నిజానికి 'ఇజ్జత్ కా సవాల్' అనుకుంటూ పూర్తి శక్తితో పోరాడవలసిన పార్టీ ఏదన్నా ఉందీ అంటే, అది కాంగ్రెస్. గెలిచిన 12 మంది శాసనసభ్యులు ఒకటి రెండు నెలలలోనే పార్టీకి 'పచ్చి' చెప్పేసి, తెరాసలో చేరిపోయారు. ఆ స్థానాలలో ఉప ఎన్నికలు తేవడం కాంగ్రెస్ వల్ల కాలేదు. ఇప్పుడు మరో శాసనసభ్యుడు పార్టీకీ, శాసనసభ్యత్వానికీ రాజీనామాలిచ్చి, ఇంకొక పార్టీలో చేరితే ప్రజలు 'పార్టీ మారిన వ్యక్తి' వైపున లేరని, తమ వైపునే ఉన్నారని రుజువు చేసుకోవలసిన అవసరం కాంగ్రెస్‌దే. ఆ అవకాశాన్ని అంది పుచ్చుకొని, సత్తా నిరూపించుకోలేకపోతే, తెలంగాణపై పట్టు సంపాదించగలమన్న ఆశలను మూసీ నదిలో కలిపేసుకోవచ్చు.

మునుగోడు ఎన్నికల షెడ్యూలు ప్రకటించినదే తడవుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ భైంస నుండి కరీంనగర్‌కు తలపెట్టిన

డా. వడ్డి విజయసారథి



# తెరాసకు ముగుతాడు!

పాదయాత్రను వాయిదా వేసుకుని, శక్తియుక్తులన్నీ మునుగోడులో మోహరించడానికి సిద్ధమయ్యారు. కానీ కాంగ్రెస్ వ్యూహకర్తలు విచిత్రమైన స్థితిలో ఇరుక్కుపోయారు. పార్టీ మాజీ అధ్యక్షుని కన్యా కుమారి–కశ్మీర్ పాదయాత్ర ఉప ఎన్నిక సమయం లోనే తెలంగాణలో సాగనున్నది. యాత్రలో జనసమీకరణ, ఇతర ఏర్పాట్లపై దృష్టి పెట్టాలా? మునుగోడులో 'ఇంటింటికీ తిరిగి ఓటర్ల పాదాలు పట్టుకొని లక్ష ఓట్లు సాధించాలి' అన్న లక్ష్యం మీద దృష్టి పెట్టాలా? ఈ సందిగ్ధం నుండి బయట పడలేకపోతున్నారు. 'రెంటికి చెడ్డ రేవంత్' అనేది ముందు ముందు సామెతగా స్థిరపడగల సూచనలు కనబడుతున్నాయి.

సవాలు లేని అవకాశం ఉండదు. బలిష్ఠుల ముందుకు అవకాశాలు సవాళ్ల రూపంలో వస్తాయి. వారు భయపడక, అదొక అవకాశంగా దొరకబుచ్చు కొని ప్రయోజనకరంగా మలుచుకుంటారు. ఈ ఉపఎన్నికను బీజేపీ ఆ దృష్టితోనే చూస్తున్నది. అభ్యర్థిగా రంగంలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకుని 'వచ్చే సంవత్సరం జరిగే శాసనసభ ఎన్నికలలో విజయం బీజేపీదే! ఈ విషయంలో సందేహమే లేదు' అని నిరూపించుకో గోరుతున్నది.

ఈ విషయాన్ని సమగ్రంగా గ్రహించడానికి గత 13,14 సంవత్సరాలలో జరిగిన కొన్ని ఉప ఎన్నికల సరళిని పరిశీలించాలి. 2009 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు విజయం సాధించి, మరోసారి అధికారాన్ని కైవసం చేసుకొన్నది. అయితే మాజీమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ నిజామాబాద్‌లో ఓటమి పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ గెలిచారు. ఆరునెలలు కూడా తిరగకుండానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సమస్యపై, తెరాస, బీజేపీలకు చెందిన శాసనసభ్యులు రాజీనామాలు సమర్పించారు. యెండల లక్ష్మీనారాయణ రాజీనామాతో జరిగిన ఉప ఎన్నికలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మళ్లీ రంగంలోకి దిగారు. ఉప ఎన్నికలో తమ దృష్టిని అక్కడే కేంద్రీకరిస్తాం కాబట్టి, ఇప్పుడు ఓటమికి అవకాశం ఉందని ఆయన ఆశించారు. కాని, అందరిని ఆశ్చర్యపరుస్తూ లక్ష్మీనారాయణ మరోసారి విజయం సాధించారు. తెలంగాణలో బీజేపీ ఒక శక్తిగా అవతరిస్తున్నదని కాంగ్రెసు అధిష్ఠానం గుర్తించిన మొదటి సందర్భమిది.

మహబూబ్‌నగర్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇండిపెండెంట్ శాసనసభ్యుడు 2011లో మరణిం చగా ఉపఎన్నిక జరిగింది. కాంగ్రెస్, తెదేపా, తెరాస పార్టీలను ఓడించి, కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశిం చిన ఎన్నం శ్రీనివాసరెడ్డి బీజేపీ అభ్యర్థిగా గెలిచారు. 2014 సాధారణ ఎన్నికలలోగా తెలంగాణ విషయమై ఒక నిర్ణయం చేయక తప్పదని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒక కుదుపు కుదిపి హెచ్చరించిన సందర్భమిది. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల ఫలితాలు మన కనుల ముందు సంభవించిన పరిణామాలే. 'ఆర్థికాభివృద్ధి కేవలం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటలకే పరిమితమై ఉండాలా? ఆ మూడు నియోజక వర్గాలకు నడుమన ఉన్న దుబ్బాకలో ఎందుకు అభివృద్ధి లేదు?' అన్న ప్రశ్నే ప్రధాన ప్రచారాస్త్రంగా బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందనరావు దుబ్బాకలో రంగంలో దిగారు. అధికారపక్షం అంచనాలను తలక్రిందులు చేస్తూ, విజయం సాధించారు. రాజకీయ పక్షాలు చూపించే అరచేతి వైకుంఠాలకు, అభ్యర్థులు కురిపించే కనక వర్షాలకు మోసపోరాదని, ఒక మారుమూల గ్రామీణ నియోజకవర్గ ప్రజలు ప్రదర్శించిన వివేకం దేశమంతటా ఆనందోత్సాహాలను వెదజల్లింది.

కొంతమంది అహంకారం పెరిగి, సమస్యలు కొని తెచ్చుకొంటారు. అలా కేసీఆర్ కొని తెచ్చుకొన్న సమస్య హుజురాబాద్ ఉప ఎన్నిక. తన మంత్రివర్గ సభ్యుడు ఈటల రాజేందర్‌కి పొగబెట్టి పంపే ప్రయత్నాలు చేసినపుడు, ఆయన పార్టీకీ, శాసనసభ్యత్వానికీ రాజీనామా చేశారు. కేసీఆర్ ఊహించని విధంగా, ఈటల బీజేపీలో చేరారు. తర్వాత చేతులు కాలుతున్న తరుణంలో తెరాసా చేయని విన్యాసాలు లేవు. అయినా మంచి మెజారిటీతో ఈటల ఆ స్థానాన్ని నిలబెట్టుకొన్నారు. తెలంగాణ గడ్డపై కేసిఆర్ మాయమాటలకు కాలం చెల్లినదనీ, బీజేపీ అనుకూల వాతావరణం దిన దిన ప్రవర్ధ మానమవుతున్నదని రుజువు చేశారు.

మునుగోడు ఉప ఎన్నిక వీటికి కొనసాగింపు. కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలితే గాని, ఆ ప్రహారం కూడా బీజేపీ వైపు నుండి వస్తేగాని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు గురించి సత్వర నిర్ణయం చేయాలనే వివేకం కాంగ్రెసు అధిష్ఠానంలో మేల్కొనలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత, తమ పార్టీ పేరులోనే తెలంగాణ ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఏకైక అంశంగా తమ పార్టీ ఏర్పడినది, కాబట్టి తెలంగాణను పాలించే హక్కు తమ స్వంతమని తెరాసా అధినాయకులు భావిస్తున్నారు. అయితే ఈ ఎనిమిది సంవత్సరాల తెరాస పాలనా కాలంలో తెలంగాణవాదులందరినీ ప్రక్కకు నెట్టివేశారని, కేవలం కేసీఆర్ భజనపరులు ఫలాలను అందుకొంటున్నారని ప్రజలు గుర్తిస్తున్నారు.

బీజేపీకి సంబంధించినంతవరకు 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు' ఏకైక అంశం కాదు. అలాగని తెలంగాణకు సంబంధించి అంశాన్ని నిర్లక్ష్యం చేయదు. తెలంగాణ ప్రజల పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధత తెరాస నిబద్ధత కంటే లోతైనది, గాఢమైనది. దేశ సమైక్యతకు, ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణమైనది – అనే అవగాహన ప్రజలకు అందించటానికి బీజేపీ చేస్తున్న కృషి ఫలితాల నిస్తున్నది. ఈ క్రమంలో మునుగోడు ఫలితం వరుసగా ముచ్చటైన మూడవ విజయం కాబోతున్నదనే చెప్పాలి. ★




# 'విముక్తి'లో గేయాలూ ఆయుధాలే



దాశరథి

"చెమట చుక్కల్లోనే శ్రమైక సౌందర్యం ఉంటుంది" శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదని ఒక కవి అన్నట్లు, శ్రమ సాధనంగా ఆటపాటల్లోనూ, పనిపాటల్లోనూ, ఆచార వ్యవహారాల్లోనూ తమ జీవితాన్నే పాటగా పాడుకుంటారు. ఇవన్నీ అప్పటికప్పుడు ఆయా పనుల్లో భాగంగా శ్రమ జీవుల నోళ్ల నుంచి ఆశువుగా వెలువడినవి. ఇలా వెలువడడాన్నే మౌఖిక రూపం అంటారు.

రజాకార్ల విజృంభణ వలన అన్ని రకాల ప్రజలు ఒకే వేదిక మీదకి రాలేకపోయినప్పటికీ ఒకే సాధారణ లక్ష్యంతో పని చేయడానికి ముందుకు వచ్చారు. పోరాటాల్లో చనిపోయిన వీరుల గురించి తలుచుకోవాలని, తెలంగాణా సంకెళ్లు తెంపేయాలని దాశరథి కోరారు. ***"భేరిని కొడదాము లేండోయి నైజాము/ఘోరీ కడుదాము రండోయి"*** అని పాడుకున్నారు.

వెలుగులోకి రాని కొన్ని పోరాటాలు, వీరుల స్మరణ ప్రజల పాటల్లో చోటు చేసుకున్నాయి. వీరుల గురించే కాకుండా ప్రజా శత్రువులైన రజాకారు నాయకుల మీదా, పోలీసు అధికారుల మీదా పాటలు కట్టారు. దొరలను కసి, కోపంతో తిట్టడం ప్రజల పాటల్లో సర్వ సాధారణ లక్షణమైంది. విసునూరి రామచంద్రారెడ్డి, ఆయన తల్లి జానమ్మ జిన్నారెడ్డి, ప్రతాప రెడ్డి మొదలయిన దౌర్జన్యపరుల మీద పాటలు కట్టడం కన్పిస్తుంది.

**'నైజాం సర్కారోడా / నాజీలమించినోడా / యమ బాధలు పెడితివి కొడుకో / నైజాం సర్కరోడా'** అనే పాటలు ప్రచారంలోకి వచ్చాయి.

**'మోతుకూరి అమీనోడా / మూరేటి గడ్డపోడా / మా పానం తింటివి కొడకో ..'** అంటూ మోత్కూరి అమీను చేసిన ఘోర కృత్యాలను పాడుకున్నారు.

***'నైజాం రాష్ట్రమందు సోదరా / నల్లగొండ జిల్లా యందు తాలూకా బోనగిరి తాహతు ఆలేటిలోన / గుండగూడెం పటేలు గూడెం ప్రజలనంతా / సిద్ధేంకి టంగుటూరి ప్రజలంతా / సిద్ధమై నిలిచారు / జయ జయ ధ్వనులతోడ ఈ ప్రజలు / జయభేరి మోగించగా / పాపపు అమీను ఫైరింగ్ చేయదలచి విషపు కుట్రలు పన్నేరా'***

సిద్దంకి, టంగుటూరు, గ్రామ ప్రజలపై కాల్పులు జరిపిన పోలీసు అమీనుపై వచ్చిన పాట. అక్కలను చెల్లెళ్లను చెరిచినందుకు ప్రజలు సీతమ్మపేట వద్ద పన్నెండు మంది నైజాం మిలటరీ వాళ్లను చంపి ప్రతీకారం తీర్చుకున్నారు.

కాశిం రజ్వీ ఏర్పాటు చేసిన రజాకార్లు మతతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజలను అణచివేయాలని చూశారు. గ్రామాలపైబడి లూటీలకు దిగారు. గ్రామాల్లో పరిస్థితి దారుణంగా మారింది. రజాకార్లు భూస్వాములకు తోడుగా నిలిచారు. లెవీ తదితర పన్నులు కట్టడం మానేసిన ప్రజలను కేసుల్లో ఇరికించి పోలీసులు డబ్బులు గుంజసాగారు. కనిపించిన వారి ఆస్తులనల్లా కొల్లగొట్టారు. కోళ్లు మేకలు లాక్కున్నారు. అవసరమైనంత ధాన్యాన్ని తీసుకుని మిగతాది కాల్చివేశారు. ఇలాంటి చర్యలు సంస్థానంలో సర్వ సాధారణమయ్యాయి. గ్రామాలకు గ్రామాలనే కాలబెట్టి సామూహిక దహనకాండ జరిపారు. "నరలోకపు జాగిలాములు గొలుసు త్రెంచుక" గ్రామాలపై విరుచుకుపడ్డాయి. ఇలాంటి దారుణాలు ఎన్ని జరిగాయో లెక్కలేదు, వీటిని ఎవరూ నమోదు చేయలేదు. ఆ దాడుల్లో వీరోచితంగా మరణించిన వీరుల వివరాలు లెక్క తేలలేదు. అందుకే ఒక కవి ***"లెక్కెంతో చెప్తారా/ వివరంగా చెప్తారా/ రఘునాథపల్లి అడవుల్లో / కాల్చి చంపిన వీరుల / లెక్కెంతో చెప్తారా?"*** – అని ప్రశ్నించాడు.


ఇలాంటిదే తెలకపల్లి యాదగిరి పాట.

***ఓరోరి నైజమోడా / ఓరోరి మిలటరోడా!***
***పొంగెల పోతివోరి / కుంగేది సత్యమోరి!***
***మాదు అక్క చెల్లెళ్లను / నీచాతి నీచంగాను!***
***నిలబెట్టి చెరిచిరోరి / నిక్కంబు చూడరోరి!***
***సీతమ్మపేట వద్ద పన్నెండు మంది నీదు***
***ఫాసిస్టు మిలటిరోళ్ల పంపాము నరకపురికి***
***పాపంబు పండెనోరి నిజాం మిలటిరోడా!***

తొండ్రాయి, మొండ్రాయి, తిరుమలగిరి వద్ద మొండి పోలీసులతో జరిగిన పోరాటాన్ని వర్ణిస్తున్నది. ఈ పోరాటంలో యాదగిరి మొండి గుండెతో దండిగా పోరాడట.

***"కోట పాటీ దాడి యాడన్న / బల్ భేషుగా చేసావు యాడన్నా / అందుకో జోహార్ యాడన్న"***

ఆ పోరాటంలో మరణించిన వీరుల గురించి వివరాలు కూడా తెలుస్తున్నాయి. మంట మండేటి గడ్డి వాములో కాళ్ళు చేతులు కట్టి విసిరేశారు.



**కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు

వేలాది మందిని జైళ్లలో పెట్టారు. పోలీసు క్యాంపులు ఊళ్లో చేరాయి. కొన్ని ఊళ్లకు ఊళ్లే క్యాంపులుగా మారాయి ఐనా "రణభేరి మ్రోగింది, రావోయి మొనగాడా" అని పాడుకున్నారు.

"ఆంధ్ర వీరులు బాలచంద్రులై లేవాలి, వీరమాంబలు రుద్రమాంబలై రావాలి" అని ఓ కవి పాడగా ముసలమ్మలు, ముసలయ్యలు లేచారు వారి చేతి కందిన కర్ర బడితలు చేబట్టారు.

హనుమంతు, ఆ పదాలనే పల్లవిగా చేసుకుని..

***"లేరా లేరా రారా వేగమే***
***రైతా! కూలీ! రావూ రెడ్డీ***
***కూర్మా గొల్ల కుమ్మరి కమ్మరి***
***చాకలి మంగల హరిజన గిరిజన***
***నడవరా ముందుకు నడుం బిగించి***
***కొడవలి, కటారి, గొడ్డలి, చిల్ల***
***బాకూ వడిసెల బర్సి తుపాకి***
***చేకొని రణమున దూకర జైయని***


మీర్జా ఇస్మాయిల్ / సుద్దాల హనుమంతు

ఆగస్టు 1946 నుండి 1947 మే వరకు హైదరాబాద్ ప్రధానిగా పని చేసిన మీర్జా ఇస్మాయిలు, ఆ కాలంలో జరిగిన దౌర్జన్యాలకు కారకుండంటూ అనేక పాటలు కట్టారు.

ఒక ఊళ్లో రజాకార్లకు ఆశ్రయమిచ్చిన దొర గడి మీదికి పిల్లలు, పెద్దలు కలసికట్టుగా దాడిచేయగా, రజాకార్లు వారిపై కాల్పులు సాగించారు. అయినా ప్రజలు ఎదురు నిలబడి గడి తలుపులు పగుల గొట్టారు. ఎత్తులో ఉండి రాళ్లు రువ్వుతున్న రజాకార్లు, గూండాలను ఎలా ఎదుర్కోవాలో ప్రజలకు అర్థం కాలేదు. చేతి కర్ర ఆసరాతో అక్కడ నిలబడ్డ ముసలమ్మ **"వేయ్ వేయ్ వేయర దెబ్బా/ దెబ్బకు దెబ్బ వేయ్ వేయ్"** అంటూ ఆవేశంలో తన ఊత కర్రను లయబద్ధంగా నేలకేసి కొట్టింది. ఆమె స్ఫూర్తితో ప్రజలు తమ వద్ద ఉన్న గుతుపలు (రజాకార్లతో పోరాడటానికి తయారు చేసుకున్న సేవ కర్రలు) అందరూ నేలను కొడుతూ లయబద్ధంగా "వేయ్ వేయ్, దెబ్బకు దెబ్బ" అనేది ఒక నినాదంగా మారి ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఆ దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న సుద్దాల

***నరకర ఎగబడి పొడవర తెగబడి***
***ఏటుకు ఇద్దరు పోటుకు ముగ్గురు"*** అని పాటను తయారు చేశారు.

సూర్యాపేట తాలూకా గ్రామాల్లోని స్త్రీలను

నైజాం చీకటి యుగంలో బయటకు రానియ్యని ఎన్నో విషయాలను గ్రామస్థాయిలో గల పాతతరం వారి దగ్గర తెలుసుకోగలం. ఎంతో పరిశోధన జరిగితే తప్ప నైజాం చీకటి యుగం లోని "గడీల చరిత్ర", "రజాకారుల దుర్మార్గాలు" పూర్తిగా బయటకు రావు.

చెరచడానికి ప్రయత్నించిన రజాకారుల ఆటలు ప్రజలు సాగనివ్వలేదు. రజాకార్లను వెంట తరముగా వారు భూస్వామి గడిలో రెండవ అంతస్తులో దూరి తలుపులు బిగించుకున్నారు. కిటికీల గుండా ప్రజలపై కాల్పులు జరుపుతున్నారు. ఆ ప్రజల నుండి ఓ పండు ముదుసలి గట్టిగా "ఇంకా చూస్తున్నారేమిరా? ఊదరపెట్టి ఆదరగొట్టక" అని కేకేసింది. వెంటనే ఎండు మిరపకాయలు గడ్డిలో వేసి గడ్డి చుట్టూ పొగ బెట్టారు. దానితో రజాకార్లు ఆ ఘాటును భరించలేక లొంగిపోయారు. ఇలా ఎన్నో గేయాలు రజాకార్ల వల్ల కలిగిన గాయాలకు ఊరట కలిగించి కర్తవ్యోన్ముఖులను చేశాయి.

నైజాం చీకటి యుగంలో బయటకు రానియ్యని ఎన్నో విషయాలను గ్రామస్థాయిలో గల పాతతరం వారి దగ్గర తెలుసుకోగలం. ఎంతో పరిశోధన జరిగితే తప్ప నైజాం చీకటి యుగంలోని "గడీల చరిత్ర", "రజాకారుల దుర్మార్గాలు" పూర్తిగా బయటకు రావు. ★

**ప్రోత్సాహక బహుమతి పొందిన కార్టూన్**



## శివోహం

సామాజిక మాధ్యమాలలో బాగా ప్రవేశం ఉన్నవారికి ఎరిక్ సోహిమ్ పేరు చిరపరిచితమే. ఆయన నార్వే దౌత్యవేత్త. నభూతో నభవిష్యతి అన్న తీరులో ఉండే ట్వీట్‌లు ఆయన సొంతం. సెప్టెంబర్ చివరన ఆయన పెట్టిన ఒక ట్వీట్ చూపరులను దిగ్భ్రాంతులను చేసింది. ఈసారి ఆయన వెలుగులోకి తెచ్చినది– ప్రపంచంలోనే అతి ఎత్తయిన ప్రదేశంలో ఉన్న శివాలయం. ఇది ఆయన హిమాలయాల మీదకు డ్రోన్‌ను పంపించి తీసిన ఫొటో. అపురూపమైన భారతావనిలోని ఉత్తరాఖండ్ దగ్గరి మంచుకొండలలోని ఈ మహాదేవ మందిరం ప్రపంచంలోనే ఎత్తయిన ప్రదేశంలో ఉన్నదని, ఇది 5000 ఏళ్ల క్రితం నాటి కట్టడమని ఆయన వ్యాఖ్య రాశారు. తుంగనాథ్ ఆలయానికి సమీపంలోని ఈ ఆలయం మంచు కింద ఉండిపోయిందని కూడా ఆయన చెప్పారు. పంచ్‌కేదార్ ఆలయాలుగా ప్రసిద్ధమైన ఐదు ఆలయాలలో తుంగనాథ్ ఎత్తయిన ప్రదేశంలో ఉంది. పైగా వీడియోకు ఆయన సుశాంత్ సింగ్ రాజ్‌పుత్, శారా అలీఖాన్ నటించిన కేదార్‌నాథ్ సినిమాలోని పాటను కూడా నేపథ్యంలో వినిపించారు. ఈ ఆలయం దగ్గర ఉన్న మరొక కట్టడం పైన ముగ్గురు నలుగురు మనుషులు కూడా కనిపించారు. సెప్టెంబర్ 25న ఈ వీడియో వైరల్ అయింది. అయితే ఎత్తయిన ప్రదేశం, గుడి పురాతనత్వం గురించి కొన్ని భిన్నాభిప్రాయాలు వచ్చాయి.

## ప్రపంచంలోనే ఎత్తయిన శివాలయం





# పులుల సంరక్షణ

భారతదేశంలో అడుగడుగునా ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించి ఆనవాళ్లు కనిపిస్తాయి. ఇటీవల మధ్యప్రదేశ్‌లోని బాంధవ్‌గఢ్ అడవులలో భారత పురాతత్త్వ శాఖ (జబల్‌పూర్ విభాగం) తవ్వకాలు జరిపితే అసాధారణమైన కళాఖండాలు బయటపడ్డాయి. పులుల సంరక్షణ కేంద్రంగా ఉన్న అడవిలో ఈ సంవత్సరం మే, జూన్ మాసాలలో ఈ తవ్వకాలు జరిగాయి. ఆ ప్రాంతంలో 170 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ పులుల సంరక్షణ కేంద్రం ఉంది. అక్కడే 26 పురాతన దేవాలయాలు, మరొక 26 గుహలు, 2 ఆరామాలు, రెండు పొట్టి స్తూపాలు బయట పడ్డాయి. 24 శిలాశాసనాలు, 46 విగ్రహాలు, కొన్ని నాణేలు కూడా దొరికాయి. శివలింగాల రూపంలోను, వరాహం ఆకారంలోను శిల్పాలు బయటపడ్డాయి. చాలా అరుదుగా దొరికే చైత్య ఆకారపు ద్వారాలు ఇక్కడ ఉన్నాయి. ఈ శిథిలాలన్నీ హిందూ పాలకుల కాలం నాటివేనని పురాతత్త్వవేత్తలు భావిస్తున్నారు. హిందూ, బౌద్ధ కట్టడాలు ఒక్కచోటే ఉండడం అంటే, నాడు విలసిల్లిన మత సామరస్యానికి తార్కాణమేనని కూడా చెబుతున్నారు.

బాంధవగఢ్ ప్రాంతాన్ని 1968లో జాతీయ పార్కుగా ప్రభుత్వం ప్రకటించింది. 1993లో పులుల సంరక్షణ కేంద్రంగా మార్చారు. తూర్పు సాత్పురా కొండలలో ఉమారియా ప్రాంతంలో ఈ ప్రదేశం ఉంది. ఇది కట్నీ జిల్లా పరిధిలోనిది. బాంధవగఢ్ అంటే సహోదరత్వాన్ని ఇచ్చే కోట అని అర్థం. నారద పాంచరాత్ర, శివపురాణాలలో ఈ కోట ప్రస్తావన ఉంది. అలాగే రామాయణ ఘట్టాలతో కూడా ఈ ప్రాంతానికి అనుబంధం ఉంది. దేశం మూలమూలనా ఉన్న శిథిలాలను చూసొచ్చిన భారత పురాతత్త్వ శాఖ వ్యవస్థాపకుడు అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్ (1814–1893) కూడా ఈ ప్రదేశాలకు రాలేదు. గుహలు క్రీస్తుశకం రెండో శతాబ్దం, ఐదో శతాబ్దాల మధ్య చెక్కినవని భావిస్తున్నారు. చైత్య తరహా తలుపులు ఉండడం వల్ల ఈ గుహలు




# కేంద్రంలో భారీ వరాహ ప్రతిమ

మహాయాన బౌద్ధం కాలానివని కూడా భావిస్తున్నారు. బ్రాహ్మీ లిపిలో ఉన్న ఈ శాసనాలు కూడా అదే కాలానికి చెందినవి అంటున్నారు. ఆ పురాతన ఆలయాలు కాలచురి వంశీయుల కాలం (క్రీస్తుశకం 9, 11 శతాబ్దాలు) నాటివని అంచనా వేస్తున్నారు. ఇందులో రెండు శైవ మతాలు కూడా ఉన్నట్టు అంచనా. శాసనాలలో మహారాజ భీమసేన, మహారాజా పోతసిరి, మహారాజ భట్టదేవ పేర్లు ఉన్నాయి. నిజానికి ఇక్కడ కొన్ని పురాతన అవశేషాలు ఉన్నట్టు 1938లోనే కనుగొన్నా ఇప్పటికి తవ్వకాలు చేపట్టారు.

తాలా పర్యాటక కేంద్ర పరిధిలోని ఈ ప్రాంతం ఒకప్పుడు నాగరికతతో విలసిల్లిందని తెలుస్తోంది. అయితే ఇప్పుడు అంతా వన్య ప్రాణులతో నిండి ఉంది. ఈ అడవిలోనే, అంటే బాంధవగఢ్ కొండలలోనే ఒక ఎత్తయిన ప్రదేశంలో ఒక కోటకు సంబంధించిన శిథిలాలు ఉన్నాయి. ఇవి కూడా ఈ పులుల సంరక్షణ కేంద్రానికి వచ్చేవారికి అదనపు ఆకర్షణగానే ఉన్నాయి. ఇక్కడ బయటపడిన గుహలు దాదాపు 1800 ఏళ్ల నాటివని నిర్ధారించినా వాటిని చెక్కించిన రాజులను గుర్తించడానికి ఇంకా పరిశోధన జరగవలసి ఉంది. శతాబ్దాలుగా ఈ గుహలన్నీ పులులకు ఆవాసంగా ఉన్నాయి. ఇటీవల ఏనుగులు కూడా ఇక్కడే ఆవాసం ఏర్పరుచుకున్నాయి. కొత్తగా కనుగొన్న 26 గుహలే కాకుండా ఈ ప్రాంతంలో, దాదాపు ఐదు కిలోమీటర్ల పరిధిలో 42 గుహలు ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతం దేశ ప్రజలనే కాక, విదేశీ యాత్రికులను కూడా విశేషంగా ఆకర్షిస్తూ ఉంటుంది. ఇవన్నీ సహజమైనవి కావు. చెక్కినవే కావడం విశేషం. ఈ ప్రాంతంలోనే పెద్ద గుహగా చెప్పుకునేదానిలోనే భారీ శేషసాయి శిల్పం ఉంది.

బాంధవ్‌గఢ్ కొండలలో లభ్యమైన ఈ శిథిలాలు బాఘేల్‌ఖండ్ చరిత్రకు కొత్త వెలుగును ఇవ్వబోతున్నని. బాఘేల్‌ఖండ్ 14వ శతాబ్దానికి చెందిన వాఘేలా రాజపుత్రుల చరిత్రను చెబుతుంది. వీరు నేటి మధ్యప్రదేశ్ ప్రాంతంలోనే కాకుండా, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా తమ ఆధిపత్యాన్ని చలాయించారు. బయటపడిన 26 గుహలు మహాయాన బౌద్ధం కాలానివని అనుకుంటున్నారు. వీటి చరిత్రను వెలికి తీయవలసి ఉంది. అయితే ప్రాథమిక అంచనాను బట్టి ఇవి ఔరంగాబాద్‌లోని అజంతా గుహల కాలం నాటివి కావచ్చునని భావిస్తున్నారు. అజంతాకు యునెస్కో గుర్తింపు ఉంది. కొత్తగా కనిపించిన ఈ 26 గుహలు, గతంలోనే బయటపడినవి అన్నీ కలిపి 76 వరకు ఉంటాయని అంచనా. ఇక ఇక్కడ కనుగొన్న ఆలయాలు కాలచురియా కాలం నాటివి. వీరు గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలను పాలించారు. అజంతా, ఎలిఫెంటా గుహలలో మొదటిదశకు చెందినవి వీరి కాలంలోనివే. కొన్ని శిథిలాల లక్షణాలను బట్టి గుప్తుల కాలానికి చెందినవిగా చెబుతున్నారు. వరాహ, మత్స్య అవతారాల శిల్పాలు కూడా ఉన్నాయి. ★



# దుబాయ్‌లో ఓంకారనాదం


విదేశాల నుంచి ఇక్కడికి వచ్చి, ఇక్కడి విశ్వాసాలతో మమేకమైన వారిని హిందూత్వం మనసారా అక్కున చేర్చుకుంది. విదేశాలకు అతిథిగా వెళ్లినప్పుడు అక్కడి జీవనంతో, వాస్తుతో, నమ్మకాలతో హిందూత్వం విభేదించలేదు కూడా. ఇందుకు తాజా ఉదాహరణ దుబాయ్‌లో ఈ దసరా నుంచి పూజలు అందుకుంటున్న శివాలయమే. అక్కడి జెబెల్‌అలీ గ్రామంలో హిందూ, అరబిక్ వాస్తు శైలుల సమ్మేళనంతో నిర్మించిన ఆ శివాలయాన్ని ఇటీవలి కాలపు వాస్తు అద్భుతమని చెబుతున్నారు. మూడేళ్ల పాటు నిర్మించిన ఈ ఆలయంలో అణువణువూ కళాత్మకంగా తీర్చిదిద్దారు. పాలరాయి, ఇత్తడి, ఇతర నిర్మాణ సామగ్రితో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం వాస్తు శిల్పం అద్భుతంగానే కాదు, ఎమిరేట్‌లో అతి పెద్ద హిందూ దేవాలయంగా కూడా ప్రత్యేకతను సంతరించుకుంది.

ఈ ఆలయ నిర్మాణంలో 900 టన్నుల ఇనుము, 6000 చదరపు అడుగుల కాంక్రీట్, 1500 చదరపు అడుగుల పాలరాయి వినియోగించారు. ప్రధాన ప్రార్థనా మందిరం 5000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. ఇందులో 1500 మంది ఏకకాలంలో పూజాదికాలు నిర్వహించవచ్చు. కింది అంతస్తులో నిర్మించిన భోజనశాలలో ఏకకాలంలో 750 మందికి వడ్డించవచ్చు.

ఇందులో మొత్తం పదహారు మంది హిందూ దేవీదేవతలు కొలువై ఉన్నారు. అయ్యప్ప, గురవాయురప్ప ఉపాలయాలు కూడా ఇక్కడ ఉన్నాయి. ప్రధాన ఆలయం మాత్రం మహాశివుడిదే. మతం ఏదైనా అక్కడి భారతీయులందరి విశ్వాసాలను గౌరవిస్తూ సిక్కుల పవిత్ర గ్రంథం గురు గ్రంథ సాహెబ్‌ను కూడా ఇక్కడ ప్రతిష్ఠించారు. ఈ ఆలయానికి సమీపంలో ఇంతకు ముందే గురుద్వారా, ఏడు చర్చిలు కూడా ఉన్నాయి. కొత్తగా నిర్మించిన ఈ ఆలయాన్ని దేశ వాసులంతా సందర్శించి హిందూ ధర్మం గురించి తెలుసుకోవలసిందని ధర్మకర్తల మండలి పిలుపు కూడా ఇచ్చింది. ఇది ఇంతకు ముందు ఇక్కడ నిర్మించిన సింధ్‌గురు దర్బార్ ఆలయానికి కొనసాగింపు. అక్టోబర్ 5వ తేదీ నుంచి ఈ ఆలయంలో దర్శనాలు ప్రారంభమయ్యాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో మత వ్యవహారాల శాఖ మంత్రి షేక్ నహ్యాన్ బిన్ ముబారక్ అల్ నహ్యాన్, భారత రాయబారి సంజయ్‌సుధీర్ కూడా ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యారు. ముప్పయ్ ఐదు లక్షల భారతీయులు యూఏఈలో ఉన్నారు. ప్రతిష్ఠ జరిగిన అక్టోబర్ 5 నుంచే ఆలయానికి జనం పోటెత్తుతున్నారు. అయితే ఆలయ ప్రవేశానికి నిబంధనలు కూడా ఎక్కువే. ఆన్‌లైన్‌లో ముందుగా సమయం తీసుకోవాలి. రోజుకు 1000 నుంచి 1200 మంది దర్శనం చేసుకోవచ్చు. జెబెల్ అలీని ఇప్పుడు పూజాగ్రామం అంటున్నారు.

★







తెలుగు ప్రజలారా! మనకిక వేరే దారి లేదు. మనమంతా కట్టుబానిసలం. వైఎస్ఆర్, ఎన్టీఆర్, కేసీఆర్ కుటుంబాలకు వెట్టి చేయడానికి మిగిలిన సేవకులం. ఇది సత్యం, మనకిక వేరే దారి లేదు. ఈ మూడు కుటుంబాలవారి వారసుల నీడలో చల్లగా, హాయిగా బతికేయాల్సిందే.

# దాస్యంలో ఉన్న దర్జా...


శ్రీకృష్ణదేవరాయలు, పల్నాటివీరులు, రెడ్డిరాజులు, శాతకర్ణిలు, శాలివాహనులు అంతా బోగస్. అదంతా మిథ్య. ఎన్టీఆర్ (వారు ఒక యుగం, ఒక సంస్కృతిట), వైఎస్ఆర్ (మహామహోనేతట) మాత్రమే నిజమట. ఏపీ ప్రజలకు మిగిలింది ఇదే.

కాకతి రుద్రమ్మ పేరు తలవకండి. బతుకమ్మను మనకు అందించిన రాకుమారి కుటుంబానికి కాల్మొక్కండి. తెలంగాణ దొరవారి గడి (దాన్నే ఫ్యాషన్‌గా ప్రగతి భవన్ అంటున్నారు) వద్ద మీ బతుకులు తెల్లవారనివ్వాల్సిందే.

సాయుధ రైతాంగ పోరాట వారసులే అమరుల జ్ఞాపకాలను తుంగలో తొక్కి 'గడి'ద్వారాలు తెరవగానే సంబరపడిపోయి, అభివృద్ధి డిమాండ్లన్నీ అటకెక్కించి రాచకుటుంబానికి దాసోహమన్నారు. ఇక మనమెంత!

అయిదారు దశాబ్దాలుగా మనమంతా నెహ్రూ, గాంధీ కుటుంబాలకు పడి పడి చేస్తున్న దాస్యం నుంచి బయటపడాలని పాతతరం ప్రజాస్వామ్య ప్రియులు పలవరించారు. మరి ఇప్పుడో! హైదరాబాద్‌లో ఒక కాంగ్రెస్ నాయకుడు పత్రికా సమావేశం పెట్టి స్వామిభక్తిని చాటుకుని, ప్రశ్నించిన వారి నాలుకలు కోసేస్తానని బెదిరించాడు.

స్వయం ప్రకటిత, ప్రగతిశీల మేధావులు కిమ్మనరు. వారంతా భజన బృందాలలో చేరిపోయారు. పైపైకి ఇదంతా ఒక రాజకీయ క్రీడ, ఎత్తుకు పై ఎత్తులవలె కనిపిస్తుంది.



కొంతమందేమో, ఇదంతా కులాల పిచ్చి, అధికారం, వ్యాపారం, రాజకీయం ఇబ్బడిముబ్బడిగా కురిపించిన ధనరాశుల వల్ల పేరుకుపోయిన 'మదం' అని విసుక్కుంటున్నారు.

కానీ దీనికి ఒక అంతర్వాహిని ఉన్నది. అది మనకు తెలియకుండానే మనందరినీ ఈ మూడు కుటుంబాల పూజాదికాలకు పరిమితం చేసి పునీతులను కూడా చేస్తోంది. 'నీవు ఎవరి బానిసవు?' అంతే, ఒకటే ప్రశ్న. మనలను భావదాస్యంలోనికి దింపి ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేసి, మన సంస్కృతి, చరిత్రను చెరిపేసి కట్టుబానిసలను చేసే 'కుట్ర' ఈ రగడంతా. అందుకే మరి! ఆ మూడు కుటుంబాల పెద్దలు విలాసంగా నవ్వుకుంటున్నారు. మనందరినీ చూసి సంతసిస్తున్నారు. ఒకసారి బానిసత్వంలోకి వెళ్లిపోయాక, కొట్టాలలోనికి మళ్లిన తర్వాత ఆ కొట్టపు యజమానికి ఊడిగం చేయాల్సిందే. ఇదంతా ఒక క్రమం. తిరుగులేనిది.

సినిమాలలో హీరోయిన్ బొడ్డుపై క్రికెట్ బంతులు విసిరినట్టు పండ్లను విసిరేసి తెగ డబ్బులు సంపాదించిన మహానుభావుడు కూడ మనకు లెక్చర్లు దంచుతున్నాడు. ఫలానా దివంగత నేత ఒక సంస్కృతి అట. ఏకంగా ఒక నాగరికత కూడానట. పుత్రరత్నం ఉవాచ. తెలంగాణలో బతుకమ్మను తనే బతికించినట్లే రాకుమారి ఉద్ఘాటన.

సాదా సీదా సంజయుడు, పవన్‌కళ్యాణ్ అనే యువకుడు ఈ మూడు ముక్కలాట నుంచి బయటపడి కాస్త బుద్ధి పెట్టి ఆలోచించవలసిందిగా ఊరూరా తిరిగి అడుగుతున్నారు. వారితో అందరమూ అన్నివేళలా ఏకీభవించనక్కరలేదు. కానీ యుగపురుష్, ఆదిపురుష్, రాష్ట్ర పురుష్‌ల వెగటు దుర్మార్గపు చర్చ నుండి మాత్రం బయటపడాలి.

ఊరికి దూరంగా కొండల నడుమ వెండితెరల వేల్పుగా, అక్షర వ్యాపారుడైన 'రాజగురువు'గారు గత అయిదు దశాబ్దాలుగా, నిశ్శబ్దంగా, మనకి తెలియకుండా తెలుగు ప్రజల సామాజిక, సాంస్కృతిక రాజకీయ గమనాన్ని నిర్దేశించి, మలచి దిశా నిర్దేశం చేస్తున్న సంగతి బుద్ధికి తట్టే సుముహూర్తం ఎప్పుడో?

మనకి తెలియకుండా ఈ రాజకీయ భేతాళ మాంత్రికులు పన్నిన భావదాస్య ఉచ్చులోంచి బయట పడాల్సిందే. లేకుంటే శాతకర్ణి, శాలివాహన, కాకతీయ, విజయనగర, పల్నాటి, రెడ్డిరాజులు, నన్నయ, తిక్కన, వేమన, కొమరం భీం, అల్లూరి సీతారామరాజు ఎల్లరూ 'డూప్'లేనని మనం, మన తర్వాతి తరం కూడా నమ్మే పరిస్థితి దాపురిస్తుంది. ఈ మూడు కుటుంబాలు తప్ప అన్యథా శరణం నాస్తి అనే స్థితి ఎప్పుడో వచ్చేసింది కదా!

మనం స్వేచ్ఛగా ఆలోచించగలగాలి. గ్రీకు ఇతిహాసంలో ట్రోజన్ యుద్ధం తర్వాత, ఒడిసియస్ తిరుగు ప్రయాణంలో ఒక దీపం లోనికి ప్రవేశిస్తాడు. అక్కడి మాంత్రికురాలు ఇతని అనుచరులకి పందుల రూపం ప్రసాదిస్తుంది. వాళ్లని మళ్లీ మనుషులని చేయడానికి నాయకుడు అష్టకష్టాలు పడి మూలికలతో మందు కనిపెడతాడు. తీరా వారికి ఇవ్వబోతే ఏమైంది? ఆ పందులు పారిపోతాయి. చివరికి ఒక్క పందిని మాత్రం పట్టి తాను కనుగొన్న ఔషధంతో మనిషిగా మారుస్తాడు. అపుడు ఆ అనుచరుడు ఇలా అంటాడు 'మేమంతా సంతోషంగా ఉన్నాం. పంది బతుకుతో హాయిగా బురదలో పొర్లుతున్నాం. ఆ బురదలోంచి లాగేసి, తిరిగి ఈ రొంపిలోకి లాగకు మహాప్రభో'' అని ఏడుస్తాడు.

బానిసత్వం అనండి! భావదాస్యం అనుకోండి! వాటి నుంచి విముక్తి వరమా? శాపమా? లేకపోతే వరం రూపంలో ఉన్న శాపమా? శాపరూపంలో ఉన్న వరమా?

– యథార్థవాది

*(వైద్య విశ్వవిద్యాలయ పేరు మార్పు రగడ, బతుకమ్మ సంబరాల మొదట్లో ప్రకటనలకు నిస్సహాయ స్పందన)*

★

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

# ‘ఉరేసినా సరే, స్వాతం

డిసెంబర్ 15, 1914న పుట్టాను. 1930లో స్కూల్ ఫైనల్ చదువుతూ మానేశాను. పుస్తకాలు పారేసి ఇంటికి వస్తుంటే మా హెడ్ మాస్టరు దువ్వూరి సూర్యనారాయణ కనిపించి, ‘ఏరా! ఇంకా మీసాలు రాలేదు. బొడ్డూడలేదు నువ్వెళ్లి ఏంచేస్తావ్ ! లఠీమని చస్తావా? చదువు పాడు చేసుకుంటావా! వెళ్లమని ఎవరు చెప్పారు నీకు, ఛట్ !’ అన్నారు. ‘లేదండి! నేను వెళతాను’ అన్నాను. ‘నీ ఇష్టం’ అన్నారు. నన్ను స్వాతంత్ర్య సమరంలో పాల్గొనటానికి ప్రోత్సహించిన వారు ముగ్గురు. మొదటివారు చిట్టా బుచ్చిరామ శాస్త్రి, మా పెద మేనమామ. రెండో ఆయన హరి రాధాకృష్ణమూర్తి. మూడవ ఆయన మా తెలుగు మాస్టరు సుబ్రహ్మణ్యం. ఇంకా అమ్మా నాన్నలని ఒప్పించాలిగా! అదొక సమస్య.



చలపతిరావు
వృద్ధాప్యంలో

ఎలాగంటే– మా నాయన, ఆయన తండ్రి కూడా పెంపకం వచ్చినవారే. మగపిల్లలు పుట్టడం, మరణించడం మా వంశానికి అలవాటై పోయింది. ఇలా పెంపుడు వచ్చిన నాల్గవవారు మా నాయన. నేనూ దక్కనేమోననీ, మళ్లీ ఎవరినైనా పెంచుకోవాలేమోనని భయంతో పెంచారు. అయినా మా అమ్మను ఒప్పించే ప్రయత్నం చేశా. కావలించుకుని ఏడవడం మొదలు పెట్టింది. మర్నాడు నాన్నతో చెప్పింది. ఆ మర్నాడు అడిగాడు నాన్న, ‘ఏం చేస్తావురా, వెళ్లి?’ అని. ‘నన్నొదిలేయ్! నీకు ఒక్కడే కొడుకు అనుకో! నేను లేననుకో!’ అన్నాను. వదలనన్నాడాయన. నాకు ప్రహ్లాదుడు ఆదర్శం. ఆయన తండ్రి మాట విన్నాడా! అయినా భక్తుడు కాలేదా!? అలాగే నేను దేశభక్తుడినౌతా’ నన్నాను. రెండురోజుల తరువాత ‘నీ యిష్టం, భగవంతుడు ఎలా రాసిపెడితే అలా’ అన్నారు. ఇంట్లో ఉన్న విదేశీ వస్త్రాలు తగలపెడతానన్నాను. నీ ఇష్టం అన్నారు.

మాంచెస్టర్ నుంచి ఏటా బోలెడు గుడ్డలు తెచ్చి ఇక్కడ అమ్మేవారు. గాంధీజీ శాసనోల్లంఘనంతో భారతీయులు విదేశీ వస్త్రాలు కొనడం మానేశారు. ఇళ్లలో ఉన్న విదేశీ వస్త్రాలు కూడా తగలపెట్టారు. మా నాయన ఖద్దరు కట్టారు. దీన్ని బ్రిటిషు వాళ్లు భరించలేకపోయారు. ఖద్దరు బాగా అభివృద్ధికి వచ్చింది. మాంచెస్టరు నుంచి గాంధీగారి దగ్గరకు నేతగాళ్లు రాయబారం వచ్చారు. మానోటి ముందు కూడు కొడితే మేం ఎలా బ్రతకం అని అంటే, గాంధీగారు మహానుభావుడు. నాయనా! మీకు ఇంగ్లండులో ఉద్యోగాలు లేకపోతే పెన్షన్ ఇస్తారు. మా దేశంలో మగ్గాలు పడిపోయి కొన్ని కోట్ల మంది తిండిలేక బాధపడుతున్నారు. వీళ్ల గతి ఏమిటో చెప్పమన్నారు. నోరుమూసుకు వెళ్లిపోయారు తెల్లవాళ్లు. తరువాత ఖాదీ భాండారుకు వెళ్లి గుడ్డలు తెచ్చుకున్నాను.

మా ఇంట్లోవి మూడు పెట్టెల విదేశీ వస్త్రాలు తగలపెట్టాం. మా అన్నయ్య కూడా ఉన్నాడు. లాఠీచార్జీ చేశారు. భయపడి అన్నయ్య పారిపోయాడు. నేను, మల్లంపల్లి రామకృష్ణ శాస్త్రి అరెస్టు అయినాం. 15 రోజులుండి, రామకృష్ణశాస్త్రి క్షమాపణ చెప్పి వెళ్లిపోయారు.

పేరు గుర్తు రావడం లేదు. ‘ఏమయ్యా కుర్రాడా! వెళ్లిపోతావా? ఉరికంబం ఎక్కించమంటావా?’ అన్నాడు ఆ ఆఫీసరు. ‘ఏదైనా పరవాలేదు, స్వాతంత్ర్యం రావడమే నాక్కావాలి అన్నాను.’ చివరకు 13 నెలల శిక్ష వేశామన్నారు. గుడివాడ నుంచి రాజమండ్రి పంపించారు. దీన్ని కమాన్ కట్టడం అంటారు (ఇది జైల్ కోడ్). అంటే ఒక చోటు నుంచి ఇంకోచోటుకు పంపడం. గుడివాడలో ఉప్పుడు బియ్యపు అన్నం గంజితో గబ్బు కంపు కొట్టేది. రాజమండ్రిలో తాడేపూడి రంగశాస్త్రి జైలులో వైద్యుడు. మొదటి ప్రపంచ యుద్ధంలో డాక్టర్‌గా పనిచేసి రిటైరయ్యాడు. అక్కడి దంపుడు బియ్యపు అన్నం కొంత పరవాలేదు. కొద్దిరోజుల తరువాత తెల్లవాళ్లు రాజీకి వచ్చారు.

రాష్ట్రాలు మీరు ఏలుకోండి. కేంద్రం, అంగబలం మా దగ్గర ఉంటాయి అన్నారు. అప్పుడు ఎన్నికలలో నిలబడటమా, బహిష్కరించడమా నిర్ధారించుకోవడానికి కాంగ్రెస్ సమావేశమైంది. 1937లో ఎన్నికలు జరిగాయి. అపుడు 13 రాష్ట్రాలే. 9 రాష్ట్రాల్లో భారత జాతీయ కాంగ్రెస్‌కు బ్రహ్మాండమైన మెజారిటీ వచ్చింది.

రాజపుత్‌లు చిత్తుగా ఓడిపోయారు. ఆంధ్రాలో 20 మంది జమీందార్లు నిలబడ్డారు. ఒక చల్లపల్లి రాజాగారు తప్ప మిగిలిన అందరూ డిపాజిట్లు కోల్పోయారు. ప్రకాశం పంతులు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన జమీందారీలు జప్తుచేశాడు. రాజాగారు తెలివిగా రూపాయికి పైసా టాక్స్ పెంచాడు. డబ్బు వచ్చిపడింది. ఇలా ఉండగానే రెండో ప్రపంచ యుద్ధం వచ్చింది. 1939 బ్రిటిష్ వాళ్లు తమకి సాయపడమన్నారు. కాంగ్రెస్ చెయ్యనంది. వాళ్లు విదేశాల్లో ప్రచారం చేసుకున్నారు, ‘కాంగ్రెస్ సహాయం చేస్తోంది, మేం గెలుస్తాం’ అని. కానీ గాంధీజీ, ‘ఇది సామ్రాజ్యవాదుల యుద్ధం. మనం సహాయం చెయ్యవద్దు’ అన్నారు.

ఇది జనవరి14,1942 నాటి విషయం. తొలిసారి 1932లో రాజమండ్రి జైల్లో 13 నెలలున్నాను. 1940లో రెండో ప్రపంచ యుద్ధం ముమ్మరంగా జరుగుతోంది. ఓ రాత్రి పోలీసులు వచ్చి నిద్ర లేపి తీసుకెళ్లారు. మా అమ్మ బాధపడింది. బాధపడొద్దని ఆవిడకి చెబుతూ వ్యాన్ ఎక్కాను. రెండోసారి జైలు. నాలుగు రోజుల తరువాత బందరు పంపించారు. కలెక్టరు రంగప్ప బంగారు నన్ను విడిచిపెట్టాడు. జనవరి 18,1941న సత్యాగ్రహంలో కూర్చుంటే మధ్యాహ్నం 3.30 గంటలకి అరెస్టు చేశారు. మళ్లీ రాజమండ్రి జైల్లో వేశారు. ఆగస్టు 1942 నాయకులందరినీ అరెస్టు చేశారు. దేశం భగ్గుమండింది. ఆ సాయంత్రం ఊరి చివర చెరువు గట్టున సభ. 10,000ల మంది వచ్చారు. సూరంపూడి శ్రీహరి రావు మాట్లాడాలి. కానీ అరెస్టు వారెంటు వల్ల

# త్ర్యం వస్తే చాలు అన్నాను!’

ఆయన రాలేదు. మిగిలిన వాళ్లలో ఒక్కరికి మాట్లాడే ధైర్యం లేదు.

గోవిందరాజు లక్ష్మీనరసమ్మ అధ్యక్షురాలు. పదివేల మంది నిరుత్సాహంగా వెళ్లిపోవడమా! తలుచుకుంటే నాకు బాధేసింది. వేదిక ఎక్కి గంట గంటన్నర సేపు భారతంలో పద్యాలతో మొదలు పెట్టి బ్రిటిష్ వాళ్లని తిట్టడం మొదలు పెట్టా. 30 మంది పోలీసులు వచ్చి అరెస్టు చేశారు. 3,4 ఫర్లాంగుల దూరంలోనే సెంట్రల్ జైలు. అక్కడికి చేరడానికి మూడు, నాలుగు గంటలు పట్టింది. జనాలు పోనివ్వలేదు.


ఆగస్టు14, 1941 నుంచి సెప్టెంబర్ వరకూ జైల్లో గడిపాను. సెల్ నంబరు 14. ఒకరోజు ‘హా’ అనే దొర లాఠీఛార్జ్ చెయ్యమన్నారు. సోమవారం వినాయక చవితి పండగ. గోపాలదాసు హరికథ చెప్తున్నాడు. మంచి రసవత్తరంగా ఉంది. 100 మంది పోలీసులు వచ్చి కొట్టారు. అందరికీ కాళ్లు చేతుల మీద దెబ్బలు తాకాయి. ఒకడు నా తల మీద కొట్టాడు. తలకాయ దోసకాయలాగా బద్దలైంది. ఆస్పత్రిలో పడేశారు. రెండూ మూడు నెలల తర్వాత 18 రోజుల జైలుశిక్ష, 100 రూపాయల జరిమానా వేశారు. నేను కట్టలేదు. వాళ్లు ఇంట్లో బల్లలు, కుర్చీలు జప్తు చేశారు. అప్పుడు అమ్మ ఎక్కడో 100 రూపాయలు తెచ్చి కట్టింది. పుస్తకాలు చాలా ఉన్నాయి. అవన్నీ సెన్సారు చెయ్యాలని పోలీసులు పట్టుకెళ్లారు. ఆ పుస్తకాల కోసం ఎన్నోసార్లు తిరిగాను. వారం తరువాత స్వాతంత్ర్యం ఇస్తున్నాం అన్నారు. జైల్లో ఉన్న నాయకుల్ని వదిలేయమన్నారు. అందరినీ వదిలేశారు.

క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో గాంధీ, కస్తూరిబాయి, సరోజిని వంటి వారిని అరెస్టు చేసి ఆగాఖాన్ ప్యాలెస్‌లో ఉంచారు. ఇది పూనాకు దక్షిణంగా ఉంది. పెద్ద బంగ్లా, చుట్టూ పెద్దతోట. కస్తూరిబా అక్కడేపోయారు. అక్కడే కస్తూరిబా సమాధి ఉంది. తరువాత గాంధీ స్మారకార్థం ఆగాఖాన్ ఆ ప్యాలెస్ ఇచ్చేశాడు. గాంధీ సిద్ధాంతాలు, జీవిత ఘట్టాలు వివరించే చిత్రాల ప్రదర్శనశాల ఉంది.

వల్లూరిపాలెంలో ఒకరోజు నాన్న నా చెయ్యి చూసి ‘నీకు వితంతు వివాహం ఉందిరా’ అన్నారు. వృద్ధాప్యంలో ఆసరాగా ఎవరన్నా ఉండాలనీ అన్నారు. అపుడు నాగేశ్వరిని వివాహం చేసు కున్నాను. గుడివాడలో కొద్ది రోజులు కౌన్సిలర్ గా చేశాను. కొన్నాళ్లు వైస్ చైర్మన్‌ను కూడా. అనేక సంస్థల్లో పనిచేశాను. నా పెళ్లి కాక ముందు కళావంతుల సంఘానికి ఐదేళ్లు గౌరవాధ్యక్షుడిని. వెనకాల అనుమానపడేవాళ్లు. అప్పటికి బ్రహ్మచారిని కదా! కళావంతుల అమ్మాయి ఒకరు వివాహ జీవితంలో ప్రవేశించాలని కోరుకుంది. వరుణ్ణి వెతికి రూ.1300 ఖర్చుపెట్టి 1942 జనవరిలో బందరులో ఆమెకు వివాహం చేయించాను.

గాంధీజీ సేవాగ్రామం ఆశ్రమ జీవితం కూడా గొప్ప జ్ఞాపకమే. తెల్లవారు జామున 4 గంటలకు గంట కొడతారు. కాలకృత్యాలు తీర్చుకొని స్నానం చెయ్యాలి. ప్రార్థనకు అంతా వెళ్లాలి. కుటుంబాలతో 1000 మంది ఉండేవారు. మొదట గోశాల ఉండేది. గాంధీజీ పక్కన రెండు నల్లమేకలు ఉండేవి. వాటి పాలే తాగేవారాయన. పొద్దున్నే 1 ఔన్సు తేనె, 2 ఔన్సుల నీరు కలిపి తాగేవారు. 9.30 గంటలకు 40 వేరుశనగ గింజలు, 10.30 గంటలకు భోజనం. ఒక శ్లోకం ఆయన అనేవారు. అందరం కలిసి ఉందాం, భోంచేద్దాం, భారతదేశంలో అందరం సద్భావనతో కలిసి ఉందామని దానర్థం. కాసేపు రాసుకునే వారు.

భోగరాజు పట్టాభిసీతారామయ్య, చెరకువాడ నరసింహం, కాకాని వెంకటరత్నం ‘ఏమండీ బొక్కా వారు!’ అని పిల్చేవారు. ఆశ్రమ తగాదాలు తీర్చ డానికి పొట్టి శ్రీరాములు గారిని 1946లో సేవాగ్రాం నుంచి గాంధీ గుడివాడ పంపించారు. ఆశ్రమం నుండి మా ఇంటి ముందు నుంచే వెళుతూ, ఇంటి పైన ఎగురుతూ ఉండే జెండాను చాలాసార్లు చూశారు. ఎవరి బస ఇది అని అడిగారు కూడా. ఆయన ఒక్కపూట భోంచేసేవాడు. రాత్రి పళ్లూ పాలు. భార్య పోయింది, కూతురూ పోయింది.



ఉద్యమంలో

భోగరాజు పట్టాభిసీతారామయ్య, చెరకువాడ నరసింహం, కాకాని వెంకటరత్నం ‘ఏమండీ బొక్కా వారు!’ అని పిల్చేవారు. ఆశ్రమ తగాదాలు తీర్చ డానికి పొట్టి శ్రీరాములు గారిని 1946లో సేవాగ్రాం నుంచి గాంధీ గుడివాడ పంపించారు. ఆశ్రమం నుండి మా ఇంటి ముందు నుంచే వెళుతూ, ఇంటి పైన ఎగురుతూ ఉండే జెండాను చాలాసార్లు చూశారు. ఎవరి బస ఇది అని అడిగారు కూడా. ఆయన ఒక్కపూట భోంచేసేవాడు. రాత్రి పళ్లూ పాలు. భార్య పోయింది, కూతురూ పోయింది. గాంధీ ఆశ్రమంలో పది రోజులున్నప్పుడు శ్రీరాములు గారిని చూశాను. నాటి మద్రాసు మైలాపూర్‌లో ఆంధ్రరాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష మొదలు పెట్టాడు. నాయకులు వస్తారు, దీక్ష ఆగిపోతుందనుకున్నాం. 20 రోజులైంది. క్షీణించిపోయాడు. 4 కిలోలు తగ్గాడు. పేపర్లు రాశాయి. ‘ప్రాణమైనా పోవాలి, రాష్ట్రమైనా రావాలి’ అన్నాడు. ఆ తరువాత 20 రోజులకు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాడన్నారు. మాట్లాడటం లేదు, కళ్లు తెరవడం లేదు. రాజగోపాల చారి ముఖ్యమంత్రి, నెహ్రూ ప్రధానిగా ఉన్నాడు. ఆయన ప్రాణం తీస్తారా అన్నాను. ‘రాజగోపాలా చారికి ఫోన్‌లో చెప్తున్నాం’ అన్నారు నాయకులు. డిసెంబర్ 17, 1952 సాయంత్రం శ్రీరాములు మరణించాడంటూ వార్త. భగ్గుమంది రాష్ట్రం. బెజవాడ స్టేషన్లో కోటి రూపాయల ఆస్తి దోచుకు పోయారు. గుడివాడలో 10 లక్షల ఆస్తి దోచుకుపోయారు. స్టేషన్లు తగలబెట్టారు. అప్పుడు ఆంధ్రరాష్ట్రం ప్రకటించాం అన్నాడు నెహ్రూ. ఆ రోజు అగ్నిహోత్రం వెలిగింది. ఆయన దారిన ఆయన వెళ్లాడు. రాష్ట్రం వచ్చింది.

**(తామ్రపత్ర గ్రహీత బొక్కా చలపతిరావు. బ్రిటిషు వాళ్ల లాఠీ దెబ్బలకు చెవులు వినబడక, కళ్లు కనపడని పరిస్థితిలో మిగిలారు. జీవితాంతం ఖద్దరు ధరిస్తూ, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి కాలం గడుపుతున్న నిరాడంబర జీవి. కళావంతులకు కల్యాణాలు, వితంతు వివాహాలు చేయించిన సంస్కర్త. కృష్ణా జిల్లా గుడివాడ వాస్తవ్యులు.)**

సేకరణ: డాక్టర్ హరి సనత్కుమార్

కథ

“క్యాబ్ బుక్ అయింది. వెళ్దాం పదండి. అసలే ఇది ట్రాఫిక్ ఉండే సమయం. అంటూ తల్లినీ, తండ్రినీ బయలుదేరదీశాడు శశాంక్ మోహన్. రాజ్యలక్ష్మిగారు మెడబెల్టు, నడుం బెల్టులతో మంచినీళ్ల సీసాతో నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ కదిలారు. రామారావు గారు ఆవిడను ఒక చేత్తో పట్టుకుని లిఫ్ట్ దాకా నడిపించుకుని వచ్చారు. సొంత కారున్నా, పార్కింగ్ సమస్యను ముందే ఊహించి క్యాబ్‌లో బయలుదేరారు. ఆ ప్రయాణంలో ముగ్గురి మధ్యా మౌనమే రాజ్యం చేసింది. క్యాబ్ దిగాక తల్లీతండ్రుల చేతులు పుచ్చుకుని రోడ్డు దాటించాడు శశాంక్.

క్రిమినల్ కోర్టుల ప్రాంగణంలోకి ముగ్గురూ భారంగా అడుగుపెట్టారు. అప్పటికే ఆ ప్రాంగణం జడ్జిలు, లాయర్ల కార్లతోనూ, కోర్టు సిబ్బంది వాహనాలతోనూ నిండిపోయింది.

నల్లకోట్లు వేసుకున్న లాయర్లు ఒక చేత దస్త్రాలు పుచ్చుకుని హడావిడిగా వస్తున్నారు. కొంతమంది లాయర్లను వారి క్లయింట్లు అదే వేగంతో అడుగులో అడుగువేస్తూ అనుసరిస్తున్నారు.

చేతులకు బేడీలు వేసి ఆ బేడీలు రెండో కొసను భద్రంగా తన చేత పుచ్చుకుని అప్రమత్తంగా నడుస్తున్నాడు ఒక పోలీసు. సంకెళ్లు వేసి ఉన్న ఆ యువకుడిని అప్పుడే పోలీసు వ్యాను నుంచి దింపారు. మరికొంత మంది పోలీసులు సాయుధులై, అప్రమత్తులై ఆ యువకుడితో పాటు నడుస్తున్నారు.

ఆ వాతావరణం, ఆ పరిసరాలలో ఏ మాత్రం ఇమడలేకపోతున్నారు. ఇన్నేళ్ల జీవితంలో ఎన్నడూ పోలీస్‌స్టేషన్ మెట్లుగానీ, కోర్టు మెట్లు గానీ ఎక్కాల్సిన అవసరం రామారావుకు కలగలేదు. రిటైరయి ప్రశాంతంగా రోజులు వెళ్లదీయాల్సిన ఈ వయసులో ముద్దాయిగా నిలబడాల్సి వచ్చింది. తానొక్కడే కాదు, ఎన్నడూ ఎవరి మీదా గట్టిగా కోప్పడటం కూడా రాని పరమ సాత్వికురాలు రాజ్యలక్ష్మి కూడా కేసులో దోషిగా నిలబడాల్సి రావడం ఆయనకు అసలు భరింపశక్యం కాకుండా ఉంది. కుమారుడు శశాంక్ సరేసరి. చిన్నప్పటి నుండి తన చదువు ఏమిటో, తన స్నేహితులేమిటో– అలాంటి వాడు కూడా ఇప్పుడు ప్రథమ ముద్దాయి కావడాన్ని రామారావు జీర్ణించుకోలేకపోతున్నాడు.

మెటల్ డిటెక్టర్లను దాటుకుని ముగ్గురూ లోపలికి అడుగుపెట్టారు.

“మన కోర్టు రెండో అంతస్తులో ఉందట” అని శశాంక్ ఎవరినో అడిగి తెలుసుకుని వచ్చాడు.

“లిఫ్ట్ ఉందేమో చూడరా! మీ అమ్మ నడుము నొప్పితో, బీపీ షుగర్లతో అన్ని మెట్లు ఎక్కలేదు. నేనైతే రొప్పుతూ రోజుతూనైనా నెమ్మదిగా రాగలను. ఆవిడకు మాత్రం కష్టం” అన్నాడు రామారావు.

“లిఫ్ట్ ఉంది, కానీ అది జడ్జిలకూ, లాయర్లకేనట. మనం మెట్ల మీద నుంచే వెళ్లాలనుకుంటాను” అన్నాడు శశాంక్, తల్లి పరిస్థితి తెలిసీ నిస్సహాయంగా.

తండ్రీకుమారుల సంభాషణ వింటున్న రాజ్యలక్ష్మికి పౌరుషం పొంగు కొచ్చింది. లేని శక్తిని కూడా దీసుకుంటూ–

“ఫర్వాలేదు.. నేను మెట్లెక్కగలను” అంది పంతంగా. తన అనారోగ్యం వారికి ఇబ్బంది కాకూడదని పైకి ఇలా బింకంగా అన్నదే గానీ నడుం నొప్పితో మెట్లెక్కే సాహసం చేస్తే ఆ తర్వాత జరగబోయే విపరిణామాలు ఆవిడకు తెలియనివేం కావు.

ఇటు భర్త, అటు కుమారుడు చేతులు పుచ్చుకుని నెమ్మదిగా రాజ్యలక్ష్మిని మెట్లెక్కించారు. నొప్పి ఛాయలేమీ పైకి కనపడనీయకుండా లోలోపలే అణుచుకుంటూ రాజ్యలక్ష్మి మెట్లెక్కింది.




# మలుపు

గోవిందరాజు చక్రధర్



వారు హాజరు కావలసిన కోర్టు హాలు దగ్గర కూడా జనం కిటకిటలాడుతున్నారు. తమ లాంటి వృద్ధదంపతులు అప్పటికే అనేకమంది అక్కడ ఉన్నారు. నడకదారిలో రెండు పక్కలా వేసి ఉన్న బల్లలన్నీ నిండిపోయి ఉన్నాయి.

రాజ్యలక్ష్మికి అప్పటికే ప్రాణం కడగట్టిపోయింది. నీళ్ల సీసా మూత తీసి రెండు గుటకలు తాగింది. ప్రాణం కాస్తంత కుదుట పడ్డట్లనిపించింది. కనీసం తల్లినైనా కూచోబెడితే బావుంటుందని శశాంక్ ఖాళీ ఉందేమో చూశాడు. ఏమీ లాభం లేకపోయింది. రాజ్యలక్ష్మి ఇబ్బందిని గమనిస్తున్న ఒక యువకుడు తాను కూర్చున్న చోటు నుంచి లేచి ఆవిడను కూచోమన్నాడు.



ఒక్క క్షణం పాటు తటపటాయించినా, కూచోక పోతే కష్టమని తెలిసి మొహమాటం పక్కన పెట్టేసిందా విడ. సీటిచ్చిన యువకుడికి శశాంక్ కృతజ్ఞతలు చెప్పి తల్లిని బల్లమీద కూచోబెట్టాడు. రామారావు మాత్రం సీటు దొరక్క నిలబడే ఉన్నాడు. ఈలోపు శశాంక్ లాయర్‌కు ఫోన్ చేసి "వస్తున్నారా?" అని అడిగాడు.

తాను మరో ముఖ్యమైన కేసులో పర్సనల్‌గా హాజరు కావలసి ఉందని, తన జూనియర్‌కు చెప్పానని అన్నాడు. లాయర్ ఫోన్ కట్ చేయగానే జూనియర్ నుంచే శశాంక్‌కు ఫోన్ వచ్చింది. కోర్టు వివరాలు అడిగి తెలుసుకున్న జూనియర్ లాయర్ మరో ఐదు నిమిషాల్లో అక్కడికి చేరుకున్నాడు.

కేసు నంబర్ ఒకసారి శశాంక్ దగ్గర ధ్రువీక రించుకుని, నడకదారిలో కిటికీకి వేలాడదీసి ఉన్న కేసుల జాబితాను తిరగేశాడు జూనియర్. వారి కేసు నంబర్లు, పేర్లతో సహా ఆరోజు లిస్ట్ అయి ఉంది.

"ఈరోజు వాయిదా పడుతుంది. అంతకు మించి ఏమీ ఉండదు. మీ పేర్లు పిలుస్తారు. అప్పుడు వెళ్లి అటెండ్ అవ్వండి. నేనీలోపు మరో కోర్టుకు వెళ్లి వచ్చేస్తాను" అని శశాంక్‌కు చెప్పి జూనియర్ లాయర్ అక్కడినుంచి వెను దిరిగాడు.

ఇదంతా చూస్తున్న రామారావుకు మాత్రం చిర్రెత్తుకొచ్చింది.

"బోలెడెంత ఫీజు ఇచ్చి లాయర్‌ను పెట్టుకున్నాం. ఆయన రాలేక జూనియర్‌ను పంపాడు సరే, జూనియర్ అయినా మనతో పాటు ఉండకుండా చెక్కేశాడేమిటి"? అన్నాడు అసహనంగా.

"అతను మాత్రం ఏం చేస్తాడు? ఈ కాంప్లెక్స్ లోనే రెండు, మూడు కేసులు అప్పగించి ఉంటాడు. అయినా మనది వాయిదా వేస్తారంతే. ఈలోగా జూనియర్ లాయర్ వచ్చేస్తాడు. మరీ అంత అవసరం అనుకుంటే ఫోన్ నంబర్ ఉంది. ఫోన్ చేసి పిలిపిద్దాం" అని శశాంక్, తండ్రిని శాంతింపచేసే ప్రయత్నం చేశాడు. రామారావు అసహనం ఇంకా ఆయన కళ్లలో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

రాజ్యలక్ష్మి పక్కన కూర్చోని ఉన్న పెద్దావిడ బల్లమీద నుంచి లేచింది. తండ్రిని అక్కడ కూచో మన్నాడు. తాను గోడకు ఒక కాలును ఊతంగా ఆనించి నిలబడే ఉన్నాడు.

"కూచుంటాను సరే, మన పేర్లు పిలుస్తారేమో చూడు. ఈ గందరగోళంలో మిస్ అయితే కష్టం" అని శశాంక్‌ను అప్రమత్తం చేశాడు.

రామారావుకు ఈ మధ్య వినికిడి శక్తి తగ్గింది. పైగా ప్రతి చిన్న విషయానికీ అతిగా ఆలోచించడం, ఆందో ళన పడటం సహజ నైజం. వయసుతో పాటు అది ఈ మధ్య మరీ పెరిగింది.

శశాంక్, కంగారేమీ లేదన్నట్లు చేత్తోనే సైగ చేశాడు.

"నిరంజన్ రెడ్డి... విశ్వనాథ రెడ్డి... మహా లక్ష్మమ్మ..." కోర్టు బంట్రోతు గొంతు పెంచి తనదైన శైలిలో పిలుస్తున్నాడు. ఈ పేర్లు చదవగానే కోర్టు హాలులోకి ముగ్గురు ప్రవేశించారు. అయిదు నిమిషాలలోపే వారు బయటకు వచ్చారు. బహుశా కేసు వాయిదా వేసి ఉంటారు.

ఎంత వద్దనుకున్నా రామారావు ధ్యాసంతా కోర్టు గుమ్మం మీదే ఉంది. కోర్టు బంట్రోతు గుమ్మం దగ్గరకొచ్చి మళ్లీ పేర్లు పిలవటానికి సిద్ధమయ్యాడు.

ఈసారి తమ వంతే అయి ఉంటుందనుకుని రామారావు లేచి నిలబడబోయాడు.

"మీకెందుకింత కంగారు. మన పేర్లు పిలిచాక వెళ్దాం" అంటూ శశాంక్, తండ్రి మీద చిరాకు పడ్డాడు. ఎంత నింపాదిగా ఉందామని ప్రయత్నిం చినా ఉండలేకపోతున్నాడు. భర్త కంగారును రాజ్యలక్ష్మి గమనిస్తూనే ఉన్నా, అక్కడ ఏమి మాట్లాడితే ఏం గొడవోనన్నట్లుగా ఉండి పోయిందావిడ.

"రజాహుస్సేన్... రహంతుల్లా... అమీనా బీ..." పెద్దగా పిలుపు.

**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీలో తృతీయ బహుమతి పొందిన రచన**

చెవులు రిక్కించి వింటున్నాడు రామారావు. తర్వాత మళ్లీ పిలుపు. ఈసారి తమ పేర్లే పిలుస్తారని అనుకున్నాడు మనసులో. ఆసారి కూడా వారి పేర్లు పిలవలేదు.

చివరికి ఎప్పటికో–

“శశాంక్ మోహన్.. రామారావు.. రాజ్యలక్ష్మి..” అంటూ బంట్రోతు గొంతు పెద్దది చేసి పిలిచాడు.” ఆ పిలుపు రామారావు చెవుల్లో కొద్దిసేపు మార్మోగింది. కోర్టు ఆవరణలోని ప్రతివారూ తమ పేర్లే వింటున్నట్లు, తమ వంకే చూస్తున్నట్లు, వేలెత్తి చూపుతున్నట్లు అనిపించి అవమాన భారంతో రామారావు కుంగిపోతున్నాడు. తలెత్తి ఎవరివైపు చూడలేక పోతున్నాడు.

ముందు శశాంక్ నడుస్తుండంగా, భార్యకు చేయి అందించి నిలిచోబెట్టాడు. చాలాసేపు కదలకుండా కూచోవడం వల్లనేమో రాజ్యలక్ష్మి కాళ్లు తిమ్మిర్లెక్కి స్వాధీనంలో లేవు. భార్య పరిస్థితి చూసి బాధేసింది. ఆవిడ అనారోగ్యం అలాంటిది. ఆలస్యం అవుతోందన్న ఆందోళన... కానీ దాన్ని అణచిపెట్టుకోవడం మినహా అప్పుడా పరిస్థితిలో చేయగలిగిందేమీ లేదు. చాలా కాలంగా ఏ భావోద్వేగమూ పైకి వ్యక్తం కానివ్వకుండా లోలోపలే అణచి వేసుకోవడం అలవాటై పోయింది. రాజ్యలక్ష్మి కాళ్లు తడబడుతుండగా భర్తతో పాటు నెమ్మదిగా అడుగులు వేసింది.

ముగ్గురూ కోర్టు హాలులోకి వెళ్లి బోనులో నిలబడ్డారు. రామారావుకు కాళ్ల కింద భూమి కంపిస్తున్నట్లు అనిపించింది. మొదటిసారి కోర్టు బోనులో ముద్దాయిలుగా చేతులు కట్టుకుని నిలబడ్డారు. గుండె లోతుల్లో నుంచి బాధ తన్నుకొస్తుంది. కానీ ఏమీ చేయలేని నిస్సహాయత.

రామారావును అంటి పెట్టుకుని నీడలా రాజ్యలక్ష్మి నిలబడి ఉంది. శశాంక్ తండ్రి ప్రక్కనే నిలుచుని ఉన్నాడు. ఎత్తయిన వేదికపై మేజిస్ట్రేట్ కూచుని ఉన్నాడు. ముందున ఉన్న సిబ్బందిలో ఒకరు గుట్టల్లా ఉన్న కేసు కాగితాల నుంచి వీరి ఫైలు తీసి ఆయన ముందుంచాడు. మేజిస్ట్రేట్ కేసు కాగితాలను తిరగేసి గుమాస్తా చేతికి అందించాడు. అతను వాయిదా తేదీ రాసి శశాంక్‌కు చెప్పాడు.

బోనులో నుండి బయటకొచ్చి కోర్టు హాలు దాటుతుంటే గొప్ప ఉపశమనం కలిగింది రామారావుకు.

“వాయిదా ఎప్పటికి వేశాడు?” కోర్టులో చెప్పిన తేదీ వినిపించక పోవడంతో శశాంక్‌ను అడిగాడు.

“ఆరు నెలలకు వాయిదా వేశారు. ఇప్పుడిప్పుడే రానక్కర్లేదు” అన్నాడు శశాంక్.

“ఈ లెక్కన మన కేసు ఎప్పటికి తేలుతుంది? ఎప్పుడు నిరపరాధులుగా బయటపడి, మచ్చ తొలగించుకుంటాం?” అనుకున్నాడు రామారావు తనలో తాను.

కోర్టుమెట్లు దిగుతూ జూనియర్ లాయర్‌కు శశాంక్ ఫోన్ చేసి వాయిదా తేదీని చెప్పాడు. కోర్టు బయటకు వచ్చి క్యాబ్ బుక్ చేయాలని చూస్తే ఒక పట్టాన ఎవరూ రాలేదు. ఇక లాభం లేదనుకుని ఆటో బుక్ చేయగా వెంటనే వచ్చాడు.

బతుకు జీవుడా! అనుకుంటూ అవస్థ పడుతూనే రాజ్యలక్ష్మి ఆటోలో కూచుని సీట్లో చివరివైపు జరిగింది. ముగ్గురినీ తీసుకుని ఆటో బయలుదేరింది. ఇంటిముందు ఆటో దిగాక, రాజ్యలక్ష్మి భర్తతో బాధగా అంది.

“గుడిమెట్లు ఎక్కాల్సిన ఈ వయసులో కోర్టుమెట్లు ఎక్కాల్సి వచ్చిందండి. ఏ జన్మలో ఏ పాపం చేశామో ఏమో!” ఆవిడ మాటలతో రామారావు కళ్లలో సన్నటి కన్నీటి పొర. భార్యకు కనపడకుండా కర్చీఫ్‌తో తుడిచేసుకున్నాడు.

* * *

రామారావు ఒకానొక ప్రభుత్వ శాఖలో గుమాస్తాగా చేరి డిపార్ట్‌మెంట్ పరీక్షలు రాసి అంచెలంచెలుగా ఎదుగుతూ సెక్షన్ హెడ్‌గా రిటైరయ్యాడు. ఎంతో కొంత పైడబ్బులు సంపాదించుకునే వెసులుబాటు ఉద్యోగంలో ఉండేది. కానీ ఆర్థిక ఇబ్బందులు పడ్డాడే గానీ ఎన్నడూ చేయి చాచలేదు.

రామారావు చేతకాని వాడని సహోద్యోగులు ఎగతాళిగా తాటాకులు కట్టినా తాను మాత్రం కట్టు తప్పలేదు. కాసులకోసం కక్కుర్తి పడలేదు. నమ్మిన విలువల విషయంలో రాజీ పడలేదు. నీతికీ, నిజాయితీకే పట్టం కట్టాడు. ఇద్దరు పిల్లలు పైచదువుల కొస్తూ ఖర్చులు, బాధ్యతలు పెరిగినా పొదుపుగా ఉంటూ సంసార రథాన్ని ఒంటి చేత్తో భారంగా లాక్కొచ్చాడు.

సాఫ్ట్‌వేర్ రంగంలో అవకాశాలు రావడంతో కుమారుడు శశాంక్ మోహన్, కుమార్తె హేమనందిని మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఏమైనా సరే అమెరికాలో ఎమ్మెస్ చేసి తీరతానని హేమనందిని పట్టుబట్టి వెళ్లింది. మోయలేని భారమని తెలిసినా, ఎన్నడో పాతికేళ్ల క్రితం కూతురు పెళ్లికి పనికి వస్తుందని కొనిపెట్టిన స్థలాన్ని అమ్మేసి ఆమెను అమెరికా పంపి చదువు చెప్పించాడు. ఎమ్మెస్ పూర్తి చేసిన హేమ అక్కడే ఉద్యోగంలో చేరింది. తెలుగబ్బాయిని ఇష్టపడి పెళ్లి చేసుకుంది. కూతురు, అల్లుడు అమెరికాలోనే స్థిరపడ్డారు. వాళ్లు పట్టుబట్టడంతో భార్యతో కలిసి రెండుసార్లు అమెరికాకు వెళ్లి వచ్చాడు.

పైసా పైసా కూడబెట్టి పిల్లలని ఒక దారిలో పెట్టాం. ఇక ‘కృష్ణా! రామా! ’ అనుకుంటూ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడిపేయవచ్చనుకునే తరుణంలో పెను సంక్షోభంలో కూరుకుపోవలసి వచ్చింది.

* * *

కూతురు పెళ్లిని సునాయాసంగా చేసిన వారు కుమారుడి పెళ్లి వచ్చేటప్పటికి చాలా అప్పులు పడ్డారు. కాళ్లకు బలపం కట్టుకుని కట్టుకుని మ్యారేజి బ్యూరోల చుట్టూ తిరిగారు. ఒక్కటీ అనువైన సంబంధం దొరక లేదు. చివరకు మాట్రిమోనీ సైట్‌లో ఒక సంబంధం బావుందనిపించింది. శశాంక్ కూడా ఆ అమ్మాయి ఫోటో చూసి నచ్చిందన్నాడు.

చూస్తుండగానే శశాంక్, వినీతను పెళ్లి చేసుకుని అమెరికా వెళ్లాడు. కంపెనీ వారే తమ ప్రాజెక్ట్ కోసం ఎల్‌వన్ వీసాపై అమెరికా పంపారు.

ఇద్దరు పిల్లల పెళ్లిళ్లు, అమ్మాయి బాధ్యతలన్నీ తీరాయి అని రాజ్యలక్ష్మి, రామారావు సంబరపడ్డారు. కాకుంటే రాజ్యలక్ష్మికి మాత్రం ఒక వెలితి ఉండేది. కోడలితో కొన్ని నెలలు కలిసి ఉంటే మన సంప్రదాయాలు, పద్ధతులు నేర్పించేదాన్ని కదా? అనుకుంది. ఇప్పటికైనా ముంచుకు పోయిందేమీ లేదు, ప్రాజెక్ట్ కాగానే తిరిగొస్తారు. తామంతా కలిసే ఉంటారు. అప్పుడు కోడలికి మన పద్ధతులు నేర్పితే సరి! అని రాజ్యలక్ష్మి సంతృప్తి పడింది. ఆమె ఆశించినట్లే ఏడాది కల్లా వినీత, శశాంక్ తిరిగి వచ్చేశారు. ఆ దంపతులు ఎంతో ఆనందించారు. ఆ ఆనందం అంత త్వరగా ఆవిరై పోతుందని మాత్రం అనుకోలేదు.

ఆరోజు శ్రావణ శుక్రవారం. కోడలు ఇంట అడుగుపెట్టాక జరుపుకుంటున్న తొలి శ్రావణ శుక్రవారం. రాజ్యలక్ష్మి ముందు రోజే కావలసినవన్నీ



ఇద్దరు పిల్లల పెళ్లిళ్లు, అమ్మాయి బాధ్యతలన్నీ తీరాయి అని రాజ్యలక్ష్మి రామారావు సంబరపడ్డారు. కాకుంటే రాజ్యలక్ష్మికి మాత్రం ఒక వెలితి ఉండేది. కోడలితో కొన్ని నెలలు కలిసి ఉంటే మన సంప్రదాయాలు, పద్ధతులు నేర్పించేదాన్ని కదా? అనుకుంది. ఇప్పటికైనా ముంచుకు పోయిందేమీ లేదు, ప్రాజెక్ట్ కాగానే తిరిగొస్తారు. తామంతా కలిసే ఉంటారు. అప్పుడు కోడలికి మన పద్ధతులు నేర్పితే సరి! అని రాజ్యలక్ష్మి సంతృప్తి పడింది.

రామారావుతో తెప్పించి అన్నీ సిద్ధం చేసుకుంది. ఇంట్లో శుక్రవారం పూజ ఉందని కోడలికి తెలుసు. ఉదయాన్నే లేచి తలంటి స్నానం చేసి పట్టుచీర కట్టుకుని వినీత వస్తుందని రాజ్యలక్ష్మి అనుకుంది. తొమ్మిది... పది... గడియారంలో ముళ్లు తిరిగి పోతున్నాయే గానీ వినీత గదిలో చడీ చప్పుడు లేదు.

పొద్దెక్కి పోతోంది. శుక్రవారం సంగతి మరచి పోయిందేమోననుకుంటూ వినీత, శశాంక్‌ల గది తలుపు తట్టింది రాజ్యలక్ష్మి. పది నిమిషాల తర్వాత తలుపు తీసి నైటీతోనే బయటకొచ్చింది వినీత. పళ్లన్నా తోమకుండానే అత్తగారితో గొడవకు దిగింది.

“ఏంటి ఆంటీ! మాంఛి నిద్రలో ఉంటే దబదబా తలుపులు బాదారు. ఇదేమైనా మేనర్సేనా?”

కోడలి మాటలతో రాజ్యలక్ష్మికి నోట మాట పెగలట్లేదు.

“ఇవాళ శ్రావణ శుక్రవారం తల్లీ! త్వరగా తలస్నానం చేసి పట్టుచీర కట్టుకురా! పూజ మొదలు పెడదాం” అంది అనునయంగా. వినీత తోక తొక్కిన పాములాగ లేచింది.

“మీ చాదస్తాలన్నీ మీకే లిమిట్ చేసుకోవటం మంచిది. నాపై రుద్దకండి” అంటూ విసవిస పడగ్గదిలోకి వెళ్లి ధడేలున తలుపు గడియ పెట్టుకుంది. గదిలో శశాంక్, వినీతల మధ్య మాటల యుద్ధం సాగింది. ఆ తర్వాత ఆ మాటలూ ఆగి పోయాయి. వినీత పెట్టె సర్దుకుని గదినుంచి బయట కొచ్చి “మా పుట్టింటికి వెళ్తున్నా” అంటూ గోడలతో చెప్పి ఇంటి బయటకు నడిచింది.


ఈ హఠాత్ పరిణామం ఇటు రాజ్యలక్ష్మిని, అటు రామారావును నిశ్చేష్టులను చేసింది.

‘అమ్మా! ఆవిడ పెద్దది సంప్రదాయాల మీద భక్తి గౌరవాలతో నిన్ను కూడా పూజకు తయారవ్వమని చెప్పింది. నేనావిడ తరపున క్షమాపణ చెప్తున్నాను. శుక్రవారం పూట ఇలా వదిలివెళ్లటం శుభం కాదమ్మా!” రామారావు మాటలు ముగిసేలోపే వినీత గడప దాటేసింది.

శశాంక్ మాత్రం ఏమీ మాట్లాడకుండా నింపాదిగా హాలులోకి వచ్చి సోఫాలో కూర్చున్నాడు.

“ఒరేయ్! ఇంత జరుగుతున్నా నువ్వేమిట్రా అలా బెల్లం కొట్టిన రాయిలా కూచున్నావు. మన కుటుంబా నికి పరువు తక్కువ. వెళ్లి అమ్మాయిని వెనక్కి తీసుకురా” రాజ్యలక్ష్మి కళ్లనీళ్ల పర్యంతమవుతూ కొడుకుని వేడుకుంది.

“వెళ్తే వెళ్లనివ్వమ్మా! మన కుటుంబాన్ని కాదనుకుని వెళ్లాలనుకున్న మనిషిని ఎవరు మాత్రం ఆపగలరు. అయినా నువ్వేమన్నావని? తలస్నానం చేసి పట్టుచీరతో పూజకు రెడీ కావాలనడం తప్పా? మీరేమీ బాధ పడకండి” అంటూ పెళ్లయిన క్షణం నుంచి వినీత వల్ల పడుతున్న క్షోభనూ, ఇబ్బందులనూ తల్లి దండ్రుల కళ్లకు కట్టించాడు.



## రచయిత పరిచయం

**రచయితగా, పత్రికా రచయితగా, జర్నలిజం అధ్యాపకుడిగా, ప్రచురణకర్తగా నాలుగు దశాబ్దాలుగా అవిశ్రాంత కృషి చేస్తున్నారు. జర్నలిజంపై 15 పుస్తకాలు రాశారు. గోరా శాస్త్రిపై సాహిత్య అకాడమి కోసం మోనోగ్రాఫ్ వెలువరించారు.**

**కాకాని చక్రపాణితో కలిసి ఘోస్ట్ రచయితలపై రాసిన ‘ది ఘోస్ట్’ నవల ‘జాగృతి’లో, ‘గోరంత దీపం’ నవల వాకాటి పాండురంగరావు గారి సంపాదకత్వంలో వెలువడిన ‘ఆంధ్రప్రభ’ వారపత్రికలో ప్రచురితమయ్యాయి. ‘సుఖజీవనం’ పుస్తకానికి జాతీయ అవార్డు పొందారు. తెలుగువారి చరిత్రకు సంబంధించి 25 ప్రామాణిక ఆంగ్ల గ్రంథాలను మిత్రులతో కలిసి అనువదించారు. తెలుగు భాషా పురస్కారం, నారద పురస్కారం అందుకున్నారు. జర్నలిజంలో స్వర్ణపతకం సాధించారు. కొంతకాలం ప్రాంతీయ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యులుగా సేవలందించారు.**

“ఈ వయసులో మిమ్మల్ని బాధపెట్టడం ఇష్టం లేకే నాలోనే కుమిలిపోతూ వస్తున్నాను. ఈ పూట తనంతట తానే సంసారం వద్దనుకుని వెళ్లిపోయి మన నెత్తిన పాలు పోసింది” శశాంక్ వివరంగా చెప్తుంటే తాము వింటున్నది నిజమా! అనే ఆశ్చర్యంతో ఉండిపోయారు ఆ దంపతులు.

పెళ్లయ్యాక పెద్దగా కలసి ఉండకపోవడంతో వినీత గురించి తెలుసుకోలేకపోయారు. ప్రతి క్షణం అత్తింటి కబుర్లన్నీ తల్లికి ఫోన్‌లో చేరవేసేది. రిమోట్ కంట్రోల్‌ను తన చేతిలో పెట్టుకున్న ఆవిడ, కూతురుకు సలహాలంటూ సర్దుకుపోదగిన చిన్న విషయాలనూ గోరంతలు కొండంతలు చేస్తూ విభే దాల నిప్పు ఎగదోసేది. ఒక్కతే కూతురు కావడంతో గారాబంగా పెరిగింది వినీత. ఆమె తండ్రి ప్రవర్తన కూడా సరిగా ఉండేది కాదు. తాగుబోతు తండ్రి. కన్నకూతురి ఎదుటే తల్లిని కొట్టేవాడు. తల్లి ఓర్పుగా అన్నీ భరిస్తూ వచ్చింది. ఈ కుటుంబ పరిస్థితుల మధ్య వినీత పెరిగింది. భర్తను మొదటి నుంచి అదు పులో పెట్టుకోకుంటే తన తల్లి మాదిరి నిస్సహాయ స్థితిలో పడిపోవలసి వస్తుందని వినీత భయం.

ఈ భయంతోనే క్రమక్రమంగా శశాంక్ బ్యాంక్ ఎకౌంట్లను తనే చూస్తానంటూ అన్ని వ్యవహారాలను తన గుప్పిట్లోకి తెచ్చుకుంది. శశాంక్ మొదట్లో ప్రతిఘటించినా వినీత మొండిపట్టుతో లొంగిపోక తప్పలేదు. రోజులు గడిచే కొద్దీ కొరకరాని కొయ్యలా తయారైంది వినీత. ఈ బంధం ఎంతోకాలం నిలవక పోవచ్చని కూడా శశాంక్ అనుకున్నాడు. తన జీవితం గాడి తప్పిపోతోంది. ఏదో ఒకటి చేయాలనుకుం టున్న దశలో ‘కాగల కార్యం గంధర్వులు తీర్చా’రు. శ్రావణ శుక్రవారం రూపేణా అది పరాకాష్ఠకు చేరింది. వినీతతో పడిన బాధలు, మానసిక క్షోభ అన్నీ పూసగుచ్చినట్లు శశాంక్ చెప్పాక తల్లిదండ్రులకు పరిస్థితి పూర్తిగా అర్థమైంది. సంసారం కంటే జీవితం ముఖ్యం. విడిపోయి ఎవరికి వారు ప్రశాంతంగా ఉండటమే మేలన్న నిర్ణయానికి వచ్చాడు శశాంక్.

విడాకులు కోరుతూ ఫ్యామిలీ కోర్టులో శశాంక్ పిటిషన్ దాఖలు చేశాడు. దానికి ముందు రాజీయ త్నాలు జరిగినా అవి ఫలించలేదు. విడాకుల కేసు దాఖలయిందని తెలియగానే ప్రతిగా మహిళా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి భర్త, అత్తమామలపై కట్నం పేరిట తనను వేధిస్తున్నట్లు 49ఏ-ఎ కింద ఫిర్యాదు చేసింది.

ఇలా వినీత తమపై క్రిమినల్ కేసు పెట్టడాన్ని రామారావు మాత్రం భరించలేక పోయాడు. మానసి కంగా బాగా కుంగిపోయాడు. జీవిత పర్యంతం విలువలకు, ఆదర్శాలకు అంకితమై నడుచుకున్న తనను, భార్యాకుమారుడిని ముద్దాయిలుగా ముద్ర వేసి కోర్టుకు లాగడం దుర్భరంగా అనిపించింది. క్రిమినల్ కేసంటున్నారు. ముగ్గురినీ పోలీసులు అరెస్ట్ చేసి జైల్లో పెడతారేమోననే భీతి కొన్నాళ్లు వెంటా డింది. ఈ సెక్షన్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న వాస్తవాన్ని గుర్తించి సుప్రీంకోర్టు నిర్దిష్ట మార్గదర్శకాలు జారీ చేసింది. కేసు విచారణకు సహకరించినంత వరకూ పోలీసులు మన జోలికి రారని ఒక మిత్రుడు ధైర్యం చెప్పడంతో రామారావు ఊపిరి పీల్చుకున్నాడు.

అయినా రామారావులో మునుపటి ఉత్సాహం తగ్గింది. ఒకప్పుడు జోకులు వేస్తూ అందరితో కలివిడిగా ఉండే ఆయన ఎవరితోనూ మాట్లాడటానికే ఇష్టపడటం లేదు. గడ్డం పెరిగినా పట్టించుకోవడం లేదు. అనుక్షణం బుర్రలో కోర్టు దృశ్యమే మెదులు తోంది. కోర్టు బంట్రోతు పెద్దగా తమ ముగ్గురి పేర్లు పిలుస్తున్నట్లు కలలు. కోవిడ్ కారణంగా కొంతకాలం కోర్టు విచారణలు జరగ లేదు. రామారావు ఆలోచనలకు మాత్రం విరామం చిక్కలేదు.

ఈ ఆలోచనలతోనే బీపీ పెరిగింది. అప్పటివరకు ఏ టాబ్లెట్ అవసరం లేకుండా నెట్టుకొస్తున్న ఆయనకు టెస్టులు చేయించి, నాలుగు రకాల టాబ్లెట్‌లు రాసిచ్చాడు ఫ్యామిలీ డాక్టర్.

“రావు గారూ! మందులిచ్చి వ్యాధిని నయం చేయవచ్చు. కానీ మనోవ్యాధికి మాత్రం మందు లేదు. అన్ని సమస్యలూ చక్కబడతాయి. మీరు వర్రీ

అయినంత మాత్రాన అవి పరిష్కారం కావు గదా. మీ ధ్యాసను ఏ దైవచింతన మీదకో మళ్లించండి. ప్రశాంతంగా ఉండండి” అన్నాడు చనువుగా ఫ్యామిలీ డాక్టర్.

రాజ్యలక్ష్మిని తోడు తీసుకుని తరచు గుళ్లకు వెళ్తున్నాడు రామారావు. కానీ గుళ్లో ఉన్నంతసేపే, ఆ తర్వాత యథా ప్రకారం అవే ఆలోచనలు.

రామారావు గారేనా? అని ఎవరైనా ఫోనులో పలకరిస్తే వెంటనే కోర్టులో పిలుపు అందుకుని బోనులో నిలబడిన ఆ దృశ్యమే మనోఫలకం పైకి వస్తోంది. ఫోను చేసిన వారితో పొడిపొడిగా మాట్లాడి కట్ చేస్తున్నాడు.

మొన్నా మధ్య రోడ్డు మీద నడిచి వెళ్తుంటే పాత మిత్రుడు వెనక నుంచి రామారావు అని పిలుస్తుంటే మళ్లీ కోర్టు దృశ్యమే కదలాడింది. తన పేరే పెట్టుకున్న వ్యక్తుల ప్రస్తావన ఎవరు చేసినా రంగులు తిరుగుతూ వెంటాడుతున్న దృశ్యం. వేధిస్తున్న దృశ్యం.

తన వ్యక్తిగత సమస్య తల్లిదండ్రులకు చుట్టుకుందని శశాంక్ లోలోపల కుమిలిపోతున్నా పైకి మాత్రం గంభీరంగా ఉంటూ తండ్రికి ధైర్యం నూరిపోస్తున్నాడు.

“అమెరికాలో మాదిరి మనకూ విడాకులు పెరిగిపోతున్నాయి. ప్రతి నాలుగు కుటుంబాల్లో రెండు కుటుంబాలు ఈ సమస్య ఎదుర్కొంటున్నాయి. మా కొలిగ్స్‌లో చాలామంది మనలాగే కోర్టులకు తిరుగుతున్నారు”.

“నిజమేరా! కానీ నీ సమస్య మా సమస్యే. నువ్వు ఈ గొడవలన్నిటి నుండి బయటపడి ప్రశాంతంగా ఉన్నప్పుడే మాకు ప్రశాంతత” రామారావు అన్నాడు.

ఆరోజు కోర్టు వాయిదా. ముగ్గురు వెళ్లారు. కోర్టు బల్లలపై ఆ దంపతులకు కూర్చునే చోటు దొరికింది. పేర్లు పిలవడం మొదలుపెట్టాడు కోర్టు బంట్రోతు.

కొన్నాళ్లుగా బుర్రను తొలి చేస్తున్నదా పిలుపు.

“అమెరికాలో మాదిరి మనకూ విడాకులు పెరిగి పోతున్నాయి. ప్రతి నాలుగు కుటుంబాల్లో రెండు కుటుంబాలు ఈ సమస్య ఎదుర్కొంటున్నాయి. మా కొలిగ్స్‌లో చాలామంది మనలాగే కోర్టులకు తిరుగుతున్నారు”. “నిజమేరా! కానీ నీ సమస్య మా సమస్యే. నువ్వు ఈ గొడవలన్నిటి నుండి బయటపడి ప్రశాంతంగా ఉన్నప్పుడే మాకు ప్రశాంతత” రామారావు అన్నాడు.

ఆ గొంతు. మళ్లీ అవే సుడులు. అవే ఆలోచనలు. అవే ఆందోళనలు.

మనపేరెప్పుడు పిలుస్తాడు? పిలిచేశాడా? మనం కోర్టు హాలులో బోనెక్కాలా?

ఏమిటి, ఇంకా పిలుపురాదేం. ఎందుకింత ఆలస్యం అవుతోంది.

ఎవరో పిలుస్తున్నట్లనిపించింది. అవును నిజమే, ఎవరో పిలుస్తున్నారు. ఆ గొంతు మాత్రం కొత్తగా ఉంది. ఇంతకు ముందెన్నడూ విన్నట్టు లేదు. కోర్టు పిలుపులో అధికార దర్పం ఉంది. దోషులను పిలుస్తున్నామన్న చిన్నచూపు ఉంది. నిర్లక్ష్యం ఉంది. కానీ ఈ పిలుపు పూర్తి భిన్నంగా ఉంది.

“రామారావు! నేనయ్యా!” ఆ పిలుపులో అనునయం ఉంది. ఆపేక్ష ఉంది. ప్రేమ పొంగుతోంది. గొంతులో లాలిత్యం బలుకుతోంది.

కళ్లెదురుగా ఏదో రూపం గాలిలో తేలుతోంది.

“ఎవరిది, నన్ను పిలుస్తున్నది.” రామారావు గొణుగుతున్నాడు. కానీ తన మాట తన లోపలే కూరుకుపోతోంది. ఎంత యత్నించినా బయటకు రావటం లేదు.

“నేనేనయ్యా! నిన్నే పిలుస్తోంది”

“ఎవరు? ఎవరు?”

“నన్నే గుర్తుపట్టలేదా! నీకు చిన్ననాటి మిత్రుడినయ్యా. ఆప్త బంధువునయ్యా! ఎన్నిసార్లు నీకు తోడుగా ఉన్నానో, అప్పుడే అన్నీ మరిచావా? ఇన్నాళ్లు నన్నే గుండెల్లో నిలుపుకున్నావు. అంతలోనే మరిస్తే ఎలా?”

“స్వామీ! ఎవరు మీరు. నన్ను ఈ బాధల నుంచి ఈ క్షోభల నుంచి శాశ్వతంగా విముక్తి కల్పించటానికి వచ్చిన పరమాత్ముడివా! నిజమే కదూ! వస్తున్నా తండ్రీ! వచ్చేస్తున్నా.”

బల్లమీద నుంచి లేవబోయాడు. రా... రమ్మంటున్నాడు స్వామి. ఆలస్యం అయితే ఆ స్వామి అదృశ్యమవుతాడేమో. ఈ సువర్ణావకాశం చేజారిపోతుందేమో.

“వస్తున్నా స్వామి! ఒక్కక్షణం ఆగు...” శక్తినంతా కూడ దీసుకుని బల్లపై నుంచి లేవబోయాడు రామారావు. కానీ శక్తి చాలడం లేదు. కాలు కదపలేకపోతున్నాడు. పళ్లు బిగపట్టి శరీరాన్ని కదల్చాలని మళ్లీ యత్నించాడు. కానీ వశం కాలేదు.

గుండెల్లో పట్టేసినట్లుంది. ఛాతిలో నొప్పి నెమ్మదిగా మొదలై చుట్టేస్తోంది.

స్వామి కనుమరుగైపోతాడేమోననే కంగారు ఒక పక్క. ఒళ్లంతా ఆవహిస్తున్న నిస్సత్తువ ఇంకో పక్క. గుండెల్లో సుడిగుండమై తిరుగుతున్న నొప్పి మరో పక్క. తను ఊబిలో కూరుకుపోతున్నాడు. ఎంత గింజుకుంటున్నా పైకి లేవలేక పోతున్నాడు. అయినా ఆశ చావడం లేదు.

వచ్చేస్తున్నా స్వామీ! ఒక్క క్షణం ఆగు, వెళ్లద్దు. మరొక్కసారి నీ పిలుపు నా చెవులను తాకనీ స్వామీ! అదేమిటీ, మాట్లాడవేం! ఒకసారి పిలువు తండ్రీ! పిలుపు వినాలని ఉంది... వి.. నా.. ల.. ని.. ఉం.. ది....

గొంతు పూడుకుపోతోంది. తెరలు తెరలుగా నొప్పి చుట్టేస్తోంది.

కళ్లు మూతలు పడుతున్నాయి. ప్రయత్నించినా తెరవలేకపోతున్నాడు. రామారావు పక్కకి ఒరిగిపోయాడు. శరీరం చల్లబడింది.

“సివియర్ హార్ట్ స్ట్రోక్. సారీ... ప్రాణం పోయి కూడా అరగంటయింది” ఆస్పత్రి ఎమర్జెన్సీ వార్డులో డాక్టర్ అంటున్నాడు.

ఇక ఏ పిలుపూ అందని దూరతీరాలకు రామారావు ప్రయాణమై వెళ్లాడు. ★

*(కొందరు కోడళ్ల దాష్టీకానికి అన్యాయంగా క్రిమినల్ కేసుల బారినపడి తీవ్ర మానసిక క్షోభను, ప్రయాసను అనుభవిస్తున్న వృద్ధ దంపతులకు ఈ కథ అంకితం)*





# విరాట్ విజయం!

**క్రికెట్లో విరాట్ కోహ్లీకి విజయాలు కొత్తేమీ కాదు. అయితే మెల్బోర్న్ స్టేడియం వేదికగా చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో జరిగిన ప్రపంచ కప్ సూపర్-12 మ్యాచ్‌లో భారత్ సాధించిన 4 వికెట్ల గెలుపు కోహ్లీ విజయంగా అభిమానులకు కలకాలం గుర్తుండిపోతుంది.**

అంతర్జాతీయ క్రికెట్లో గత మూడేళ్లుగా వరుస వైఫల్యాలతో విలవిలలాడిన భారతపరుగుల యంత్రం విరాట్ కోహ్లీ పడిలేచిన కెరటంలా దూసుకొచ్చాడు. కొద్దివారాల విశ్రాంతితో ఆసియా కప్‌లో అమోఘంగా రాణించాడు. ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న 2022 టీ-20 ప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్ లోనే తన అసాధారణ బ్యాటింగ్‌తో చిరస్మరణీయ విజయం అందించాడు. అంతేకాదు, ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో విరాట్ నాలుగు సరికొత్త రికార్డులు నెలకొల్పాడు. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ వేదిక, అందులో ప్రత్యర్థిగా దాయాది పాకిస్తాన్.. రికార్డు స్థాయిలో 90 వేల 293 మంది అభిమానులతో కిటకిటలాడిన మెల్బోర్న్ క్రికెట్ స్టేడియంలో విరాట్ కోహ్లీ విశ్వరూపమే ప్రదర్శించాడు. తన టీ-20 కెరియర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్‌తో.. శతకోటి భారత అభిమానులు కలకాలం గుర్తుంచుకొనే విజయం అందించాడు. 45 పరుగులకే 4 టాపార్డర్ వికెట్లు కోల్పోయి.. ఓటమి తప్పదనుకొంటున్న తరుణంలో హార్దిక్ పాండ్యాతో కలసి 5వ వికెట్‌కు 113 పరుగుల రికార్డు భాగస్వామ్యం నమోదు చేశాడు. తన అసాధారణ బ్యాటింగ్‌తో 82 పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు.

పాకిస్తాన్ ప్రత్యర్థిగా ఉంటే.. చేజింగ్‌లో విరాట్ కోహ్లీని మించిన మొనగాడు మరొకరు కనిపించరు. పాక్‌తో జరిగిన టీ-20 మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు, అత్యధిక హాఫ్ సెంచరీలు, అత్యధిక సగటు, అత్యధిక సార్లు నాటౌట్‌గా నిలిచిన రికార్డులు విరాట్‌కు మాత్రమే సొంతం. ప్రస్తుత ప్రపంచ కప్ తొలి మ్యాచ్ వరకూ మొత్తం 10 ఇన్నింగ్స్‌లో 488 పరుగులతో నాలుగుసార్లు విరాట్ నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో ఐదు అర్ధ శతకాలున్నాయి. 30 బౌండ్రీలు, 9 సిక్సర్లు సైతం చేరాయి.

### టీ-20ల్లో అత్యధిక పరుగులు

ఇప్పటి వరకూ భారత కెప్టెన్ రోహిత్‌శర్మ పేరుతో ఉన్న టీ-20 క్రికెట్లో అత్యధిక పరుగుల రికార్డును విరాట్ అధిగమించాడు. రోహిత్ పేరుతో ఉన్న 3 వేల 741 పరుగుల రికార్డును విరాట్ 3 వేల 794 పరుగులతో తెరమరుగు చేశాడు. అంతే కాదు, ఇప్పటి వరకూ తన కెరియర్‌లో 110 టీ-20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన విరాట్ అత్యధిక బౌండ్రీల రికార్డును సైతం నమోదు చేశాడు. పాక్‌పై ప్రస్తుత మ్యాచ్‌లో సాధించిన ఆరు బౌండ్రీలతో కలుపుకొని విరాట్ మొత్తం 337 బౌండ్రీలతో రోహిత్ సరసన నిలిచాడు. ఆస్ట్రేలియా బౌన్సీ పిచ్‌లపై ఇప్పటి వరకూ 12 టీ-20 మ్యాచ్‌లు ఆడిన విరాట్‌కు 533 పరుగులతో 64.42 కు పైగా సగటు నమోదు చేసిన అసాధారణ రికార్డు ఉంది. ఆస్ట్రేలియా పిచ్‌లపై అత్యంత విజయవంతమైన విదేశీ బ్యాటర్లు ఇఫ్తీకర్ అహ్మద్, అసీల గుణరత్నే, జెపీ డుమ్నీల సరసన విరాట్ చోటు సంపాదించాడు.

విరాట్ తన కెరియర్‌లో 2012, 2014, 2016, 2021 ప్రపంచ కప్ టీ-20 టోర్నీల్లో పాల్గొని 845 పరుగులు సాధించాడు. 89 పరుగుల అత్యుత్తమ వ్యక్తిగత స్కోరుతో 76.81 సగటు నమోదు చేశాడు. ప్రస్తుత ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లోనే 82 పరుగులతో అజేయంగా నిలిచాడు.

2012 ప్రపంచ కప్‌లో రెండు హాఫ్ సెంచరీలతో 185 పరుగులు, 2014 ప్రపంచ కప్‌లో 4 అర్ధశతకాలతో 310 పరుగులు, 2016 ప్రపంచకప్‌లో 3 అర్ధ సెంచరీలతో 273 పరుగులు, 2021 ప్రపంచ కప్‌లో ఒకేఒక్క హాఫ్ సెంచరీతో 68 పరుగులు సాధించాడు. ప్రస్తుత ప్రపంచ కప్ ప్రారంభ మ్యాచ్ లోనే 82 పరుగుల నాటౌట్‌స్కోరు సాధించిన విరాట్. సూపర్-12లో భాగంగా మరో నాలుగు మ్యాచ్‌లు.. నాకౌట్ రౌండ్లో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

### 1000 పరుగులు, 50 వికెట్ల హార్దిక్ పాండ్యా

పాకిస్తాన్‌తో ముగిసిన మ్యాచ్‌లో 3 వికెట్లు, 40 పరుగులు సాధించడం ద్వారా భారత ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఓ అరుదైన రికార్డు నెలకొల్పాడు. టీ-20 క్రికెట్లో 1000 పరుగులు, 50 వికెట్లు పడగొట్టిన భారత తొలి ఆల్ రౌండర్‌గా రికార్డుల్లో చేరాడు. గతంలో ఇదే ఘనత సాధించిన షాహీద్ అఫ్రిదీ, షకీబుల్ హసన్‌ల సరసన హార్దిక్ పాండ్యా నిలిచాడు.

### ప్రపంచ కప్‌లో పాక్‌పై తిరుగులేని భారత్!

ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ ప్రత్యర్థిగా భారత్ ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. ప్రస్తుత ప్రపంచ కప్ తొలి రౌండ్ మ్యాచ్ వరకూ పాక్ ప్రత్యర్థిగా భారత్ ఆడిన మొత్తం 7 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో పైచేయి సాధించింది. గతేడాది ముగిసిన 2021 ప్రపంచకప్‌లో మాత్రమే భారత్‌ను పాక్ జట్టు తొలిసారిగా ఓడించగలిగింది. ప్రస్తుత ప్రపంచకప్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై భారత్ సాధించిన ఈ అసాధారణ గెలుపు విరాట్ కోహ్లీ విజయంగా నిలిచిపోతుంది. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్




# సేవాభారతి 'సేవలు' మరువలేనివి!

**భాగ్యనగర్ :** సేవాభారతి, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివేకానంద స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్–కూకట్‌పల్లిలో 80 మంది బాలికలు (జీడీఏ) జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (గ్రాడ్యుయేషన్) పూర్తిచేసిన సందర్భంగా అక్టోబర్ 16న ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

దీనికి గ్లోబల్ డేటా సీఈఓ మైక్ డాన్సన్, వి. బాలాజీ– ఏజీఎం హెచ్ఆర్ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్పీఎంసీఐఎల్) ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జీడీఏ కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థులు, సేవాభారతి ప్రతినిధులూ ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చారు.

ఈ సందర్భంగా డాన్సన్ మాట్లాడుతూ.. సేవాభారతితో తమకు చక్కని అనుబంధం ఉందని, అది చాలా ఏళ్లుగా కొనసాగుతోందన్నారు. మహిళా సాధికారతలో భాగస్వాములవడం ఎంతో సంతృపిని ఇస్తోందన్నారు. సమాజంలోని నిరుపేద బాలబాలికలకు సరైన నైపుణ్యం, ఆరోగ్యం, విద్యను అందించడం కోసం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు.

వి. బాలాజీ మాట్లాడుతూ.. మహిళలు, బాలికల సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న ఇటువంటి కార్యక్రమంలో సీఎస్ఆర్ భాగస్వామిగా ఉండటం పట్ల సంతోషంగా ఉందన్నారు. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిలో సేవాభారతి నిర్వహిస్తున్న పాత్రను ఆయన ప్రశంసించారు.

జీడీఏ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం సమాజంలోని అణగారిన వర్గాలకు చెందిన మహిళలను శక్తిమంతుల్ని చేయడం. ఈ కోర్సు ప్రవేశపెట్టిన తర్వాత ఇది 6వ బ్యాచ్. పూర్తి సదుపాయాలతో కూడిన శిక్షణా కేంద్రం హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో ఉంది. అదే ఆవరణలో అవసరమైన విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కూడా కల్పించారు. ఈ కోర్సు విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా అందిస్తారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలు అర్హులు. కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వ ధృవీకరణ పత్రం అందిస్తారు.

సేవాభారతి–తెలంగాణ గత మూడు దశాబ్దాలకు పైగా సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన నిరుపేదలకు, అణగారిన వర్గాలకు చేయూతనందిస్తోంది. ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించింది. ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, విపత్తు సహాయం తదితర రంగాల్లో ఈ సంస్థ తన సేవల్ని తెలంగాణ అంతటా విస్తృతపరిచింది. ఈ కార్యక్రమంలో సేవా భారతి ప్రాంత కార్యదర్శి చివుకుల సుబ్రమణ్యం వేదికను అలంకరించగా, కోశాధికారి హరీష్ చొల్లేటి సభను నిర్వహించారు. ప్రాంత సేవా ప్రముఖ్ వాసు, ప్రాంత సహ కార్యదర్శి కోమిరెడ్డి స్వామి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ★

# సేవాభారతికి 'ఉత్తమ సామాజిక సేవా సంస్థ' అవార్డు

**భాగ్యనగర్ :** HyBiz TV డ్రీమ్ వ్యాలీ గ్రూప్.. మానేపల్లి జువెలర్స్‌తో కలిసి అక్టోబర్ 8న హోటల్ నొవాటెల్ HICC మాదాపూర్‌లో 'మెడికల్ ఎంపోజియం హెల్త్‌కేర్ అవార్డ్స్'ను అందించింది.



ఈ కార్యక్రమంలో నిరుపేదలకు, అణగారిన ప్రజలకు ఎనలేని సేవలందించినందుకు గానూ సేవాభారతికి ఎన్‌జీఓ విభాగంలో ఉత్తమ సామాజిక సేవాసంస్థ అవార్డు లభించింది. కొవిడ్ మొదటి, రెండవ దశలలో సేవాభారతి వాలంటీర్ల నిస్వార్థ సేవలను నిర్వాహకులు ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి హరీష్‌రావు, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు కపిల్‌దేవ్ హాజరయ్యారు. 60 మందికి పైగా వైద్యులు ఆయా రంగాల్లో అవార్డులు అందుకున్నారు. సేవాభారతి నుండి దుందురుపు దుర్గారెడ్డి, చివుకుల సుబ్రమణ్యం, డా।। విజయ్; సక్షమ్ తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు డా।। వేదప్రకాష్, తాడూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ★

# వరంగల్‌లో 'స్వచ్ఛ భారత్'



**వరంగల్ :** సేవా సప్తాహంలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ నగర్ (పరిమళనగర్) శాఖలో అక్టోబర్ 19న స్థానిక ఆంజనేయస్వామి గుడి ఆవరణలో 20 మంది స్వయంసేవకులతో గోశాల స్వచ్ఛతా కార్యక్రమాలు ఆర్ఎస్ఎస్ జ్యేష్ఠ కార్యకర్త కార్లు నర్సయ్య మార్గదర్శనంలో నిర్వహించారు. ఇందులో 'ఒయాసిస్' అధినేత చంద్రప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు. రెండవ రోజున ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్‌లో సూపరిండెంట్ రమాదేవి ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసి 150 మంది రోగులకు పండ్లు వితరణ చేశారు. ★


# తెలంగాణ ప్రాంత బాధ్యతల్లో మార్పులు

అఖిల భారతీయ కార్యకారిణి సమావేశాలు అక్టోబర్ 16 నుండి 19 వరకు ప్రయాగ్‌రాజ్ (ఉత్తరప్రదేశ్)లో జరిగాయి. ఈ సమావేశాల్లో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన మల్లికార్జున్–ప్రాంత సహ కార్యవాహ; ఎర్ర నర్సింగ్–ప్రాంత సహ కార్యవాహ; ప్రభుకుమార్–సహ ప్రాంత ప్రచారక్‌గా నియుక్తి అయ్యారు. అన్నదానం సుబ్రహ్మణ్యం, శ్రీధర్‌రెడ్డి–ప్రాంత కార్యకారిణి సదస్యులు. ★

# నివాళి | కార్యకర్తల్లో ఎంతో స్ఫూర్తినింపిన వి.ఆర్.కె. శాస్త్రి

**భాగ్యనగర్ :** భాగ్యనగర్ విభాగ్ వ్యవస్థా ప్రముఖ్‌గా, పశ్చిమ ఆంధ్రప్రదేశ్ ప్రాంత సహ వ్యవస్థా ప్రముఖ్‌గా, ప్రాంత వ్యవస్థా ప్రముఖ్‌గా 30 సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించిన విష్ణుభట్ల రాధాకృష్ణశాస్త్రి (వి.ఆర్.కె. శాస్త్రి) 92 ఏళ్ల వయస్సులో అక్టోబర్ 10న, వారి శ్రీమతి వి.సీతామహాలక్ష్మి అక్టోబర్ 17న తుదిశ్వాస విడిచారు.

వి.ఆర్.కె. శాస్త్రి కృష్ణా జిల్లా స్వయంసేవక్. చదువుకునే రోజుల్లోనే విజయవాడలో ఆర్ఎస్ఎస్‌లో చేరారు. 1978 నుండి సుమారు 30 సంవత్సరాల పాటు ఎన్నో సంఘ బాధ్యతలు నిర్వహించారు. టెలిఫోన్ విభాగంలో అసిస్టెంట్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పదవీవిరమణ చేసిన శాస్త్రి 75 ఏళ్ల వయస్సులో కూడా నివాసి పర్యటన చేయడం ఎంతోమంది కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చింది. తన పర్యటనలో స్వయంసేవకుల కుటుంబాలకు ఎన్నో ఆధ్యాత్మిక విషయాలను తెలిపేవారు. ఆయన నివాసం ఉండే కాలనీలోని పలువురిలో ప్రతిరోజు ఆధ్యాత్మిక గ్రంథ పఠనం ద్వారా దైవభక్తి, జాగృతి వారపత్రికలో వచ్చిన అంశాల ద్వారా దేశభక్తిని పెంపొందించేవారు. ★



# నివాళి | నిబద్ధతకు మారుపేరు కేశవాచారి



**భాగ్యనగర్ :** పాలమూర్ విభాగ్ కార్యవాహగా అనేక సంవత్సరాలు బాధ్యత నిర్వహించిన కేశవాచారి అక్టోబర్ 4, 2022న హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. ఈయన స్వస్థలం పాలమూర్ జిల్లా కోస్గి దగ్గర భోగారం. 15-1-1947న జన్మించారు. బాల్యం నుండే స్వయంసేవక్.

కోస్గి నగర కార్యవాహగా, పాలమూర్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్‌గా, జిల్లా సహ కార్యవాహగా, విభాగ్ కార్యవాహగా బాధ్యతలు నిర్వహించారు. పాలమూర్ విభాగ్‌లో సంఘ కార్యక్రమాలను విస్తృతపరిచేందుకు నిరంతరం కృషిచేశారు. సంఘక్షేత్రంతో పాటు అనేక సామాజిక, ధార్మిక సంస్థలతోనూ సంబంధాలు కలిగి ఉండేవారు. వారికి సంఘ పట్ల అవగాహన కూడా కల్పించేవారు. కేశవాచారి పాలెం, నల్లగొండ, జడ్చర్ల, పాలమూర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశారు. ★




## తెలుసుకుందాం

# నత్తా రామేశ్వరాలయం



ఈ ఆలయం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నుండి 14 కిలో మీటర్ల దూరంలో ఉంది. శ్రీరామచంద్రుడు సీతా సమేతుడై వచ్చి ఇక్కడి స్వామివారిని దర్శించుకొని నత్తగుల్లలు, ఇసుకతో తయారుచేసిన శివలింగాన్ని ప్రతిష్ఠించాడని, అందుకే దీనికి ఆ పేరు వచ్చిందని స్థానికులు చెబుతారు. తూర్పు చాళుక్యుల కాలంలో ఈ క్షేత్రం పునర్వైభవాన్ని సంతరించుకున్నట్లు చారిత్రక ఆధారాలున్నాయి. తూర్పు చాళుక్య రాజులలో ఒకటో శక్తి వర్మ ఇక్కడ పలు శైవ క్షేత్రాలు నిర్మించాడని శాసనాల వల్ల తెలుస్తున్నది. ఈ స్వామిని దర్శించుకుంటే విజ్ఞానం కలుగుతుందని, అపమృత్యుభయం ఉండదని భక్తుల విశ్వాసం. ఇక్కడ మహాశివరాత్రికి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి.

## కథ

# గుడ్డిగా అనుసరించరాదు!

ఒకరోజు ఒక సన్యాసి తన శిష్యులను వెంటబెట్టుకుని అడవికి బయలుదేరాడు.

దారిలో వారికి చేపలతో నిండిన ఒక చెరువు కనిపించింది.

గురువు గారు ఆ చెరువులోని నీటిని దోసిట్లో పట్టుకున్నారు. అందులో కొన్ని చేపలు కూడా ఉన్నాయి. ఆయన ఆ చేపలతో పాటే నీటిని తాగారు.

శిష్యులు కూడా గురువు లాగే దోసిళ్లలో నీళ్లు పట్టుకుంటే వారికీ అందులో చేపలు వచ్చాయి. వారు కూడా అలాగే ఆ నీటిని తాగారు.

గురువు గారు వారిని ఏమీ అనలేదు. అలాగే మరికొంత ముందుకు సాగారు.

కొంచెం దూరం వెళ్లాక వారికి మరొక చెరువు కనిపించింది. అయితే అందులో చేపలు లేవు. అప్పుడు గురువు గారు చెరువు ఒడ్డున నిలబడి తాను మింగిన చేపల్ని ఒక్కొక్కటి బయటికి తీసి ఆ చెరువులో వేయడం మొదలు పెట్టారు. అవి ఇంకా ప్రాణాలతో ఉండటం చూసి శిష్యులు ఎంతో ఆశ్చర్యపోయారు.



## పద్యము

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక(జేయువాడె నేర్పరి సుమతీ!

**భావం :** ఓ సుమతీ! మనకు ఉపకారము చేసిన వారికి తిరిగి ఉపకారము చేయుట మంచి లక్షణము. అంతేగాని అందులో ప్రత్యేకత లేదు. కానీ అపకారము చేసిన వారి నెపములెన్నక తిరిగి వారికే ఉపకారము చేయగలిగినవాడే 'నేర్పరి' అనిపించుకొనును.

## సూక్తిరత్నం

'ధనమూల మిదం జగత్'

వేదమూల మిదం బ్రాహ్మ్యం
భార్యామూల మిదం గృహం
కృషిమూల మిదం ధాన్యం
ధనమూల మిదం జగత్

**భావం :** బ్రాహ్మణత్వానికి వేదాలు, గృహానికి ఇల్లాలు, ధాన్యం ఉత్పత్తికి కృషి, జగత్ వ్యవహారాలకు ధనం ప్రధానం.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఆకలి | వికర్షణ |
| ఆకర్షణ | ఖరీదు |
| ఎత్తు | అజీర్తి |
| కీర్తి | అపకీర్తి |
| చౌక | పల్లం |

జవాబులు : ఆకలి–అజీర్తి; ఆకర్షణ–వికర్షణ; ఎత్తు–పల్లం; కీర్తి–అపకీర్తి; చౌక–ఖరీదు.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### పడాల చంద్రయ్య



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో జన్మించారు. 14 ఏళ్లకే నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి జైలుకు వెళ్లారు. నాగపూర్‌లో సాయుధ శిక్షణ తీసుకొని మహారాష్ట్రలోని వీరూర్ పోలీస్‌స్టేషన్, రైల్వే స్టేషన్లపై దాడి చేశారు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం మంథనిలో తనకం రెండు ఎకరాల భూమిని కేటాయిస్తే దానిని నిరుపేదలకు పంచాలని ప్రభుత్వాన్ని కోరారు. చంద్రయ్య 2018 జూలై 25న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. ఇటీవల బ్రిటన్ ప్రధాని పదవికి రాజీనామా చేసిన మహిళ ఎవరు?
2. ఇటలీ దేశ రాజధాని ఏది?
3. భారత రాజ్యాంగ దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?

జవాబులు : 1. లిజ్ ట్రస్; 2. రోమ్; 3. నవంబర్ 26.

## మెదడుకు మేత



ఆకు చిటికెడు తోక మూరెడు ఏమిటది?

జవాబు : తమలపాకు



వారు కూడా గురువు గారి లాగా తాము మింగిన చేపల్ని బయటకు తీసేందుకు చాలా ప్రయత్నించారు.

ఎంత ప్రయత్నించినా చివరకు చనిపోయిన చేపల్ని మాత్రమే బయటికి తీయగలిగారు.

అప్పుడు గురువు గారు వారితో "ఓరి బుద్ధిహీనుల్లారా! కడుపులో చేపల్ని సజీవంగా ఉంచడం చేత కాలేదా? అలాంటప్పుడు నన్నెందుకు అనుసరించారు? అందుకే దేన్నీ గుడ్డిగా అనుసరించరాదు. ఈ విషయం మీకు అర్థం కావాలనే నేను ఇలా చేశాను" అని చెప్పారు.

శిష్యులంతా తమ తప్పు తెలుసుకొని గురువు గారికి క్షమాపణలు చెప్పారు. ఇకపై ఎవరినీ గుడ్డిగా అనుసరించవద్దని నిర్ణయించుకున్నారు. ★

## మంచిమాట




**వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు, కొత్త ప్రేరణకు పునాది కావాలి.**




# వారఫలాలు

31 అక్టోబర్-06 నవంబర్ 2022



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఆర్థిక పరిస్థితి మెరుగుపడి రుణబాధలు తొలగుతాయి. జీవిత భాగస్వామి తరపున ఆస్తిలాభం. కాంట్రాక్టర్లకు కలిసివచ్చే కాలం. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు ఉన్నతస్థితితో పాటు, సరైన గుర్తింపు లభిస్తుంది. రాజకీయ వేత్తలు, కళాకారులకు అనుకూల సమయం. క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 31,1 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. అనారోగ్యం. కాలభైరవాష్టకం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొన్ని వ్యవహారాల్లో పట్టింది బంగారమే కాగలదు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. వాహనాలు, ఆభరణాలు కొంటారు. మీ నిర్ణయాలను అందరూ స్వాగతిస్తారు. వివాహయత్నాలు కలిసివస్తాయి. ఉద్యోగులకు విధుల భారం తగ్గవచ్చు. పారిశ్రామిక వర్గాలకు ఆహ్వానాలు. రచయితలు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 1,2 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. రుణ ఒత్తిడులు. దుర్గా స్తోత్రం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ముఖ్య కార్యాల్లో పురోగతి. భూములు, వాహనాలు కొంటారు. కాంట్రాక్టర్లు, రియల్టర్లకు లాభాలు. ఆలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం. మీ అంచనాలకు తగినట్లుగా రాబడి ఉంటుంది. వ్యాపారులకు అనుకూల సమయం. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. కళాకారులకు సన్మానయోగం. 3,4 తేదీల్లో వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. విష్ణుసహస్ర నామ పారాయణం చేయండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

శ్రమ ఫలించే సమయం. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆర్థిక విషయాలు ఆశాజనకంగా ఉంటాయి. ఇంట్లో శుభకార్యాలు నిర్వహిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు సజావుగా పూర్తి చేస్తారు. వ్యాపారులు సంస్థలను విస్తరిస్తారు. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. కళాకారులు, రచయితలకు అవార్డులు. 5,6 తేదీల్లో దూరప్రయాణాలు. అనుకోని ఖర్చులు. ఆంజనేయ దండకం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

నిరుద్యోగులకు ఒక సమాచారం మరింత ఊరటనిస్తుంది. వ్యాపారులు ఆశించిన పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి దక్కుతుంది. రాజకీయవర్గాలకు పదవీయోగం. కళాకారులు, రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 31,1 తేదీల్లో వ్యయప్రయాసలు. బంధువులతో వివాదాలు. శివపంచాక్షరి పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఆశించినంత ఆదాయం సమకూరుతుంది. ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు. ఆరోగ్యం కుదుటపడి ఉపశమనం పొందుతారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. పారిశ్రామిక వర్గాలకు సంతోషకరమైన సమాచారం. రచయితలు, క్రీడాకారులకు మంచి గుర్తింపు. 2,3 తేదీల్లో ధనవ్యయం. కుటుంబంలో చికాకులు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఆశయాలు నెరవేరతాయి. అనుకున్న విధంగా సమయానికి డబ్బు సమకూరుతుంది. కుటుంబంలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వాహనయోగం. వ్యాపారులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగస్తులు కొత్త హోదాలు దక్కించుకుంటారు. రాజకీయవేత్తలు, క్రీడాకారులు, రచయితలకు మరింత ఆదరణ లభిస్తుంది. 3,4 తేదీల్లో లేనిపోని ఖర్చులు. దూరప్రయాణాలు. హయగ్రీవ స్తోత్రం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

శ్రమ తప్ప ఫలితం కనిపించదు. మీ ప్రతిపాదనలను కుటుంబ సభ్యులు వ్యతిరేకిస్తారు. కొన్ని సమస్యలు సహనాన్ని పరీక్షిస్తాయి. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. విలువైన వస్తువులు చేజార్చుకుంటారు. ఉద్యోగులకు మరింత పనిభారం. కళాకారులకు ఒత్తిడులు పెరుగుతాయి. పరిశోధకులు, రచయితలకు విదేశీ పర్యటనలు వాయిదా. 3.4 తేదీల్లో శుభవార్తలు. వాహన యోగం. విష్ణుధ్యానం చేయండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఆదాయం సంతృప్తినిస్తుంది. ఖర్చులు తగ్గిస్తారు. చేపట్టిన పనులు సజావుగా సాగుతాయి. ఇంటర్వ్యూలు అందుతాయి. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగస్తులకు కొత్త హోదాలు. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, పరిశోధకులకు అరుదైన ఆహ్వానాలు. 5,6 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన. కొన్ని సమస్యలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. ఆదాయం సమృద్ధిగా ఉంటుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు లాభాలు తథ్యం. ఉద్యోగస్తులు కోరుకున్న మార్పులు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు విశేషంగా కలిసివస్తుంది. 4,5 తేదీల్లో మానసిక ఆందోళన. కుటుంబంలో సమస్యలు. కనకధార స్తోత్రం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

అనుకున్న విధంగా కార్యక్రమాలు పూర్తిచేస్తారు. ఆదాయం సంతృప్తికరం. సన్నిహితుల నుంచి శుభవార్తలు. నూతన ఉద్యోగాన్వేషణలో విజయం సాధిస్తారు. ఆస్తుల విషయంలో చిక్కులు తొలగుతాయి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు లేదా ఇంక్రిమెంట్లు. 5,6 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆరోగ్య సమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ముఖ్యమైన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. ఆత్మీయుల నుంచి శుభవార్తలు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు. వాహన సౌఖ్యం. వ్యాపారులు పుంజుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో ఆటంకాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఊరటనిచ్చే ప్రకటన రావచ్చు. 3,4 తేదీల్లో లేని పోని అపవాదులు. స్నేహితులతో తగాదాలు. అంగారక స్తోత్రం పఠించండి. ★

# పదరసం-388

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | | 2 | | ✠ | 3 | 4 | | 5 |
| 6 | | ✠ | | ✠ | 7 | ✠ | | ✠ | |
| ✠ | 8 | | | ✠ | | ✠ | 9 | 10 | |
| 11 | | ✠ | 12 | | | | ✠ | 13 | |
| ✠ | 14 | 15 | | ✠ | | ✠ | 16 | | ✠ |
| 17 | ✠ | | ✠ | 18 | ✠ | 19 | | ✠ | 20 |
| 21 | | | ✠ | 22 | 23 | ✠ | ✠ | 24 | |
| | ✠ | 25 | | ✠ | 26 | | | ✠ | |
| 27 | 28 | | ✠ | 29 | | ✠ | ✠ | 30 | ✠ |
| ✠ | 31 | | | ✠ | 32 | | | | |

పదరసం – 388

పేరు : ......................................................................................

చిరునామా:..........................................................................................

..........................................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

## ఆధారాలు

**అడ్డం**

1. కరువు లేకుండా తిండి పెట్టే తల్లి (4)
3. బొట్లో చుక్క పడని ఏక వీర రచయిత (4)
6. యవనిక (2)
8. గ్రాంధికంగా వింటారా అని! (3)
9. అరవపిల్ల అవలేదు (3)
11. గుంపు, సమూహము (2)
12. భూమి (4)
13. సర్పము (2)
14. వశిష్ఠ విశ్వామిత్రాదులుదరూ ఎవరు? (3)
16. కాటు వేయకున్న పాము కొట్టేది (2)
19. చిన్న పామునైనా పెద్ద..... దానితో కొట్టాలట(2)
21. కంచుకము (3)
22. తన పని తాను చేసుకుపోయేది (2)
24. గ్రామము (2)
25. తుషారము (2)
26. ఆమని (3)
27. పొట్టి అయినది (3)
29. సైన్యము (2)
31. మోక్షము, బంధ విమోచనము (3)
32. రావూరి భరద్వాజకు జ్ఞానపీఠం తెచ్చిపెట్టిన ఆయన ప్రముఖ నవల (5)

**నిలువు :**

1. పద్మము, తామర (2)
2. ఆత్రేయపురం ఈ స్వీట్స్‌కు ప్రసిద్ధం (5)
4. మామ (3)
5. కొప్పు (4)
7. భారతీయ జనతాపార్టీ పుష్ప చిహ్నం (4)
10. దప్పిక, లక్ష్యసాధనకై తపన (3)
15. మదతమంచము వంటిదే పూర్వం వాడిన మరో మంచము (6)
16. మెదడు (2)
17. తిరుగుడు చీల, స్క్రూ (4)
18. హంస (2)
20. విజయవాడలో నిర్మాతయైన మొట్టమొదటి సినిమా థియేటర్ పేరు (3)
23. శివలింగ పీఠము అడుగునుంచి (4)
28. సూర్యుడు (2)
30. గుడారము, సర్కస్ వాళ్లు వేసేది (2)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 నవంబర్ 14 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 384 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 బు | బ్బి | 2 బా | బు | ✠ | 3 గు | 4 ర | జా | 5 డ |
| 6 సు | ధ | ✠ | ధ్యు | ✠ | 7 అ | ✠ | చ | ✠ | మ |
| ✠ | 8 వా | సా | లు | ✠ | క్ష్మి | ✠ | 9 న | 10 దు | రు |
| 11 తె | ర | ✠ | 12 కా | మి | నే | ని | ✠ | 13 కా | కం |
| ✠ | 14 ము | 15 సు | రు | ✠ | ని | ✠ | 16 ర | ణం | ✠ |
| 17 ఆ | ✠ | ల | ✠ | 18 పం | ✠ | 19 ఉ | మ | ✠ | 20 కు |
| 21 ప్ర | తి | భ | ✠ | 22 కం | 23 ప | ✠ | ✠ | 24 బా | లు |
| ధా | ✠ | 25 గ్రా | మం | ✠ | 26 ర | స | న | ✠ | కు |
| 27 న | 28 ష్ట | హ్యా | ✠ | 29 యూ | వ | ✠ | ✠ | 30 ఈ | ✠ |
| ✠ | 31 వ | ము | ✠ | ✠ | 32 శం | క | ర | శా | స్త్రి |

**విజేతలు:** బి.ఇందుశేఖర్, ఎం.విజయలక్ష్మి, పి.రాజేశ్వర్‌రావు, ఎం.అరవింద్, పి.నాగేశ్వరశర్మ, కె.వి.ఎస్.ఎన్.మూర్తి, ఆర్.పద్మావతి, జి.హేమ, టి.వి.నారాయణ –హైదరాబాద్, వి.రామలింగాచారి, ఎన్.శ్రీనివాస్–యాదాద్రి, వి.పద్మారంగనాథ్–నిజామాబాద్, ఆర్.శేషు –తూర్పుగోదావరి, శ్రీపతి పూర్ణకుమారి–ఒంగోలు, ఎం.శ్రీహరిరావు–ఏలూరు, వై.విజయలక్ష్మి–చివటం, బి.యాదగిరి–భువనగిరి, ఎస్.రాజు–కర్నూలు, ఎన్.సుభాష్‌చంద్రబోస్, కె.సత్యనారాయణ, డా॥వై. అపర్ణారావు–విశాఖపట్నం, కె.అల్లీరాణి–తిరుపతి, వి.భాస్కరయ్య–చెన్నై, కె.ఎన్.స్వామి–భువనేశ్వర్.

**విజేత: డా॥ వై.అపర్ణారావు-విశాఖపట్నం**

సినిమా

అరుణ

సినిమాల ప్రభావం సమాజం మీద ఉంటుందా? అని ప్రశ్నిస్తే కచ్చితంగా ఉంటుందనే చెప్పాలి. మనదేశంలో సినిమా మాధ్యమం ప్రారంభదినాలలో ప్రజల్లో ఆధ్యాత్మిక భావన కలిగించడానికి, దేశభక్తిని ప్రేరేపించడానికి కారకమైంది. ఆ తర్వాత అభ్యుదయ భావాలను ప్రేక్షకులలో కలిగించడం ద్వారా కొత్త పుంతలు తొక్కింది. కానీ రాను రాను సినిమా కళాత్మక వ్యాపారంగా మారిపోవడంతో ‘కళ’ కనుమరుగవుతూ వచ్చింది. చివరకు కాసుల కోసం తెరపై ఏది చూపించడానికైనా దర్శక నిర్మాతలు సిద్ధపడే పరిస్థితికి వచ్చారు. ఇంకా దారుణం ఏమంటే... ఈ దేశ సంస్కృతిని, సంప్రదాయాలను, దేవుళ్లను అవమానిస్తూ, అవహేళన చేస్తూ నిస్సిగ్గుగా సినిమాలు తీస్తున్నారు.




# ‘భూతకోల’ కళాకారుల జీవితాల్లో వెలుగు నింపిన కాంతార


ఏ సినిమా మాధ్యమమైతే ఈ దేశంలో భక్తి ఉద్యమాలను బలపరిచిందో అదే మాధ్యమం ద్వారా ఇవాళ అందుకు వ్యతిరేకమైన సినిమాలు తీస్తూ ధర్మ విచ్ఛిత్తికి పాల్పడుతున్నారు. ఇలాంటి అసాంఘిక శక్తులను అదుపులో పెట్టే సినిమాలు సైతం ఇప్పుడు అడపా దడపా వస్తూనే ఉన్నాయి. విశేషం ఏమంటే అవి సమాజం మీద చక్కని ప్రభావం చూపుతున్నాయి. మొన్న తెలుగులో వచ్చిన ‘అఖండ’, నిన్నటి ‘కార్తికేయ –2’, తాజాగా కన్నడ చిత్రం ‘కాంతార’ ఆ కోవకు చెందిన సినిమాలే! మరో విశేషం ఏమంటే.. ‘కాంతార’ సినిమా విడుదలైన తర్వాత అందులో దర్శకుడు వెలుగులోకి తీసుకొచ్చిన భూతకోల కళను గుర్తించిన కర్ణాటక ప్రభుత్వం, అరవై సంవత్సరాలు దాటిన భూతకోల కళాకారులకు పింఛన్లు ఇవ్వడానికి సిద్ధపడింది. అంటే సినిమా ప్రభావం ప్రజల మీదనే కాదు ప్రభుత్వాల మీద కూడా ఉంటుందని ‘కాంతార’ నిరూపించింది. ఇంతకూ ఈ ‘కాంతార’లో ఏముంది?

ఈ కథ 1847లో మొదలవుతుంది. ఓ కన్నడ రాజు సకల సిరిసంపదలు ఉన్నా, ఏదో తెలియని అశాంతితో సతమతమవుతుంటాడు. మానసిక ప్రశాంతతను వెతుక్కుంటూ రాజ ప్రాసాదం వదిలి దేశాటనకు బయలుదేరతాడు. అతనికి గిరిజన గూడెంలోని జనం ఓ రాయిని దేవుడిగా కొలవడం కనిపిస్తుంది. దాన్ని చూడగానే అతనిలోనూ ఆధ్యాత్మిక భావాలు కలుగుతాయి. ఆ ప్రతిమను తనకు ఇవ్వాలని, ప్రతిగా తన అధీనంలోని అటవీ భూములపై హక్కులను గిరిజనులకు ఇస్తానని చెబుతాడు. అయితే రెండు మూడు తరాలు గడిచిన తర్వాత రాజుగారి వారసులకు కోట్ల రూపాయలు విలువచేసే గిరిజన భూములపై కన్ను పడుతుంది. వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని చూస్తారు. అడవిని నమ్ముకుని, భూతకోల కళతో జీవనాన్ని సాగించే గూడెం వాసులు అందుకు ససేమిరా అంటారు. రాజు వారసుడిని వ్యతిరేకించి, అతన్ని హెచ్చరించిన ఓ భూతకోల కళాకారుడు అడవిలోకి వెళ్లి అదృశ్యమైపోతాడు. అతని కొడుకే కథా నాయకుడు శివ (రిషబ్ శెట్టి). ఒకసారి గిరిజనుల నుండి ప్రతిఘటన ఎదురు కావడంతో తన వ్యూహాన్ని మార్చుకుని, వారికి సహకరించేవాడిలా రాజుగారి ప్రస్తుత వారసుడు దొర (అచ్యుత కుమార్) ప్రవర్తిసుంటాడు. అదే సమయంలో గిరిజన భూములకు సంబంధించిన చట్టాన్ని అమలు చేయడం కోసం ఫారెస్ట్ ఆఫీసర్ మురళి (కిశోర్) ప్రయత్నిస్తుంటాడు. కంబళ (దున్నపోతుల పరుగు పందెం)లో నిష్ణాతుడైన శివలో దైవభక్తి కంటే భుక్తికి ప్రాధాన్యమిచ్చే గుణం మెండు. అయితే తన గూడెం వాసులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోడు. అలాంటి వ్యక్తి ఫారెస్ట్ ఆఫీసర్ మనసు గెలిచి, మేకవన్నె పులిలాంటి దొరకు గుణపాఠం ఎలా చెప్పాడు? దైవానుగ్రహంతో అతను దుష్టశిక్షణ శిష్ట రక్షణ ఎలా చేశాడు? అనేది చిత్ర పతాక సన్నివేశం. చివరిలో దేవుడు పూనిన శివ విన్యాసాలను థియేటర్‌లో స్వయంగా చూడాలే కానీ వర్ణించనలవి కాదు!


‘రిక్కి’ సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన రిషబ్ శెట్టి ‘కిర్రాక్ పార్టీ’తో సక్సెస్‌ఫుల్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్నాడు. ఈ మధ్య కాలంలో కొన్ని సినిమాలలో వెండితెరపై కూడా కనిపించిన అతను ‘కాంతార’లో తానే హీరోగా నటించి, దర్శకత్వం వహించాడు. తన చిన్ననాటి సంఘటనల సమాహారంగా ఈ కథను తెరకెక్కించాడు. ఈ సినిమాలో కథానాయకుడిని దేవుడు ఆవహించిన సన్నివేశాలను చూస్తే, ‘అఖండ’లో అఘోరగా బాలకృష్ణ చేసిన అరివర్గ సంహారం గుర్తొస్తుంది. దీనికి అజనీశ్ లోక్‌నాథ్ నేపథ్య సంగీతం మరింత బలాన్ని చేకూర్చింది. నటీనటులతో పాటు సాంకేతిక నిపుణులు చిత్తశుద్ధితో ఈ సినిమాకు పనిచేశారు. దాని ప్రతిఫలం తెర మీద కనిపిస్తోంది. ఈ కన్నడ సినిమా ఇవాళ దేశవ్యాప్తంగా వివిధ భాషల్లో అనువాదమై విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. దానికి కథానాయకుడు, దర్శకుడు రిషబ్ శెట్టి చెబుతున్న కారణం ఏమంటే, ‘నమ్మకం అంటే ఎవరికైనా ఒక్కటే. హిందూ, ముస్లిం, క్రిస్టియానిటీ. అన్నింటినీ గౌరవించాల్సిందే. కానీ ఇప్పుడు ఎక్కువగా భారతీయ సినిమాలలో మన సంస్కృతిని, మన దేవుళ్లను అపహాస్యం చేస్తున్నారు. అభ్యుదయం పేరుతో హిందూ దేవతల మీద, నమ్మకాల మీద దాడి చేస్తున్నారు. పలు రకాలుగా అవహేళన చేస్తున్నారు. ఇది ప్రేక్షకులకు బాధ కలిగిస్తోంది. అలాంటి దశలో వచ్చిన మా ‘కాంతార’ను ‘మా దేవుడు, మా సంస్కృతి, మా సంప్రదాయలను గొప్పగా చూపించిన చిత్రం’గా ప్రేక్షకులు భావించారు. అందుకే దీనికి బ్రహ్మరథం పడుతున్నారు’ అని తెలిపాడు. మరి రిషబ్ శెట్టిలో వచ్చిన ఈ ఎరుక మిగిలిన దర్శక నిర్మాతలలో ఎప్పుడు వస్తుందో చూడాలి!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.200/-




వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.300/-



వెల : ₹.75/-




వెల : ₹.399/-




వెల : ₹.200/-




వెల : ₹.200/-




వెల : ₹.250/-




వెల : ₹.250/-




వెల : ₹.599/-




వెల : ₹.499/-



వెల : ₹.695/-



వెల : ₹. 799/-



వెల : ₹.549/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 02

*With best compliments from:*

Estd : 1994-95

# G.PULLA REDDY COLLEGE OF PHARMACY

**Affiliated to Osmania University and Approved by PCI & AICTE**
**Accredited by NAAC, ISO 9001-2015 Certification**
**G.Pulla Reddy Educational Campus, Mehdipatnam, Hyderabad-500028**
**Phone : 040-23517222, +91 8297511177**
**Email: gprcphyd@gmail.com I website : gprcp.ac.in**

**EAMCET Code : GPRP**

**PGECET Code : GPRP1**



## COURSES OFFERED

**B.Pharm**

**M.Pharm**

1. M.Pharm (Pharma. Chemistry)
2. M.Pharm (Pharmaceutics)
3. M.Pharm (Pharmacology)
4. M.Pharm (Pharma. Analysis)
5. M.Pharm (Pharma. Regulatory Affairs)

**Pharm D**

Founder Chairman
**Late G. Pulla Reddy**

Chairman
**P.Subba Reddy**

Managing Trustee
**G.Raghava Reddy**